జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | మంగళవారం, 11 మార్చి 2025 | సంపుటి: 18 | సంచిక: 03 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , ఫాల్గుణ మాసము , ఉత్తరాయణము , శిశిర ఋతువు, సూర్యోదయం : 06:29 AM , సూర్యాస్తమయం : 06:30 PM. దిన ఆనందాది యోగము : ధాత్రి యోగము, ఫలితము: కార్యజయం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## కేంద్రీయ విద్యాయాల్లో ఎంపిల కోటా

**పునరుద్ధరించేది లేదన్న కేంద్రమంత్రి**

న్యూఢిల్లీ,మార్చి10(ప్రజాజ్యోతి): కేంద్రీయ విద్యాలయాల్లో ప్రవేశాలకు పార్లమెంటు సభ్యులకు గతంలో ఇచ్చిన కోటాను పునరుద్ధరించే ప్రతిపాదన లేదని కేంద్రం తేల్చి చెప్పింది. లోక్‌సభలో

మిగతా1 2లో..

## ఫోన్ ట్యాపింగ్ కేసులో తీర్పు వాయిదా

హైదరాబాద్,మార్చి10(ప్రజాజ్యోతి): ఫోన్ ట్యాపింగ్ కేసుపై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. ముందస్తు బెయిల్ కోరుతూ రాధాకిషన్ రావు దాఖలు చేసిన పిటిషన్‌పై వాదనలు ముగిశాయి. తీర్పును కోర్టు వాయిదా వేసింది. గతంలో చక్రధర్‌గౌడ్ ఫిర్యాదుతో ఫోన్ ట్యాపింగ్ కేసు నమోదు అయిన విషయం తెలిసిందే. ఫోన్ ట్యాపింగ్‌పై పంజాగుట్టలో నమోదైన

మిగతా 2లో..

### ఓటర్ల జాబితాల్లో అవతకవకలపై

# చర్చకు పట్టు

**దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో ఇదే సమస్య**

**లోక్‌సభలో ప్రస్తావించిన విపక్షనేత రాహుల్**



న్యూఢిల్లీ,మార్చి10(ప్రజాజ్యోతి): ఓటర్ల జాబితాల్లో అవతకవకలపై పార్లమెంట్ ఉభయసభల్లో చర్చకు కాంగ్రెస్ పట్టుబట్టింది. దేశంలో ఆందోళను జరుగుతున్నాయని, దేశ వ్యాప్తంగా ఆందోళనలు రావడమే కాక, ప్రశ్నలు తలెత్తుతున్నాయని దీనిపై లోక్‌సభలో చర్చలు జరగాలని లోక్‌సభలో విపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. ఈ జాబితాలపై చర్చలు జరిగాలని ప్రతిపక్షాలు కూడా డిమాండ్ చేస్తున్నాయన్నారు. సోమవారం లోక్‌సభలో జీరో అవర్ సమయంలో ఆయన ఈ అంశాన్ని లేవనెత్తారు. ' ఓటరు జాబితాలను ప్రభుత్వం తయారు చేయడం లేదన్న మీ వ్యాఖ్యలను మేం అంగీకరిస్తాం. కానీ దీనిపై చర్చ జరగాలని మేం డిమాండ్ చేస్తున్నాం. ' అని రాహుల్ అన్నారు. మహారాష్ట్రతో సహా ప్రతిరాష్ట్రంలో ఓటరు జాబితాలపై విపక్షాల నుంచి ఆందోళనలు వస్తున్నాయన్నారు. అంతకు ముందు తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ సౌగతారాయ్ ఓటర్ల జాబితాల్లో కొన్ని అవకతవలకు ఉంటున్నాయని, ఒకే ఎలెక్టోరల్ ఫోటో ఐడెంటిటీ కార్డు సంఖ్యలతో ముర్షిదాబాద్, బర్ధాన్ పార్లమెంట్ నియోజకవర్గాల్లోనూ , హర్యానాలోనూ ఓటరు కార్డులు ఉండటాన్ని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ బయటపెట్టారని పేర్కొన్నారు. తృణమూల్ కాంగ్రెస్ ప్రతినిధి వర్గం దీనిపై

మిగతా 12లో..

# ప్రాజెక్టులకు బడ్జెట్‌లో పరిమిత నిధులు

**అందుకే కేంద్రం సాయం కోరుతున్నాం**

**మోడీ ఇచ్చిన హామీ మేరకు నిధులు అడుగుతున్నం**

- 39సార్లు కాకుంటే 99 సార్లు ఢిల్లీ వెళతాం
- అవసరమైతే ఢిల్లీలో ధర్నాకైనా వెనకాడం
- కేసీఆర్‌ను కుర్చీల్లోంచి దించింది నేనే
- కేసీఆర్‌కు అసెంబ్లీకి వచ్చే ధైర్యంలేదు
- కిషన్‌రెడ్డికి నిధులు తెచ్చే సత్తాలేదు
- మూసీకి నిధులు తెలస్తే కిషన్‌రెడ్డికి సన్మానం
- మీడయా చిట్‌చట్‌లో సీఎం రేవంత్ వెల్లడి



హైదరాబాద్,మార్చి10(ప్రజాజ్యోతి): ప్రాజెక్టులకు బడ్జెట్‌లో పరిమితమైన కేటాయింపులు ఉంటాయని.. అందుకే కేంద్ర ప్రభుత్వాన్ని నిధులు అడుగుతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గతంలో ప్రధాని మోదీ ఇచ్చిన హామీ మేరకే నిధులు ఇవ్వాలని కోరుతున్నట్లు సీఎం చెప్పారు. 39 సార్లు కాకుంటే 99 సార్లు దిల్లీ పోతాం.. తప్పేంటని సీఎం ప్రశ్నించారు. సందర్భం వస్తే నిధుల విషయంలో దిల్లీలోనైనా ధర్నా చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. సీఎల్పీలో సీఎం మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు.'తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ భయపెడతారనే ప్రభుత్వానికి బిజెపి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సహకరించడంలేదని సిఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. మనోహర్ లాల్ ఖట్టర్ వచ్చేది కూడా కిషన్ రెడ్డికి తెలియదా? అని ప్రశ్నించారు. ఆర్ఆర్ఆర్ ఇచ్చామని మోదీ అన్నారని, అదే ఇవ్వమంటున్నామని రేవంత్ అన్నారు. 'జైపాల్ రెడ్డి తెచ్చిన మెట్రో కనిపిస్తోంది..కిషన్ రెడ్డి తెచ్చిన మెట్రో ఎక్కడనిధ్వజమెత్తారు. ప్రాజెక్టులు ముందుకెళ్లకుండా అడ్డుకుంటోంది బిజెపి ఎంపిలేనని మండిపడ్డారు. మూసీకి నిధులు తెస్తే కిషన్ రెడ్డికి సన్మానం చేస్తానని రేవంత్ సవాల్ చేశారు. అఖిలపక్ష సమావేశానికి పిలిస్తే కిషన్ రెడ్డి రాలేదని ఆరోపించారు. తెలంగాణకు కావాల్సిన అనేక అంశాలను క్లియర్ చేసుకుని వచ్చానని, కులగణన ప్రభావం వల్లే అన్ని పార్టీలు బిసిలకు టికెట్లు ఇచ్చాయన్నారు. మెట్రో తెచ్చానన్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డినే నిధులు అడుగుతున్నాం.

మిగతా 2లో..

### ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల

# నామినేషన్లు

**నేడు నామినేషన్ల పరిశీలన..13న ఉపసంహరణ**

- రెండు తెలుగు రాష్ట్రాల్లో పది స్థానాలకు పోటీ
- పోటీ లేకపోవడంతో ఏకగ్రీవం అయ్యే అవకాశం
- నామినేషన్లు వేసిన విజయశాంతి, తదితరులు
- సీపీఐ నుంచి నెల్లికంటి సత్యం నామినేషన్
- బిఆర్ఎస్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన దాసోజ్



హైదరాబాద్/అమరావతి,మార్చి10(ప్రజాజ్యోతి): రెండు తెలుగు రాష్ట్రాల్లో మార్చి 20న ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి. ఈ క్రమంలో ఆయా పార్టీలు ఎమ్మెల్సీ స్థానాల్లో పోటీ చేసే అభ్యర్థులు సోమవారం నామినేషన్లు దాఖలు చేశారు. స్వీకరణకు చివరి తేదీ కావడంతో ఆయా పార్టీ అభ్యర్థులు ఎమ్మెల్సీ స్థానాలకు నామినేషన్లు దాఖలు

మిగతా 2లో..

## రూ.1.95లక్షల కోట్ల పన్ను ఎగవేత

**ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి వెల్లడి**

న్యూఢిల్లీ,మార్చి10(ప్రజాజ్యోతి): ఈ ఆర్థిక సంవత్సరానికి గాను జనవరి నెల వరకు రూ.1.95 లక్షల కోట్ల పన్ను ఎగవేతలు గుర్తించామని ఆర్థిక శాఖ



సహాయ మంత్రి పంకజ్ చౌదరి సోమవారం లోక్ సభలో వెల్లడించారు. ఈ ఆర్థిక సంవత్సరానికి గాను జనవరి వరకు.. 25,397 పన్ను ఎగవేత కేసులు నమోదయ్యాయని తెలిపారు మంత్రి. గత ఐదు సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వ అధికారులు గుర్తించిన మొత్తం జీఎస్టీ ఎగవేత కేసుల సంఖ్య 86,711గా ఉందని.. వీటి మొత్తం విలువ రూ.6.79 లక్షల కోట్లకు పైగా ఉందని మంత్రి తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో జనవరి వరకు, నమోదైన ఎగవేత కేసుల సంఖ్య 25,397 కాగా..

మిగతా 12లో..

## అనుమానాస్పద స్థితిలో విద్యార్థిని మృతి

ఆదిలాబాద్,మార్చి10(ప్రజాజ్యోతి): ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థిని అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. బజార్ హత్నూర్ మండలంలోని మోర్‌కండి గ్రామానికి చెందిన రాజేశ్వర్ కూతురు లాలిత్య చక్రం 9వ తరగతి చదువుతున్నది. ఆదివారం రాత్రి తోటి విద్యార్థులతో కలిసి భోజనం చేసి నిద్రపోయింది. ఉదయం విద్యార్థులంతా నిద్రలేచినప్పటికీ ఆమె.. మేల్కొనకపోవడంతో ఉపాధ్యాయులకు సమాచారం అందించారు.

దీంతో విగతజీవిగా మారిన లాలిత్యను చూసిన ఉపాధ్యాయులు పోలీసులు, కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న సీఐ భీమేష్ వివరాలు సేకరించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని బోథ్ దవాఖానకు తరలించారు. కాగా, లాలిత్య కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారని ఉపాధ్యాయులు తెలిపారు. అయితే అనారోగ్యంపై పాఠశాల సిబ్బంది తమకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నది.

# తెలంగాణలో కచ్చితంగా ఉపఎన్నికలు వస్తాయ్

- అందుకే ఎమ్మెల్సీ ఎన్నికలకు దూరం
- అబద్ధాలతో పాలనను సాగించలేం
- ఫార్ములా కేసులో మళ్లీ నోటీసులు వచ్చే అవకాశం
- విద్యార్థులపై దయలేని కాంగ్రెస్ ప్రభుత్వం
- రేవంత్‌రెడ్డిలో మచ్చుకైన మానవత్వం లేదు
- గురుకులాల్లో విద్యార్థుల మరణాలపై కేటీఆర్ ఫైర్
- రేవంత్‌రెడ్డికి ఢిల్లీలో ఏం నడుస్తలేదు
- ఆయన వల్లే కోవర్టుల టాపిక్ తెచ్చిన రాహుల్
- గతంలోనే దాసోజుకు ఎమ్మెల్సీ ఇద్దామనుకున్నాం
- 2023లో అప్పుడు బీజేపీ అడ్డుకుంది : కేటీఆర్



హైదరాబాద్,మార్చి10(ప్రజాజ్యోతి): అబద్ధాలతో పాలన ఎక్కువకాలం సాగించలేమని.. దానిని ప్రజలు గ్రహించినప్పుడు మూల్యం తప్పదని మాజీమంత్రి కేటీఆర్ అన్నారు. తెలంగాణలో కచ్చితంగా ఉప ఎన్నికలు రాబోతున్నాయని తెలిపారు. అందుకే ఎమ్మెల్సీ ఎన్నికలకు దూరంగా ఉన్నామని పేర్కొన్నారు.

మిగతా 2లో..

## డీలిమిటేషన్‌పై డీఎంకే నిరసన

**పార్లమెంట్ ఆవరణలో ఆందోళన**

న్యూఢిల్లీ,మార్చి10(ప్రజాజ్యోతి): డీలిమిటేషన్ అంశంపై సోమవారం పార్లమెంట్ ఆవరణలో డిఎంకె నిరసన చేపట్టింది. డిఎంకె తిరుచ్చి శివ సహా పలువురు ఇతర పార్టీల ఎంపిలు ఈ నిరసనలో పాల్గొన్నారు. ఆందోళనలో భాగంగా తిరుచ్చి శివ మీడియాతో మాట్లాడారు.

మిగతా 12లో..

## గ్రూప్-1 పరీక్షల ఫలితాలు విడుదల

హైదరాబాద్,మార్చి10(ప్రజాజ్యోతి): ఎట్టకేలకు తెలంగాణ గ్రూప్-1 పరీక్షల ఫలితాలు సోమవారం విడుదలయ్యాయి. మెయిన్స్ పరీక్షల ప్రొవిజనల్ మార్కులను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ విడుదల చేసింది. టీఎస్‌పీఎస్సీ అధికారిక వెబ్‌సైట్‌లో అభ్యర్థులు లాగిన్ వివరాలతో మార్కులు చూసుకోవచ్చని పేర్కొంది. 563 పోస్టుల భర్తీ కోసం టీఎస్‌పీఎస్సీ పరీక్షలు నిర్వహించిన విషయం తెలిసిందే. గతేడాది అక్టోబర్ చివరివారంలో గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు జరగ్గా.. 21,093 మంది అభ్యర్థులు హాజరయ్యారు.

### ప్రణయ్ హత్య కేసులో నల్గొండ కోర్టు

# సంచలన తీర్పు

**సుభాష్‌శర్మకు ఉరిశిక్ష.. మిగిలిన వారికి యావజ్జీవ శిక్ష**



నల్గొండ,మార్చి10(ప్రజాజ్యోతి): రెండు తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన మిర్యాలగూడ పెరుమాళ్ల ప్రణయ్ హత్య కేసులో తుది తీర్పును సోమవారం నల్లగొండ కోర్టు వెల్లడించింది. ఏ2 సుభాష్ శర్మకు ఉరిశిక్ష విధిస్తూ న్యాయస్థానం సంచలన తీర్పు ఇచ్చింది. నిందితులు అందరికీ యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ ఎస్సీ, ఎస్టీ సెషన్స్ రెండో అదనపు న్యాయ స్థానం కీలక తీర్పు వెలువరించింది. 302, 120 ఐపీసీ, 109, 1989 సెక్షన్ ఐపీసీ ఇండియన్ ఇండియన్ ఆర్మ్ యాక్ట్ 1959 ప్రకారం శిక్ష విధించింది. శిక్ష తగ్గించాలని న్యాయమూర్తిని ఈ సందర్భంగా నేరస్తులు వేడుకున్నారు. హార్ట్ పెషేంట్, కుటుంబ సభ్యుల ఆరోగ్యం, చిన్న పిల్లలు ఉన్నారని కొందరు నేరస్తులు న్యాయ స్థానానికి తెలిపారు. ఉగ్రవాది అస్గర్ అలీకి సుపారీ.. అయితే ఏ2 సుభాష్ శర్మకు నల్గొండ కోర్టు ఉరిశిక్ష విధించింది. ప్రణయ్ హత్యలో సుభాష్ శర్మ కీలకపాత్ర పోషించాడు. సుభాష్ శర్మకు ఉరిశిక్ష విధిస్తూ నల్గొండ కోర్టు తీర్పు వెలువరించింది. ఇప్పటికే జైల్లో ముగ్గురు నిందితులు శిక్ష అనుభవిస్తున్నారు. ఉగ్రవాది అస్గర్ అలీకి సుపారీ ఇచ్చి ప్రణయ్‌ను అమృత తండ్రి హత్య చేయించాడు. ఏడుగురితో ఓ గ్యాంగ్‌ను అస్గర్ అలీ ఏర్పాటు చేశాడు. గుజరాత్ మాజీ హోంమంత్రి హరెన్ పాండ్యా హత్య కేసులో నిందితులతో కలిపి అస్గర్ అలీ గ్యాంగ్ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. కాగా.. పెరుమాళ్ల ప్రణయ్ హత్యకేసులో నల్లగొండ ఎస్సీ, ఎస్టీ జిల్లా సెషన్‌కోర్టు కీలక తీర్పు వెలువరించింది. 2018 సెప్టెంబర్ 14వ తేదీన హత్యకు ప్రణయ్ గురయ్యాడు. గర్భవతిగా ఉన్న భార్య అమృతను నల్లగొండ జిల్లా మిర్యాలగూడలోని ఆస్పత్రికి తీసుకువెళ్లి.. తిరిగి వస్తుండగా.. దుండగులు

మిగతా 2లో..

## యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

యాదగిరిగుట్ట,మార్చి10(ప్రజాజ్యోతి): యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ దర్శించుకున్నారు. వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా యాగశాలలో నిర్వహిస్తున్న మహాపూర్ణాహుతికి



హాజరయ్యారు. అదేవిధంగా చక్రతీర్థ స్నానంలో పాల్గొన్నారు. అంతకుముందు కొండపైన వీవీఐపీ అతిథి గృహ వద్దకు చేరుకున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అక్కడి నుంచి బ్యాటరీ వాహనంపై స్వామివారి మాడ వీధుల గుండా స్వయంభు పంచనరసింహస్వామి వారి దర్శించుకునేందుకు ఆలయంలోకి ప్రవేశించారు. ఆలయ ఉత్తర దిశలో ఏర్పాటు చేసిన యాగశాలలకు వెళ్లి పూర్ణాహుతిలో పాల్గొన్నారు. అనంతరం గర్భగుడిలో స్వయంభు నారసింహుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.



# సంపాదకీయం

## విపక్షాల సమర్థతకు విషమ పరీక్ష !

పార్లమెంట్ మలివిడత బడ్జెట్ సమావేశాలు సోమవారం ప్రారంభం అయ్యాయి. దేశంలో ఉన్న సమస్సయల దృష్ట్యా ఈ సమావేశాలే కీలకం. ఈ సమావేశాల్లో ఏ అంశంపై చర్చించాలి..చర్చించకూడదు.. సభాసమయాన్ని సద్వినియోగం చేసుకోవడమెలా అన్నది కూడా విపక్ష కాంగ్రెస్ చతురతపై ఆధారపడి ఉంది. అలాగే విపక్షాలు కూడా సమర్థత ప్రదర్శించాల్సి ఉంది. కేవలం అల్లరి చేసి వాకట్లు చేయడమో. ప్రతిష్టంభనతో సభ వాయిదా వేయించడం వల్లనో సమస్యలు చర్చకు రావు. ఇది గమనించి కాంగ్రెస్ వ్యూహాత్మకంగా వ్యవహరించాల్సి ఉంది. లేకుంటే అది విపక్ష పార్టీగా విఫలం అయినట్లే. ప్రధానంగా డిటిమిటేషన్ భయాలు, జనగణన,జిఎస్టీ, నిరుద్యోగం, ఔషధధరలు, పెరుగుతున్న నిత్యావసర ధరలు వంటి ప్రధాన సమస్యలు దేశాన్ని పట్టిపీడిస్తున్నాయి. ప్రధానంగా ఇప్పుడు డీలిమిటేషన్‌పై సర్వత్రా చర్చ నడుస్తోంది. దక్షిణాది రాష్ట్రాల్లో జనాభా ప్రాతిపదికన సీట్లు తగ్గుతాయని ఆందోళన వ్యక్తం అవుతోంది. దీనిపై బిజెపి లేదా ప్రభుత్వం స్పష్టత ఇవ్వడం లేదు. తెలంగాణ బిజెపి నేతలు మాత్రం సీట్లు తగ్గవని అంటున్నారు. ఇంతకీ ఇప్పుడున్న సీట్లు తగ్గవా లేక, పెరిగే సీట్లు తగ్గవా అన్నది స్పష్టం చేయకుండా గోడవాటం పిల్లిలా వ్యవహరిస్తున్నారు. అమెరికా తరహాలోనే భారత్ కూడా ప్రజ్యాస్వామ్య వ్యవస్థ కలిగిన సమాఖ్య రాజ్యం. 1971లోని జనాభా నిష్పత్తి ప్రకారం ప్రాతినిధ్యం కల్పించడం వల్ల ఊహించని ప్రమాదాలు ఎదురవుతాయనే వాస్తవాన్ని గుర్తించాము. అయితే ఒక పరిష్కారాన్ని కనుగొనడానికి బదులు దాన్ని 2026 దాకా వాయిదా వేశాము. చివరి జనాభా గణన 2011లో జరిగింది. తదుపరి జనాభా గణన 2021లో జరగవలసి ఉండగా కోవిడ్ విలయం వల్ల వాయిదా వేశారు. 2021 నుంచి ఏదో ఒక సాకుతో జనాభా గణన జరగనే లేదు. తాజాగా కులగణన అంటూ కాంగ్రెస్ రాజకీయాలు మొదలు పెట్టింది. దీంతో సమాజంలో చీలిక తప్ప మరోటి రాదు. ఇది ఓ రకంగా అచ్చం రాజకీయ లబ్దికోసం చేస్తున్న డిమాండ్ తప్ప మరోటి కాదు. ఈ క్రమంలో 2026లో జనాభా గణన అనంతరం విధిగా లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన జరగవలసి ఉన్నది. ప్రతి రాష్ట్రానికి కేటాయించే సీట్ల సంఖ్యను కూడా అప్పుడే నిర్ణయిస్తారు. జనాభా పెరుగుదల అదుపులేకుండా జరిగినందుకు కొన్ని రాష్ట్రాలకు ప్రయోజనాలు కల్పిస్తారు. సంపూర్ణ ప్రజనన రేటు 2 శాతం, అంతకంటే తక్కువగా ఉండాలన్న నిర్దేశిత లక్ష్యాన్ని సాధించిన రాష్ట్రాలను సీట్ల కుదింపుతో శిక్షించనున్నారన్న ప్రచారం సాగుతోంది. ఇలా కేవలం జనాభా ప్తరాపిదకిగా కాకుండా మధ్యేమార్గం అవలంబించాల్సిన అసవరం ఇప్పుడు కనిపిస్తోంది. పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోతాయని తమిళనాడు సిఎం స్టాలిన్ పోరుబాట పట్టారు. జనాభా నిష్పత్తి సూత్రానికి అనుగుణంగా ఆయా రాష్ట్రాల సీట్ల సంఖ్యను పునర్ నిర్ధారించడం ద్వారా దక్షిణ్యాది రాష్ట్రాలకు నషటం జరగడం ఖాయంగా కనిపిస్తోంది. దక్షిణాది రాష్ట్రాల్లో ఇప్పుడు లోక్‌సభలో 129 స్థానాలున్నా వారి గళం పెద్దగా విన్పించడం లేదు. ఇప్పుడా సీట్ల సంఖ్య మరింతగా తగ్గితే దక్షిణాది ప్రతినిధుల మాటను కేంద్రం పట్టించుకోదు. సీట్ల సంఖ్య తగ్గించబోమనే హామీలో నిజాయితీ కొరవడింది. ఇదే సందర్భంలో జనాభా అత్యధికంగా ఉన్న యూపీ, బిహార్, రాజస్థాన్, మధ్యప్రదేశ్‌ల సీట్ల సంఖ్యను పెంచబోమని కేంద్రం స్పష్టంగా ప్రకటించడం లేదు. సీట్ల సంఖ్య పునర్ నిర్ధారణకు జనాభా నిష్పత్తి సూత్రాన్ని అనుసరించిన పక్షంలో దక్షిణాది రాష్ట్రాల బలం మరింతగా తగ్గిపోతుంది. పర్యవసానంగా పార్లమెంటులో దక్షిణాది వారి గళం వినిపించే వారి సంఖ్యా తగ్గుతుంది. ఈ రాష్ట్రాల సమస్యల పరిష్కారం పట్ల నిర్లక్ష్యం పెరుగుతంది. కొన్ని రాష్ట్రాలకు సీట్ల సంఖ్యను కుదించాలన్నా, పెంచాలన్నా ఇప్పుడున్న సీట్ల సంఖ్యను అనివార్యంగా పెంచాలి. రాష్ట్రాల సైజు బట్టి సీట్లను పెంచడం కూడా ఆలోచించాలి. లోక్‌సభకు ఎన్నికయ్యే ప్రతినిధుల సంఖ్యను విధిగా పెంచవలసి ఉంటుంది. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన, 1977లో రాజ్యాంగానికి 42వ సవరణ జరిగింది. లోక్‌సభలో ప్రస్తుతం రాష్ట్రాల నుంచి ఎన్నికైన ప్రతినిధులు 530 మంది, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి 13 మంది ఉన్నారు. అధికరణ 81లోని నిబంధన 2(ఎ) ప్రకారం ప్రతి రాష్ట్రం నుండి లోక్‌సభకు ఎంతమంది ఎన్నిక కావాలనే విషయం ఆ రాష్ట్ర జనాభాపై ఆధారపడి ఉంటుంది. జనాభాకు, లోక్‌సభ సభ్యుల సంఖ్యకు గల నిష్పత్తి సాధ్యమైనంతవరకు అన్ని రాష్ట్రాలకు ఒకే విధంగా ఉంటే పేచీ ఉండదు. ఇకపోతే ప్రధానంగా మరో రాజ్యాంగ సవరణ కూడా చేయాల్సి ఉంది. ఇప్పుడున్న ఎంపిలు, ఎమ్మెల్యేలు వరుసగా వారే ఎన్నికవుతూ వస్తున్నారు.. కలు,ధనబలం ద్వారా ఒక్కరే ఆరేడు పర్యాయాలు సభ్యులుగా ఉంటున్నారు. ఇది పోవాల్సిన అవసరం ఉంది. 140 కోట్లు ఉన్న దేశంలో కొందరే నిరంతరంగా చట్టసభలను గబ్బిలాల్లో పట్టుకుని వెళ్లాడుతున్నారు. ఇందులో అన్ని పార్టీల వారూ ఉన్నారు. ఇది పోతేనే దేశం బాగుపడదు. అలాగే ప్రజాస్వామ్యం బలపడదు. దీనిపై బిజెపి దృష్టి పెట్టాల్సి ఉంది. కనీసం రెండు టర్ములకు మించి ఎన్నిక కాకుండా రాజ్యాంగ సవరణ చేయాలి. మూడో దఫాలో అధికారం చేపట్టిన మోడీ అనేక ఆశలు కల్పించారు. ఇలాంటి సంస్కరణలు చేపడితే ప్రజలు ఆమోదిస్తారు. హర్షిస్తారు. రాజకీయ పార్టీల నేతలు జీవితాంతం చట్టసభల్లో తిష్టవేయకుండా చేస్తే..దేశ ప్రయోజనాలు కాపాడిన వారు అవుతారు. ఇందుకు అన్ని రాజకీయ పార్టీలు తమ సచ్ఛీలతను చాటుకోవాల్సి ఉంది. ముందుగా మోడీ ఇందుకు సిద్ధం కావాలి.

## ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్లు

మొదటిపేజీ తరువాయి..

చేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజేశారు. దీంతో నామినేషన్ల ప్రక్రియ పూర్తి అయ్యింది. తెలంగాణలోని 5, ఆంధ్రప్రదేశ్‌లోని 5 ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి. మంగళవారం నామినేషన్ల పరిశీలన జరుగనుంది. నామినేషన్లను పరిశీలించాక, ఈ నెల 13న నామినేషన్‌ల ఉపసంహరణకు చివరి తేదీ. అయితే విపక్షం నుంచి పోటీ లేనందున ఎన్నిక ఏకగ్రీవం అయ్యే అవకాశం ఉంది. తెలంగాణలో ఎమ్మెల్సీలు మహమూద్ అలీ, సత్యవతి రాథోడ్, శేరి సుభాష్ రెడ్డి, ఎగ్గె మల్లేశం, మీర్జా రియాజుల్ హసన్ పదవీకాలం మార్చి 29తో ముగియనుంది. ఇందులో బీఆర్‌ఎస్ నుంచి ఎమ్మెల్సీగా ఎన్నికైన ఎ÷−గగె మల్లేశం గత ఏడాదే కాంగ్రెస్‌లో చేరారు. మీర్జా రియాజుల్ హసన్ మజ్లిస్ నేత కాగా, మిగిలిన ముగ్గురు బీఆర్‌ఎస్ నేతలు. అటు ఏపీలో జంగా కృష్ణమూర్తి, దువ్వారపు రామారావు, బీటీ నాయుడు, అశోక్‌బాబు, యనమల రామకృష్ణుడుల పదవీకాలం ఈ నెల 29తో ముగియనుంది. దీంతో తెలంగాణలో ఐదు, ఏపీలో ఐదు స్థానాలకు ఇప్పటికే నోటిషన్ విడుదలైంది. ఏపీలో ఐదు ఎమ్మెల్సీ స్థానాల్లో జనసేన తరపున నాగబాబు, టీడీపీ తరపున బీటీ నాయుడు, బీద రవిచంద్ర యాదవ్, కావలి గ్రీష్మ, బీజేపీ అభ్యర్థిగా సోము వీర్రాజు పేర్లను ఖరారు చేశారు. ఇప్పటికే నాగబాబు నామినేషన్ వేయగా.. మిగిలిన నలుగురు అభ్యర్థులు ఈరోజు అసెంబ్లీ కమిటీ హాలులో నామినేషన్ వేశారు. పొత్తులో భాగంగా ఐదు ఎమ్మెల్సీ స్థానాల్లో రెండింటిలో జనసేన, బీజేపీ అభ్యర్థులు బరిలో దిగారు. ఇక మిగిలిన మూడు స్థానాల్లో ఉత్తరాంధ్ర, కోస్తా, రాయలసీమ ప్రాంతాల నడుమ సమతూకం పాటిస్తూ చంద్రబాబు ఎమ్మెల్సీ అభ్యర్థులను ఖరారు చేశారు. మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో రెండింటిని బీసీలకు కేటాయించగా.. ఒక స్థానాన్ని ఎస్సీ మహిళకు ఇచ్చింది. తెలుగుదేశం తరఫున ఎమ్మెల్సీలుగా కావలి గ్రీష్మ, బీదా రవిచంద్ర యాదవ్, బీటీ నాయుడు అసెంబ్లీ ఆవరణలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజేశారు. అభ్యర్థులకు మద్దతుగా నారా లోకేష్, అచ్చెన్నాయుడు, కందుల దుర్గేష్, విష్ణుకుమార్ రాజు, రఘురామకృష్ణంరాజు, పితాని సత్యనారాయణ, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, పల్లా శ్రీనివాస్, టీడీ జనార్దన్, కురుగొండ్ల రామకృష్ణ, అమర్నాథ్ రెడ్డి తదితరులు వచ్చారు. అలాగే అసెంబ్లీ కమిటీ హాల్లో బీజేపీ అభ్యర్థి సోమివీర్రాజు నామినేషన్ దాఖలు చేశారు.

తెలంగాణలో ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు గాను మూడు స్థానాల్లో కాంగ్రెస్ తమ అభ్యర్థుల పేర్లను ప్రకటించింది. ఎమ్మెల్సీ అభ్యర్థులుగా అద్దంకి దయాకర్, శంకర్ నాయక్, విజయశాంతి పేర్లు ఖరారయ్యాయి. పొత్తులో భాగంగా సీపీఐకి ఒక స్థానాన్ని కేటాయించింది. సీపీఐ తరపున నెల్లికంటి సత్యాన్ని బరిలోకి దిగారు. వీరంతా నేడు ఎమ్మెల్సీ అభ్యర్థులుగా నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు, ఎమ్మెల్యేలు, సీపీఐ నేతలు హాజరయ్యారు. అలాగే బీఆర్‌ఎస్ తన అభ్యర్థిగా దాసోజు శ్రవణ్ కుమార్ పేరును ఖరారు చేయడంతో ఆయన నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్‌రావు పాల్గొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నామినేషన్లను తిరస్కరించనున్నారు. 13న ముగియనున్న నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియనుండగా.. ఆ తర్వాత అధికారికంగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఈసీ ప్రకటించనుంది. ఎమ్మెల్యేల కోటాలో కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థులుగా ఆ పార్టీ నేతలు విజయశాంతి, అద్దంకి దయాకర్, శంకర్ నాయక్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అట్టహాసంగా నామినేషన్ల కార్యక్రమం సాగింది. వీరికి సిఎం సహా మంత్రులు సంతకాలు చేశారు. మరోవైపు సీపీఐ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నెల్లికంటి సత్యం నామపత్రాలు దాఖలు చేశారు. సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ తదితర ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. శాసనసభలో ఎమ్మెల్యేల సంఖ్యాబలాన్ని బట్టి కాంగ్రెస్‌కు 4, భారాసకు ఒకటి దక్కనున్నాయి. తమకు వచ్చే నాలుగులో ఒక సీటును పొత్తు ధర్మం ప్రకారం సీపీఐకి హస్తం పార్టీ కేటాయించింది. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో సీపీఐతో కాంగ్రెస్ పొత్తు పెట్టుకుని కొత్తగూడెం సీటును కేటాయించింది. అప్పుడు తమకు రెండు అసెంబ్లీ సీట్లు ఇవ్వాలని సీపీఐ పట్టుబట్టింది. కానీ కొత్తగూడెం ఒకటే ఇచ్చి భవిష్యత్తులో ఎమ్మెల్సీ సీటు ఇస్తామని కాంగ్రెస్ సీపీఐకి హామీ ఇచ్చింది. ఈ నేపథ్యంలోనే తాజాగా సీటును కేటాయించింది. ఇకపోతే బిఆర్‌ఎస్ నుంచి దాసోజ్ శ్రవణ్ నామినేషన్ దాఖలు చేశారు. ఆయన వెంట కెటిఆర్, హరీష్ రావు, తలసాని శ్రీనివాసయాదవ్ తదితరులు వచ్చారు. మాజీమంత్రి వేముల ప్రశాంతరెడ్డి తదితరులు కూడా హాజరయ్యారు. దాసోజు గతంలో గవర్నర్ కోటాలో నియిమితులయినా గవర్నర్ ఆలస్యంతో ఆగిపోయింది.ఐదుసీట్లకు ఐదుగురే నామినేషన్లు వేయడంతో ఏకగ్రీవం కానున్నాయి. ఎన్నికలు నిర్వహించే అవకాశం రాకపోవచ్చు. ఇదిలావుంటే అసెంబ్లీలో ప్రస్తుతమున్న ఎమ్మెల్యేల బలం ప్రకారం కాంగ్రెస్ పార్టీకి 4 ఎమ్మెల్సీ సీట్లు దక్కనున్నాయి. అయితే పొత్తులో భాగంగా ఒక ఎమ్మెల్సీ సీటును సీపీఐకి కేటాయించింది. ఒక్క ఎమ్మెల్సీకి 21 మంది ఎమ్మెల్యేల ఓట్లు అవసరం. ఇదిలా ఉంటే.. ఎమ్మెల్సీ టికెట్ మాజీ ఎంపీ విజయశాంతికి దక్కడం చర్చనీయాంశంగా మారింది. తొలి నుంచి ఎమ్మెల్సీ రేసులో రాములమ్మ పేరు లేదు. చివర్లో అనూహ్యంగా ఆమె పేరు తెరపైకి వచ్చింది. విజయశాంతి నేరుగా ఢిల్లీలోనే పార్టీ అగ్రనేతలతో చర్చలు జరిపి ఎమ్మెల్సీ టికెట్ సాధించారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ కోసం టికెట్ త్యాగం చేసిన వారికి ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలో పార్టీ హైకమాండ్ ప్రియారిటీ ఇచ్చింది. పార్టీ ఆదేశాల మేరకు అద్దంకి దయాకర్ తుంగతుర్తి అసెంబ్లీ టికెట్ వదులుకోగా.. విజయ శాంతి మెదక్ ఎంపీ టికెట్ రేసు నుంచి తప్పుకున్నారు. ఈ క్రమంలోనే వీరి త్యాగాలను గుర్తించిన అధిష్టానం.. ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చింది. సీపీఐ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నెల్లికంటి సత్యంను ఆ పార్టీ ప్రకటించింది. రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో చర్చించిన తర్వాత ఆయన పేరును రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ప్రకటించారు.ప్రస్తుతం సీపీఐ నల్గొండ జిల్లా కార్యదర్శిగా, పార్టీ రాష్ట్రకార్యవర్గ సభ్యుడిగా ఉన్నారు. సత్యం పేరును ఆ పార్టీ జిల్లా ఇన్‌ఛార్జి పల్లా వెంకట్‌రెడ్డి ప్రతిపాదించినట్లు సమాచారం. సీనియర్‌నేత చాడ వెంకట్‌రెడ్డి పేరునూ ప్రతిపాదించగా.. తాను పోటీలో ఉండటం లేదని ఆయన ప్రకటించారు. దీంతో సత్యం పేరును సీపీఐ రాష్ట్ర కార్యవర్గం ఖరారు చేసింది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో మునుగోడు స్థానంలో పోటీ చేయాల్సిందేనని సీపీఐ నల్గొండ జిల్లా నాయకత్వం పట్టుబట్టింది. పొత్తులో భాగంగా కాంగ్రెస్ కొత్తగూడెం స్థానాన్ని కేటాయించిందని వివరిస్తూ భవిష్యత్తులో వచ్చే ఎమ్మెల్సీ స్థానాన్ని ఇస్తామని నెల్లికంటి సత్యంకు పార్టీ నాయకులు హామీ ఇచ్చారు. ఆ మేరకు తాజాగా ఖరారు చేశారు. 1969లో జన్మించిన నెల్లికంటి సత్యం మునుగోడు మండలం ఎల్లలగూడెం గ్రామవాసి. పొలిటికల్ సైన్స్‌లో పోస్టు గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. బీసీ వర్గానికి చెందిన ఆయనకు సీపీఐ ఉద్యమ నాయకుడిగా పేరుంది. 1985 నుంచి 2000 వరకు పార్టీ యువజన విభాగం ఏఐవైఎఫ్ నల్గొండ జిల్లా కార్యదర్శిగా, అధ్యక్షుడిగా ఉన్నారు. 2010-2016 వరకు మునుగోడు మండల కార్యదర్శిగా, 2016 నుంచి నల్గొండ జిల్లా సీపీఐ సహాయ కార్యదర్శిగా, 2020 నుంచి జిల్లా కార్యదర్శిగా ఉన్నారు. స్నేహధర్మాన్ని పాటిస్తూ ఒక ఎమ్మెల్సీ స్థానాన్ని సీపీఐకి కాంగ్రెస్ కేటాయించింది. ఆ పార్టీ అగ్రనేతలు ఖర్గే, సోనియాగాంధీ.., సీఎం రేవంత్, ఉపముఖ్యమంత్రి భట్టి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌కు ధన్యవాదాలు.

## కేంద్రీయ విద్యాయాల్లో ఎంపిల కోటా

మొదటిపేజీ తరువాయి..

జేడీయూ ఎంపీ రాంప్రీత్ మండల్ అడిగిన ప్రశ్నకు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తూ బదిలీ అయ్యే ఉద్యోగుల పిల్లల విద్యావసరాలను తీర్చేందుకు కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటయ్యాయి. వీటి ద్వారా దేశవ్యాప్తంగా ఒకేరకమైన విద్య అందుతుంది. అయితే, కేంద్రీయ విద్యాలయ సంఘటన్ ఈ ప్రవేశాల్లో ఉండే ఎంపీ కోటా సహా పలు ప్రత్యేక ప్రొవిజన్లను గతంలో ఉపసంహరించుకుంది. ఈ ప్రత్యేక కోటాలు తరగతి గది సంఖ్యకు మించి ఉండటంతో విద్యార్థి, ఉపాధ్యాయ నిష్పత్తి అధికంగా ఉండేది. అందువల్ల తరగతి గదిలో విద్యార్థి, ఉపాధ్యాయ నిష్పత్తి ఆరోగ్యకరంగా ఉండేలా చూడటం, వ్యవస్థలో గుణాత్మక మార్పు తీసుకురావాలన్న జాతీయ విద్యా విధానం లక్ష్యానికి అనుగుణంగా ఉత్తమ అభ్యాసన ఫలితాలు సాధించేందుకు ఈ కోటాలను తొలగించారు. ప్రస్తుతం ఈ కోటాను పునరుద్ధరించే ప్రతిపాదన ఏదీ కేంద్రం వద్ద లేదు' అని విద్యాశాఖ మంత్రి పేర్కొన్నారు. కేంద్రీయ విద్యాలయాల్లో ప్రవేశాలకు విద్యార్థులను సిఫార్సు చేసే పలు ప్రత్యేక కోటాలను కేంద్రం 2022 ఏప్రిల్‌లో రద్దు చేసింది.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో తీర్పు వాయిదా

మొదటిపేజీ తరువాయి..

రెండో ఎఫ్ఐఆర్‌పై ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని రాధాకిషన్ రావు వేసిన పిటిషన్‌పైన సుదీర్ఘ వాదనల తర్వాత ఈరోజు వాదనలు ముగిశాయి. తీర్పును న్యాయస్థానం వాయిదా వేసింది. చక్రధర్‌గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు రాధాకిషన్‌రావుతో పాటు మాజీ మంత్రి హరీష్ రావు సహా పలువురిపై కేసు నమోదు అయ్యింది. ఈ కేసులో ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ రాధాకిషన్ రావు తన వాదనలు వినిపించారు. కానీ ముందస్తు బెయిల్ ఇవ్వొద్దంటూ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనలు వినిపించారు. ఈ కేసులో విచారణ జరపాలని, చాలా ఆధారాలను సేకరించాల్సి ఉంటుందని, కీలక అంశాలు వెలుగులోకి రావాలని ఈ క్రమంలో రాధాకిషన్‌కు బెయిల్ ఇవ్వొద్దని పబ్లిక్ ప్రాసిక్యూటర్ తన వాదనలు వినిపించారు. ఇరు వాదనలు విన్న కోర్టు తీర్పును వాయిదా వేసింది. ఇప్పటికే ఫోన్ ట్యాపింగ్ కేసు మొదటి ఎఫ్ఐఆర్‌లో జ్యుడిషియల్ రిమాండ్ నుంచి కొద్దిరోజుల క్రితమే రాధాకిషన్ బెయిల్‌పై బయటకు వచ్చారు. దీంతో రెండో కేసుకు సంబంధించి తనకు బెయిల్ ఇవ్వాలంటూ హైకోర్టును ఆశ్రయించారు. వాదనలు పూర్తి కాగా.. న్యాయస్థానం తీర్పు ఎలా ఉండబోతంది అనే ఉత్కంఠ సర్వత్రా నెలకొంది.

## ప్రణయ్ హత్య కేసులో నల్గొండ కోర్టు సంచలన తీర్పు

మొదటిపేజీ తరువాయి..

ప్రణయ్‌పై కత్తులతో దాడి చేసి హతమార్చారు. తన కూతురిని కులాంతర వివాహం చేసుకున్నాడనే కక్షతో సుఫారీ గ్యాంగ్‌తో ప్రణయ్‌ను మారుతీరావు హత్య చేయించాడు. ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పోలీసుశాఖ అన్ని కోణాల్లో విచారణ పూర్తిచేసి 1600పేజీల్లో చార్జిషీట్ నివేదికను రూపొందించింది. అప్పటి ఎస్పీ ఏవీ రంగనాథ్ పర్యవేక్షణలో విచారణ పూర్తిచేసి హత్యకేసుల్లో ఎనిమిది మంది నిందితుల పాత్ర ఉందని నిర్ధారించి, 2019 జూన్ 12 వ తేదీన చార్జిషీట్ దాఖలు చేయగా నల్లగొండ ఎస్సీ, ఎస్టీ జిల్లా సెషన్ కోర్టు విచారణ మొదలుపెట్టింది. సుమారు 5సంవత్సరాల 9నెలల కాలం పాటు విచారణ కొనసాగగా, పోలీస్ శాఖ సమర్పించిన చార్జిషీట్ నివేదిక, పోస్టుమార్టం రిపోర్టు, సైంటిఫిక్ ఎవిడెన్స్‌లతో పాటు సాక్షులను న్యాయస్థానం విచారించి తుది తీర్పును ఈరోజు రిజర్వ్ చేసింది. ప్రణయ్ హత్యకేసులో ఏ1 తిరునగరు మారుతీరావు, ఏ2 బీహార్‌కు చెందిన సుభాష్‌శర్మ, ఏ3 అజ్గర్‌అలీ, ఏ4 అబ్దుల్‌బారీ, ఏ5 ఎం.ఏ కరీం, ఏ6 తిరునగరు శ్రవణ్‌కుమార్, ఏ7 శివ, ఏ8 నిజాం నిందితులుగా పోలీసులు కోర్టుకు సమర్పించిన చార్జిషీట్‌లో పేర్కొన్నారు. ప్రధాన నిందితుడు మారుతీరావు(ఏ-1) 2020 మార్చిలో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ కేసులో నిందితుల పాత్రపై సాక్ష్యాధారాలను పరిగణించి శిక్ష ఖరారు చేస్తూ న్యాయస్థానం వెల్లడించింది. సుభాష్‌శర్మ (ఏ-2), అస్గర్‌అలీ(ఏ-3) విచారణ ఖైదీలుగా ఉన్నారు. మిగిలిన ఐదుగురు నిందితులు బెయిల్‌పై విడుదలై కోర్టు విచారణకు హాజరవుతున్నా విషయం తెలిసిందే.

## తెలంగాణలో కచ్చితంగా ఉపఎన్నికలు వస్తాయ్

మొదటిపేజీ తరువాయి..

ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా దాసోజు శ్రవణ్ సోమవారం నాడు నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. తమకు ఉన్న బలంతోనే ఎమ్మెల్సీ ఎన్నికలో పోటీ చేస్తున్నామని తెలిపారు. అప్పుల విషయంలో సీఎం రేవంత్ రెడ్డి పదేపదే అబద్దాలు చెబుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు. ఇంకా ఎన్నేళ్లు అబద్ధాలు చెబుతారని రేవంత్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. బడ్జెట్ సమావేశాల తీరు కూడా అబద్ధాలు, బుకాయింపులతోనే సాగుతుందని ఆరోపించారు. ఫార్ములా ఈ కార్ రేసులో మళ్లీ తనకు నోటీసులు ఇస్తారని అభిప్రాయపడ్డారు. ఈ నెల 16వ తేదీన అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టి.. 17వ తేదీన తనకు నోటీసులు ఇస్తారని అన్నారు. తనను విచారణకు పిలిచి నాటకాలు ఆడే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ కార్ రేసు ముమ్మాటికీ లొట్టపీసు కేసే అని పునరుద్ఘాటించారు. ఫార్ములా ఈ కార్ రేసుకు రూ.45 కోట్లు ఖర్చు చేస్తే తప్పు అని అన్నారని కేటీఆర్ అన్నారు. మరి అందాల పోటీలకు రూ.200 ఖర్చు ఎలా చేస్తారని ప్రశ్నించారు. మిస్ వరల్డ్ పోటీలతో రాష్ట్రానికి ఏం లాభం వస్తుందని సీఎం రేవంత్ రెడ్డిని నిలదీశారు. ఈ మొగోడు ఒలింపిక్స్ పెడతానంటున్నాడని.. అందుకు రూ.లక్ష కోట్లు అవసరమవుతాయని తెలిపారు. బీసీలపై అంత ప్రేమ ఉంటే ఢిల్లీలో జంతర్ మంతర్‌లో కూర్చొని ఆమరణ దీక్ష చేయాలని రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. కాంట్రాక్టర్ల నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం 30 శాతం కమీషన్లు తీసుకుంటోందని కేటీఆర్ ఆరోపించారు. కాంట్రాక్టర్లు భయపడి 20 శాతం తక్కువ చేసి చెబుతున్నారని తెలిపారు. విద్యార్థుల పట్ల దయలేని కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రి కేటీఆర్ ఫైర్ అయ్యారు.ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ బాలికల ఆశ్రమపాఠశాలలో విద్యార్థిని అనుమానాస్పదంగా మృతిచెందిన ఘటనపై కేటీఆర్ ఆవేదన వ్యక్తంచేశారు. గురుకులాలను కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యం చేయడం పట్ల మండిపడ్డారు. గురుకులాల్లో మోగుతున్న విద్యార్థుల మరణమృదంగాన్ని ఆపడం చేతకాని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చివరికి కనీస మానవత్వం కూడా లేదని తేలిపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసమర్థ కాంగ్రెస్ సర్కారు వల్ల ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలకేంద్రంలోని బాలికల ఆశ్రమ పాఠశాలలో లాలిత్య చక్రం అనే మరో తొమ్మిదో తరగతి విద్యార్థిని అనుమానాస్పదంగా మృతిచెందడం తీవ్ర దిగ్భ్రాంతికరమని అన్నారు. కళ్ల ముందు విగతజీవిగా పడి ఉన్న బిడ్డ మృతదేహం చూసి గుండెలు పగిలిన తల్లిదండ్రులను ఓదార్చాల్సింది పోయి, పుట్టెడు దుఖంలో ఉన్న తండ్రిని పోలీసులు అదుపులోకి తీసుకోవడం అత్యంత దుర్మార్గమని కేటీఆర్ మండిపడ్డారు. రోజురోజుకూ ప్రజల దృష్టిలో దిగజారిపోవడమే కాకుండా, కనికరం కూడా లేకుండా పోయిన కాంగ్రెస్ సర్కారు తీరును చూసి విద్యార్థుల తల్లిదండ్రులే కాదు, రాష్ట ప్రజలు కూడా అసహ్యించుకుంటున్నారని అననారు. ఈ దాష్టీకానికి విద్యాశాఖ మంత్రిగా విఫలమై, హోంమంత్రిగా కూడా అట్టర్ ఫ్లాప్ అయిన ముఖ్యమంత్రిదే పూర్తి బాధ్యత అని స్పష్టం చేశారు. కేవలం 14 నెలల వ్యవధిలోనే ఒక రాష్ట్రంలోని గురుకులాల్లో 83 మంది విద్యార్థులు బలికావడం భారత దేశ చరిత్రలోనే ఓ చీకటి అధ్యాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి పూర్తి అసమర్థత వల్ల జరుగుతున్న ఈ వరుస మరణాలు ముమ్మాటికీ కాంగ్రెస్ సర్కారు చేసిన హత్యలే అని కేటీఆర్ అన్నారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వంపై హత్యానేరం కింద కేసులు నమోదుచేయాలని డిమాండ్ చేశారు. బాలిక మరణంపై తల్లిదండ్రులు అనేక అనుమానాలు వ్యక్తంచేస్తున్నందున ఈ దారుణంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యార్థులకు కనీసం మంచి భోజనం పెట్టడం కూడా చేతకాని ప్రభుత్వం చివరికి వారి ప్రాణాలను కూడా బలితీసుకోవడం సంక్షోభంలో కూరుకుపోయిన విద్యావ్యవస్థకు అద్దం పడుతోందని అన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యానికి అర్థాంతరంగా రాలిపోతున్న ఈ విద్యాకుసుమాల పాపం ముఖ్యమంత్రికి తగలక మానదని అన్నారు. దయ లేని కాంగ్రెస్ ప్రభుత్వం భారీ



మూల్యం చెల్లించుకోక తప్పదని వ్యాఖ్యానించారు. రేవంత్‌రెడ్డికి ఢిల్లీలో పనిపోయిందని.. అక్కడ ఎవరూ రేవంత్‌రెడ్డిని ఖాతరు చేయడం లేదని.. ఆయన గురించి తెలిసినందువల్లే రాహుల్‌గాంధీ కోవర్టుల టాపిక్ తీసుకొచ్చారని మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా దాసోజు శ్రవణ్ సోమవారం ఉదయం నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు కేటీఆర్ , హరీష్ రావు పాల్గొన్నారు. అనంతరం కేటీఆర్ మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. దాసోజు శ్రవణ్‌ను గతంలోనే టీఆర్‌ఎస్ ప్రతిపాదించిందని.. 2023లో అప్పుడు బీజేపీ ఆపిందన్నారు. ఆయన గతంలో టీఆర్‌ఎస్‌ను వీడకపోతే ఎప్పుడో ఎమ్మెల్సీ అయ్యేవారని అన్నారు. పట్టుబట్టి బీజేపీ ఆపిందని... ఇప్పుడు వారు ఆపినప్పటికీ దాసోజుకు బీఆర్‌ఎస్ అవకాశం ఇచ్చిందని మాజీ మంత్రి అన్నారు. రేవంత్ రెడ్డిది ఢిల్లీలో ఏమీ నడుస్తలేదన్నారు. సాక్షాత్తు రాహుల్ గాంధీ గుజరాత్‌లో రేవంత్‌ను ఉద్దేశించి తమ పార్టీలో బీజేపీకి కోవర్టులు ఉన్నారని అన్నారన్నారు. రేవంత్ జుట్టు ఢిల్లీలో ఉందని.. ఆయన స్థానంలో ఎవరు ఉన్నా అదే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. స్ట్రాంగ్ లీడర్లను బీజేపీ, కాంగ్రెస్ ఎదగనివ్వదని విమర్శించారు. ఇప్పటికీ మంత్రివర్గ విస్తరణ లేదన్నారు. రేవంత్ రెడ్డికి అంత ఉంటే ముందు కేబినెట్ విస్తరణ చేసేవారన్నారు. 39 సార్లు ఢిల్లీకి ఫ్లైట్ ఎక్కడం దిగడం తప్ప చేసింది ఏం లేదని విమర్శలు గుప్పించారు. రేవంత్ రెడ్డి చుట్టూ నలుగురు రియల్ ఎస్టేట్ బ్రోకర్లు ఉన్నారని కామెంట్స్ చేశారు. వారి సహకారంతో డబ్బులు భారీగా సంపాదిస్తున్నారని ఆరోపించారు. టీడీఆర్ పేరిట రేవంత్ రెడ్డి భారీ కుంభ కోణానికి తెర లేపబోతున్నారని.. వెంటనే దీనిమీద శ్వేతా పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 1947 నుంచి దేశ చరిత్రలో ఇప్పటివరకు ఏ సీఎం ఇంత స్థాయిలో డబ్బులు సంపాదించడం తెలియదేమో అంటూ వ్యాఖ్యలు చేశారు. ప్రైవేట్ వ్యక్తుల దోపిడీ పెరిగి ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోందన్నారు. ఇండియా టుడే సదస్సులో రేవంత్ రెడ్డి దివాళాకోరుతనం బయట పెట్టుకున్నారని మండిపడ్డారు. ఈ బడ్జెట్ సమావేశాలకు బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ హాజరవుతారని అన్నారు. గవర్నర్ అడ్రెస్ కార్యక్రమంలో కూడా అటెండ్ అవుతారని తెలిపారు. రేవంత్ స్థాయికి తాము చాలన్నారు. 'ఒక లీడర్‌గా , మాజీ మంత్రిగా, కేసీఆర్ బిడ్డగా, ఆయన అభిమానిగా.. నా వ్యక్తిగత అభిప్రాయం మేరకు ఈ చిల్లర గాళ్ళ ముందుకు రావాల్సిన అవసరం లేదు. కేసీఆర్ వస్తారా లేదా అన్నది ఆయన వ్యక్తిగతం' అని చెప్పుకొచ్చారు. త్వరలో తెలంగాణాలో పది ఉప ఎన్నికలు రాబోతున్నాయని సంచలన ప్రకటన చేశారు. తమకు ఈ మేరకు సమాచారం ఉందన్నారు. అందులో భాగంగానే ఎమ్మెల్సీ ఎన్ని కలకు దూరంగా ఉన్నామన్నారు. బీజేపీ సోషల్ మీడియాలో ఎక్కువ.. సొసైటీలో తక్కువ అంటూ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణాలో ఆర్‌ఆర్‌టాక్స్ నడుస్తోందన్న మోడీ ఎందుకు విచారణ చేయలేదని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డిమీద మోడీకి ఎందుకు అంత ప్రేమ అని నిలదీశారు. కిషన్ రెడ్డి నిస్సహాయుడన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలపై తమ పార్టీ పునరాలోచనలో పడిందని మాజీ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు.

## ప్రాజెక్టులకు బడ్జెట్‌లో పరిమిత నిధులు

మొదటిపేజీ తరువాయి..

ఎన్‌హెచ్ భూసేకరణకు అడ్డుపడుతున్నది ఈటల రాజేందర్ కాదా? భూసేకరణ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిది అని అన్నప్పుడు మాతో కదా చర్చించాలి. కేంద్ర మంత్రులు హైదరాబాద్ వచ్చి సమీక్షలు పెడితే కిషన్ రెడ్డి ఎందుకు రాలేదు. కేసీఆర్ బాధపడుతారని కిషన్‌రెడ్డి రాలేదా? పట్టణాభివృద్ధి శాఖ మంత్రి సమీక్ష పెడితే ఎందుకు రాలేదు? ఇతర రాష్ట్రాలకు ఇచ్చిన ప్రాజెక్టులు తెలంగాణకు ఎందుకు ఇవ్వలేదు. హైదరాబాద్ అభివృద్ధిని ఇతర ప్రాంతాలకు విస్తరించాలని మేం భావిస్తున్నాం. రాష్ట్రానికి నిధులు రాకూడదని భారాస చూస్తోంది. రాష్ట్రాభివృద్ధి, కేంద్ర నిధులపై చర్చకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సిద్ధం కావాలి. చర్చకు నేను, భట్టి విక్రమార్క రావడానికి సిద్ధంగా ఉన్నాం. అధిక నిధులు ఇచ్చినట్లు నిరూపిస్తే కిషన్‌రెడ్డికి సన్మానం చేస్తాం అని అన్నారు. భారాస హయాంలో పదేళ్లలో ప్రాజెక్టులు కట్టిఉంటే.. ఇప్పుడు ఏపీతో సమస్య వచ్చేది కాదు. మందకృష్ణ మాదిగ అంటే నాకు గౌరవం ఉంది. పోటీ పరీక్షల ఫలితాలకు.. రిజర్వేషన్లకు ఎలాంటి సంబంధం లేదు. మందకృష్ణ భాజపా నేతలా మాట్లాడితే ఎలా? గతంలో ఎప్పుడో వచ్చిన నోటిఫికేషన్లకు ఎస్సీ వర్గకరణ అంశం వర్తించదు. ఏదైనా చేయాలని చూస్తే న్యాయపరమైన చిక్కులు వస్తాయి. పార్టీ మారిన ఎమ్మెల్యేలు ఏం మాట్లాడుతున్నారో నాకు తెలియదు. కేటీఆర్, కిషన్‌రెడ్డి కలిసి తిరుగుతున్నారని నేను చెబుతున్నా' అని సీఎం



పేర్కొన్నారు. అఖిల పక్ష సమావేశానికి పిలిస్తే కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సికింద్రాబాద్‌లో ఉండి కూడా రాలేదని.. కేసీఆర్ బాధపడుతారని కేంద్రమంత్రి సహకరించడం లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సబర్మతి, యమునా, గంగా ప్రక్షాళనకు నిధులు ఇస్తున్న కేంద్రం మూసీకి ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. కుల గణన ప్రభావమే అన్ని పార్టీలు బీసీలకు టికెట్లు ఇచ్చాయన్నారు. హరీష్ రావు మోసం వల్లే గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో ఓడిపోయామని విమర్శించారు.'నేను రాష్ట్ర ముఖ్యమంత్రిని. కేసీఆర్‌ను ఓడించింది నేను. కేసీఆర్‌ను గుండుసున్నా చేసింది నేను. కేసీఆర్‌ను బండకేసి కొట్టింది నేను. అడ్డగోలుగా మాట్లాడడంలో కేసీఆర్‌కు మించినవాళ్ళు ఎవరున్నారు.కేటీఆర్ స్థాయి ఏంటి. కేసీఆర్‌కు బలుపు తప్ప ఏముంది. తండ్రీ కొడుకులకు బలుపు తప్పా ఏముంది.అసెంబ్లీలో అధికారపక్షం కంటే ప్రతిపక్షానికి ఎక్కువ సమయం ఇస్తున్నాం' అని ముఖ్యమంత్రి అన్నారు. ప్రతిపక్షం లేని రాజకీయాలు చేయాలని తాము అనుకోవడం లేదన్నారు. వాళ్ళు మూసేసిన ధర్నా చౌక్ మేం తెరిచామన్నారు. విమర్శలు చేస్తే పరిశీలించుకుంటామని.. సలహాలు ఇస్తే తప్పకుండా స్వీకరిస్తామని వెల్లడించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వీలైనంత త్వరగా పూర్తి చేస్తామన్నారు. జీతభత్యాలు తీసుకొని పని చేయని వ్యక్తి కేసీఆర్ అని అన్నారు. పార్టీ నిర్ణయాలు ప్రెసిడెంట్ తీసుకుంటారని.. అభ్యర్థుల ఎంపిక విషయంలో పూర్తి స్వేచ్ఛ పార్టీ అధ్యక్షుడికి ఉంటుందని తెలిపారు. పదేండ్లలో అప్పులు, తప్పులు తప్పా కేసీఆర్ ఏం చేయలేదన్నారు. అప్పుల విషయంలో కేసీఆర్ తప్పుడు లెక్కలు చూపెట్టారని దుయ్యబట్టారు.కేసీఆర్ చేసిన అప్పులు, తప్పులు కాగ్ రిపోర్ట్ అసెంబ్లీలో బయట పెడుతామన్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు దుర్మార్గులని మండిపడ్డారు. తెలంగాణలో శవాలు లేస్తున్నాయని తెలియగానే తీన్మార్ డాన్సులు చేస్తున్నారని.. పంటలు ఎండితే ప్రతిపక్షాలు సంతోష పడుతున్నాయని విమర్శించారు. ప్రజలు ఇబ్బందులు పడితే బాధపడాలని.. ఇంత దుర్మార్గులు ప్రపంచంలో ఎవరైనా ఉంటారా అని అన్నారు. రోజమ్మ పెట్టిన రొయ్యల పులుసు తిన్నది ఎవరని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రాజెక్టులు పూర్తి చేస్తే ఈ తలనొప్పులు ఉండకపోయేదన్నారు. ప్రగతి భవన్‌కు పిలిచి పంచభక్ష పరమాన్నాలు పెట్టింది ఎవరన్నారు. కరువు వస్తే ఇంత పంట పండుతుందా అని అన్నారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక చర్యలు

◆ జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మార్చి 10 (ప్రజా జ్యోతి) :** ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు అందించిన దరఖాస్తుల పరిష్కారంపై అధికారుల సమన్వయంతో ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్ రావు, హరికృష్ణలతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. లక్షెట్టిపేట మండల కేంద్రానికి చెందిన అంబటి పద్మ తన భర్త పక్షవాతంతో బాధపడుతున్నాడని, తనకు ఇద్దరు పిల్లలు ఉన్నారని, తాను గతంలో మహిళా సంఘాల రాష్ట్ర స్థాయి శిక్షకురాలిగా, రైతు సంఘాల శిక్షకురాలిగా, ఎన్నికల సర్వేలో సైతం పని చేశానని, తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కాసిపేట మండలం ముత్యంపల్లి గ్రామానికి చెందిన బార్ల కాంతమ్మ తాను ధరణి పోర్టల్లో చేసుకున్న దరఖాస్తును పరిష్కరించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. భీమిని మండలం కేస్లాపూర్ గ్రామానికి చెందిన పోతురాజుల పోచయ్య తనకు అక్కలపల్లి గ్రామ శివారులో పట్టా భూమి ఉందని, ధరణి వచ్చిన తరువాత లావుని పట్టాగా చూపుతుందని సవరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. దండేపల్లి మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన లింగం రేవతి తాను అంగన్వాడీ టీచర్ గా పని చేసి పదవీ విరమణ పొందానని, ఈ క్రమంలో తనకు రావలసిన రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఆసరా ఫించన్ ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జన్నారం మండల కేంద్రానికి చెందిన సంబారి అంజయ్య తనకు గల పట్టా భూమి నిషేధిత జాబితాలో చూపుతుందని, తొలగించి తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి మండలం బూదకుర్ద్ గ్రామానికి చెందిన బియ్యాల నిరోష తమ కుటుంబం గత 40 సంవత్సరాలుగా గ్రామ శివారులోని భూమిని సాగు చేసుకుంటూ జీవిస్తున్నామని, ఇట్టి భూమికి తమకు అసైన్మెంట్ పట్టా మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించే దిశగా సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.

## మున్నాళ్ళ ముచ్చటేనా..

◆ మూడు నెలలకే పగుళ్ళు తేలిన సీసీ రోడ్డు

◆ నిమ్మకు నీరెత్తనట్లు మున్సిపల్ అధికారుల తీరు



**ప్రజాజ్యోతి మార్చి 10(చెన్నూరు) :** చెన్నూరు మున్సిపల్ పరిధిలోని నాల్గవ వార్డులో మూడు నెలల క్రితం వేసిన సీసీ రోడ్డు పగుళ్ళు తేలగా స్థానికులు కాంట్రాక్టర్ పనితనంపై తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. గత అరవై ఏళ్లుగా రోడ్డు వసతికి నోచుకోని దళిత వాడల్లో నేడు రోడ్డు నిర్మాణం చేపట్టగా నాణ్యతా లోపం కారణంగా తమకు మూడునాళ్ల ముచ్చటగానే కానుందని, ప్రజాధనంతో నిర్మించిన రోడ్డు అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగానే లక్షలాది రూపాయల ప్రజాధనం వృధా అయి పనుల్లో నాణ్యతా లోపం కారణంగానే ఇలా మూడు నెలలకే పగుళ్ళు తేలిందని, అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పట్టేలా కానొస్తున్న ఈ సంఘటనకు అధికారులే పూర్తి భాధ్యత వహించాలని, రోడ్డు నిర్మాణ సమయంలో భాధ్యతలు మరిచి కాంట్రాక్టర్ కు అనుకూలంగా వ్యవహరించిన సంబంధిత అధికారులపై అట్టి కాంట్రాక్టర్ పై ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## జనహిత అన్నపూర్ణ 318వ సారి అన్నదాన కార్యక్రమం

• పెద్దల జ్ఞాపకార్థం అన్నదానం




**బెల్లంపల్లి, మార్చి 10(ప్రజాజ్యోతి) :** జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం 318 వ సారి బెల్లంపల్లి పట్టణం కాంట చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని ఆకలి తో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని దాతల సహకారంతో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం ఉగాది సందర్భంగా ఏప్రిల్ 13 వ తేదీ 2021 న ప్రారంబించడం జరిగిందని దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని 318 వ సారి దాతల కోరిక మేరకు దాత సాన తిరుపతి, ముదం నారాయణ , తనుగుల లక్ష్మి-సమ్మయ్య దంపతులు,సుంకరి పెద్ద శంకర్ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు యాచకులకి, నిరుపేదలు, కూలీలు, చిరువ్యాపారులు, బాటసారులకి ఒక పూట ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమం లో సుమారు 180 మందికి అన్నదానం చేయడం జరిగిందని ఈ జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం విజయవంతం కొరకు మరింత మంది దాతలు ముందుకు రావాలని అలాగే సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కాంపెల్లి విజయ్ కుమార్, గౌరవ సలహాదారులు పూదరి నగేష్ గౌడ్, సింగతి తిరుమల్ కార్యవర్గ సభ్యులు సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి





**మామడ మార్ 10 (ప్రజా జ్యోతి) :** మామడ మండలం పొన్కల్ గ్రామంలో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ రాజ గోపురం, సుదర్శన చక్ర ప్రతిష్టాపన సందర్భంగా ఆలయంను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు.
ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, నాయకులు సత్యనారాయణ గౌడ్, మండల అధ్యక్షులు రంజిత్, నాయకులు బాపురెడ్డి, గోవర్ధన్ రెడ్డి, సత్యం చంద్రకాంత్, రాజు, రాజేశ్వర్,నరేష్, గంగారెడ్డి, తిరుపతి రావు, వేంకటేశ్వర రావు తో పాటు ఆలయ కమిటీ చైర్మన్ ఇప్ప రవీందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.




## చదువుకునే విద్యార్థులకు విద్య నేర్పాలి కానీ ఉసిగోల్పకూడదు



**బజార్ హత్నూర్ ఆదర్శ బడిలో ఉపాధ్యాయులతో మాట్లాడిన సీఐ,**

**బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి మార్చ్ 10 :** బజార్ హత్నూర్ మండల కేంద్రంలో ఆదర్శ పాఠశాలలో చదుకొనే విద్యార్థులని చదువు కొనే వైపు మల్లించాలి కానీ మరో వైపు మల్లించేందుకు ఉసిగొల్ప కూడదని అది ఛట్టరీత్యా నేరం అవుతుందని బోథ్ సీ ఐ వెంకటేశ్వర్లు అన్నారు. పిల్లలను తప్పుడు దారిలో నడుపే ఉపాధ్యాయులు ఇలా చేయ కుండా ఉండాలి. సొంత సమస్య కు విద్యార్థుల ను బలి చేయకూడదు అని అన్నారు. సోమవారం రోజు ఆదర్శ బడిలో ఉపాధ్యాయులు నిఖత్, ప్రేమ్ కుమార్ తదితర ఉపాధ్యాయులతో మాట్లాడారు. విద్యార్థులు పరీక్షలు రాస్తున్నందున వారికి ఆటంకం కల్గించ కుండా ఉపాధ్యాయులతో చెప్పి, పిల్లలకు సాయంత్రం సమావేశం సమయంలో అవగాహన కల్పించాలని తెలిపారు. లేని యెడల మీరు పిల్లలను తప్పు దారికి సమర్తినట్లు అవుతుందని తెలిపారు. సమస్య ఉంటే ఉపాధ్యాయులు సొంతముగా ఎదుర్కొనాలని పిల్లలకు ఏమాత్రం అవకాశం ఇవ్వకూడదని బోథ్ సీఐ అన్నారు. ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండల కేంద్రం లోని ఆదర్శ బడికి సంబందించి ఆ పాఠశాలలో పనిచేస్తున్నగెస్ట్ ఉపాధ్యాయులు పిక్నిక్ కోసం విద్యార్థులని హైదరాబాద్లో గల వండర్లా కి తీసుకుని వెళ్లి వస్తుమధ్యలో దిగిన ఫొటోలు వైరల్ కాగా అది ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ దృష్టికి వెళ్లి బోధకులను విధులనుంచితొలగించారు. జిల్లా విద్యాధి కారి ప్రణీత ఉత్తర్వులు జారీ చేయడం జరిగిపోయింది. ఇది ఇలా ఉండగాసోమవారంరోజు ఆదర్శ బడికి వస్తున్న విద్యా ర్థులు పాఠశాలకి వెళ్ల కుండా రోడ్డు మీద గుమి గుడారు. ఈ నేపథ్యంలో ఈ విషయం తెల్సుకున్న బజార్ హత్నూర్ పోలీస్ అధికారులు పిల్లలను అక్కడి నుంచి పాఠశాలకు పంపించారు. అనంతరం బోథ్ సీ ఐ సమాచారం అందించగా ఆయన ఇక్కడకి వచ్చి పరిస్థితి తెల్సుకొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన అంబర్ కిషోర్ ఝా





**మంచిర్యాల జిల్లా ప్రతినిధి,మార్చి 10 (ప్రజా జ్యోతి) :** రామగుండం పోలీస్ కమిషనరేట్ నూతన కమిషనర్గా అంబర్ కిషోర్ ఝా బాధ్యతలు స్వీకరించారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు రామగుండం పోలీస్ కమిషనరేట్ కమీషనర్గా బాధ్యతలు చేపట్టిన అంబర్ కిషోర్ ఝా పోలీస్ కమీషనరేట్ చేరుకొని సాయుధ పోలీసుల వందనం స్వీకరించారు. అనంతరం పోలీస్ కమిషనరేట్ కార్యాలయమునకు చేరుకున్న నూతన పోలీస్ కమిషనర్ గత పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ నుండి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్, పెద్దపల్లి డీసీపీ కర్ణాకర్, పోలీస్ కమిషనరేట్ కు చెందిన ఇతర పోలీస్ అధికారులు నూతన పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝాను మర్యాదపూర్వకంగా కలుసుకోని పుష్పాగుచ్చాలను అందజేసి అభినందనలు తెలియజేసారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం 24 గంటల పాటు పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. సత్ప్రవర్తన, మంచి నడవడిక కలిగిన వారికీ, ప్రజలకు ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేయడంతోపాటు చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తాము. నూతన టెక్నాలజీని నేరాల నియంత్రణకు కృషి చేస్తాము. ల్యాండ్ మాఫియా, డ్రగ్స్, గంజాయి రవాణా పట్ల ఉక్కు పాదం మోపుతాం. కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్ల ప్రజల సహకారంతో ముందుకెళ్తాము. పోలీస్ స్టేషన్లకు వచ్చే ప్రజల సమస్యలను త్వరిత గతిన పరిష్కరిస్తూ, చట్ట పరిదిలో కామన్ మాన్కు న్యాయం జరిగేలా చూస్తామని, ఏవైన ఇబ్బందులు ఎదురైతే నేరుగా అందుబాటులో వున్న డీసీపీలతో పాటు తనను కూడా నేరుగా కలువ వచ్చని వారికీ అండగా పనిచేస్తాం అని అన్నారు. నూతన పోలీస్ కమిషనర్ నీ మర్యాదపూర్వకంగా కలసిన వారిలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్, పెద్దపల్లి డీసీపీ కరుణకార్, పెద్దపల్లి, మంచిర్యాల జోన్ల ఎసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఏఆర్ఏసీపీలు, ఆర్.ఐలు ఇతర విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## రాష్ట్ర బడ్జెట్లో యువజన రంగానికి ప్రత్యేక నిధులు కేటాయించాలి

• యూత్ డిక్లరేషన్ అమలు చేయాలి • నిరుద్యోగ భృతి 3 వేల రూపాయలు యువతకు ఇవ్వాలి

• కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాకి క్రీడా మైదానాలు గ్రంథలయాలు కోచింగ్ సెంటర్లకు ప్రత్యేక నిధులు కేటాయించాలి

• రాష్ట్ర అసెంబ్లీ సమావేశంలో నిరుద్యోగ సమస్యలపై చర్చించాలని ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసన సభ్యురాలు కోవ లక్ష్మికి డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతిపత్రం



**కొమరం భీం జిల్లా ప్రతినిధి మార్చ్ 10 ప్రజా జ్యోతి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 12 తేదీ నుండి అసెంబ్లీ సమావేశాలు 2025 26 వార్షిక బడ్జెట్లో యువజన రంగానికి అధిక నిధులు కేటాయించాలని నియోజకవర్గ ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు అందించాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసన సభ్యురాలు కోవ లక్ష్మి కి డివైఎఫ్ఐ కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తిక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 12వ తేదీన అసెంబ్లీ సమావేశాలలో ప్రవేశపెట్టబోయే 2025 26 వార్షిక బడ్జెట్లో యువజన రంగానికి అధిక నిధులు కేటాయించాలని యూత్ డిక్లరేషన్ అమలు చేయాలని నిరుద్యోగ భృతి యువతకు 3000 రూపాయలు అమలు చేయాలని సంవత్సర జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని అదేవిధంగా క్రీడ మైదానాలు గ్రంథాలయాల అభివృద్ధి కొరకు ప్రత్యేక నిధులు కేటాయించాలని జిల్లా స్పోర్ట్స్ అధికారిని నియమించాలని మరియు జిల్లాలో కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలని యువజన రంగంలో అధిక నిధులను కేటాయించే విధంగా అసెంబ్లీలో తన గలాన్ని వినిపించాలని అసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యుర్యాలైన కోవలక్ష్మి కి వినతి పత్రం అందించి అసెంబ్లీలో చర్చించాలని జిల్లా యువత కోసం అసెంబ్లీలో పోరాడి నిధులు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గెడం టికానంద్ డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షురాలు చాపిడి శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న పోలీస్ కమిషనర్కి ఘన వీడ్కోలు





**మంచిర్యాల జిల్లా ప్రతినిధి,మార్చి 10 (ప్రజా జ్యోతి) :** పోలీస్ కమీషనరేట్ హెడ్ క్వార్టర్స్ లో సాధారణ బదిలీల్లో భాగంగా బదిలీ పై వెళ్తున్న పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ కి పోలీసుల గౌరవ వందనాలు సమర్పించి, గజమాలలతో సత్కరించి వాహనంలో కమిషనర్ నీ హెడ్ క్వార్టర్స్ గేట్ వరకు కమీషనరేట్ పోలీసు అధికారులందరూ సిబ్బంది వాహనం కు ఏర్పాటు చేసిన తాడును లాగి సాదరంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా బదిలీ పై వెళ్తున్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ రామగుండం పోలీస్ కమీషనరేట్ లో పని చేసిన సమయం, చేసిన కార్యక్రమాలు మరువలేనివని ఎంతో తృప్తి నీ ఇచ్చాయని తెలియజేశారు. 13 నెలలపాటు చేసిన సమయంలో సహకరించిన పోలీసు అధికారులు, సిబ్బందికి, సీపీఓ సిబ్బందికి ప్రతి ఒక్కరికి సీపీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. శాంతి భద్రతల పరిరక్షణలో నిరంతరం కష్టపడుతూ అందరి సమన్వయము తో పార్లమెంటు ఎన్నికలను, వివి ఐపీల కార్యక్రమాలు, పోటీ పరీక్షలు, పండుగలను ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలను చోటు చేసుకోకుండా పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. రామగుండం పోలీస్ కమీషనరేట్లో పని చేయడం సంతృప్తినిచ్చిందన్నారు. ఇక్కడి ఆఫీసర్లు, సిబ్బంది సమన్వయం, ఒక టీమ్ లాగా అందరూ కలిసి కట్టుగా పని చేయడం బాగుందన్నారు.

## సావిత్రిబాయి పూలే 128వ వర్ధంతి





**కొమరంభీం జిల్లా ప్రతినిధి మార్చ్ 10 ప్రజాజ్యోతి :** కొమురంభీం జిల్లా కేంద్రం లోని వాంకిడి మండలం ఖిరిడి గ్రామంలో మాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే సతీ మణి ధర్మపత్ని ఉపాధ్యాయ వృత్తిని స్వీకరించిన తొలి భారతీయ మహిళా సావిత్రిబాయి పూలే 128వ వర్ధంతి కార్యక్రమంలో సావిత్రిబాయి పూల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన మాలి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సండే వాసు మరియు మాజీ వైస్ ఎంపీపీ సండే రాజ్ కుమార్ గ్రామ అధ్యక్షులు సండే హనుమంతు సందర్భంగా మాట్లాడుతూ సావిత్రిబాయి పూలేని స్మరించుకుంటూ మహానీయుల మార్గంలో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ కొట్రంగి సాగర్ గ్రామ పటేల్ గుర్నూలే మెంగజీ మొహోల్లే ఒమాజీ నాగోష మారుతి అదే వసంతరావు నాగోసే సాంబు అదే రామచందర్ సామాజిక సేవా సంస్థ అధ్యక్షులు సండే శ్యామ్ రావు చందు దిలీప్ లలిత్ శ్రీకాంత్ అన్నారావు తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అఖిల భారతీయ మాలి మహా సంఘం జిల్లా కార్యాలయ ప్రారంభోత్సవం



**కొమరం భీం జిల్లా ప్రతినిధి మార్చ్ 10 ప్రజా జ్యోతి :** కొమరం భీం జిల్లా కేంద్రంలో అఖిల భారతీయ మాలీ మహా సంఘం జిల్లా కార్యాలయాన్ని సంఘాల నాయకులతో కలిసి ప్రారంభించిన సంఘం నాయకులు సందర్భంగా మాట్లాడుతూ మహాత్ముల మహానీయుల ఆశయాల కనుగుణంగా ఉండాలని తెలిపారు కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు మాలి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయానికి రూ.1,01,116 లక్షల విరాళం అందించిన గౌరవ శ్రీదేవి శ్రీహరి రావు దంపతులు

**మామడ మార్చ్ 10 (ప్రజా జ్యోతి) :** మామడ మండలం పొన్కల్ గ్రామంలోని శ్రీ మహాలక్ష్మి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీ సుదర్శన చక్ర సహిత రాజగోపుర కలశ ప్రతిష్టాపన వేడుకలకు డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు గారు సోమవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి రూ. 1,01,116 లక్షలు విరాళం అందించారు. స్వామి వారి కృపతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు భుజంగా శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ లింగన్న, ఏనుగు లింగారెడ్డి, సామ వికాస్ రెడ్డి, బాపయ్య, ప్రతాప్ రెడ్డి, ఏనుగు లింగ రెడ్డి సల్కం శేఖర్, రెడ్డి నర్సారెడ్డి, ఉమేష్ రెడ్డి, మాజీ సర్పంచ్ బూమేష్, కర్ణాకర్ రెడ్డి, కిరణ్, కట్కం సుదర్శన్, డీలర్ మౌలానా, సైకె సదానంద్, తదితరులు ఉన్నారు.

## బిసి ఉద్యమంలో మహిళలు భాగస్వాములు కావాలి

• ఆకుతోట పద్మాదేవి




**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మార్చి 10 (ప్రజా జ్యోతి) :** బిసి సమాజ్ మహిళ కమిటీ ఆధ్వర్యంలో జ్యోతి సావిత్రిబాయి పూలే 128 వ వర్ధంతి సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీసీ సమాజ్ మహిళా విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుతోట పద్మాదేవి మాట్లాడుతూ క్రాంతి జ్యోతి సావిత్రిబాయి పూలే స్పూర్తితోనే మహిళ సాధికారత సాధిద్దామని అన్నారు. సావిత్రిబాయి పూలే భారతీయ సంఘ సంస్కర్త భారతదేశంలో మొట్టమొదటి ఉపాధ్యాయిని, రచయిత్రి ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన జ్యోతి రావు పూలే భార్య. కులమతా భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె తన భర్తతో కలిసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటిగా బాలికల పాఠశాలను ప్రారంభించింది. నూతన వ్యవస్థ కోసం ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి సమిష్టిగా పోరాటం చేశారు అని తెలిపారు. ఆధునిక భారత దేశంలో ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన తొలితరం మహిళ, ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళా బిల్లులో ఓబీసీ మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని పద్మ దేవి ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సమాజ్ మహిళా విభాగం సీనియర్ నాయకురాలు ఈనవంక నాగలక్ష్మి, బూర్ల జ్యోతి. పొడేటి సంగీత. శ్రీరామోజు సాంబలక్ష్మి, రాపాక సారిక, కుమ్మరి రజిని, బొంపల్లి సునీత, సముద్రాల కవిత, చొప్పరి కవిత, శ్రీదేవి, రోడ్డ స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.


## సావిత్రీబాయి పూలేకు ఘన నివాళి

• బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో కార్యక్రమం

• ఆ మహనీయురాలి సేవలు మరువలేనివి

• ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్





**బెల్లంపల్లి, మార్చి 10(ప్రజాజ్యోతి) :** భారతదేశ మహిళా విద్యాభివృద్ధికి ఎంతగానో కృషి చేసిన మహనీయురాలు సావిత్రీబాయి పూలే కు సోమవారం బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో ఘనంగా నివాళులు అర్పించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు. సావిత్రీబాయి పూలే వర్ధంతి సందర్భంగా కళాశాలలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి స్మరించుకున్నారు. రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు.

**ఆమె సేవలు మరువలేనివి :** ఆడవాళ్లకు చదువు లేని పరిస్థితుల్లో వారి విద్యాభివృద్ధికి పునాదులు వేసి ఎంతగానో కృషి చేసిన సావిత్రీబాయి పూలే సేవలు మరువలేనివని ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ అన్నారు. ప్రస్తుతం మహిళలకు అందుతున్న విద్యా సేవలను కళాశాలలో చదువుతున్న విద్యార్థినులు వినియోగించుకొని ఉన్నత భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్, వైస్ ప్రిన్సిపల్ మేడ తిరుపతి, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రమాదం నుండి బయటపడిన కూలీలు

- 10 మందికి తీవ్ర గాయాలు 30 మందికి స్వలప గాయాలు
- 40 మందితో ధరూర్ నుండి ధర్మవరంకు బులోరా వాహనం వెళుతుండగా ప్రమాదం
- హాస్పటల్‌లో కూలీలను పరామర్శించిన మాజీ జడ్పీ చెర్మెన్ సరిత తిరుపతయ్య




**గద్వాల (ప్రజా జ్యోతి) మర్చి 10:**జోగులాంబ గద్వాల జిల్లా ధరూరు మండలం పాతపాలెం, జాంపల్లి గ్రామాల నుండి కూలీలతో ధర్మవరానికి బులోరాతో వెళుతుండగా గద్వాల పట్టణంలోని జమ్మిచెడు గ్రామ సమీపంలో 40 మంది కూలీలతో వెళ్తున్న బులోరా వాహనంను టాక్టర్ ఢీకొనగా,బొలెరో వాహనంలో ఉన్న 10 మందికి తీవ్ర గాయాలు కాగా మిగతా 30 మందికి స్వల్ప గాయాలు అయ్యాయి చికిత్స నిమిత్తం గద్వాల ఏరియా ఆసుపత్రికి తరలింపు. 40 మంది ప్రమాదం నుండి బయటపడడంతో ఊపిరి పీల్చుకున్న ప్రజలు. ఇటీ విషయం తెలుసుకున్న మాజీ జడ్పీ చైర్మన్ సరిత తిరుపతయ్య.

# ప్రజావాణి అర్జీలను వేగంగా పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి టౌన్, మార్చి 10 (ప్రజా జ్యోతి):** ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులు, అర్జీలను వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యం తో కలిసి హాజరై ప్రజల నుంచి అర్జీలు, వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో 51 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు, అర్జీలను పరిశీలించి, సత్వర పరిష్కారం చూపేలా సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, వెంటనే పరిష్కరించేలా తగు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సీఎం, జిల్లా మంత్రి ప్రజావాణి నుంచి వచ్చిన, పెండింగ్ లో ఉన్న అర్జీలను సైతం వారంలో పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగంలో నూతన మార్పులు ఎంతో అవసరం

- ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి






**నాగర్ కర్నూల్, మార్చ్ 10 ప్రజా జ్యోతి** వ్యవసాయ రంగంలో నూతన మార్పులు రైతులకు ఎంతో ఉపయోగపడతాయని ఎమ్మెల్యే డాక్టర్. కూచుకుళ్ళ రాజేశ్ రెడ్డి అన్నారు. పాలెం వ్యవసాయ పరిశోధన కేంద్రంలో సోమవారం నిర్వహించిన కిసాన్ మేళాను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆధునిక వ్యవసాయ అవగాహన నమూనా ప్రదర్శనతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని,యాసంగి వేరుశనగ,వరి మరియు మొక్కజొన్న పంటలపై అవగాహన కార్యక్రమాలు వ్యవసాయ అంశాలపై నమూనాల ప్రదర్శనలు మరియు ఆధునిక వ్యవసాయ యంత్రాల డెమో ఏర్పాట్లు అభినందనీయమని అన్నారు. అధిక సాంద్రత పత్తి సాగుపై రైతులు శాస్త్రవేత్తలతో వివరణాత్మకచర్చ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. రైతులు అవగాహన కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని ఇలాంటి కిసాన్ మేళా కార్యక్రమాలు రైతులకు అధిక సాంకేతిక పరిచయం కల్పించి వ్యవసాయ రంగంలో నూతన మార్పులు తీసుకురావడం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అనంతరం కృషి విజ్ఞాన కేంద్రం కో-ఆర్డినేటర్ డాక్టర్. ప్రభాకర్ రెడ్డి మరియు ఇతర శాస్త్రవేత్తలు,పలు రకాల విత్తన కంపెనీల ప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొని రైతులకు మార్గనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు,రైతులు, అధికారులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే ఆశయాలను కొనసాగిద్దాం



**నాగర్ కర్నూల్, మార్చ్ 10 ప్రజా జ్యోతి** సావిత్రిబాయి పూలే ఆశయాలను కొనసాగిద్దామని బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ఉపాధ్యక్షుడు గోపి పిలుపునిచ్చారు. సోమవారం కామ్రేడ్ లక్ష్మణచారి భవన్లో బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 128వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ఉపాధ్యక్షుడు పిలవాయి గోపి మాట్లాడుతూ నాడు సావిత్రిబాయి పూలే చేసిన సేవలు మరువలేనివని,సావిత్రిబాయి పూలే మార్గంలో అందరం నడవాలన్నారు. సమాజా నిర్మాణం కోసం సావిత్రిబాయి చేసిన కృషి మరువలేనిదని ఉపాధ్యాయురాలుగా సమాజంలో అంటరానితనం రూపమాపడానికి ఆమె చేసిన కృషి ఎంతో అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలోకొత్త శేఖర్, మారేడు శివశంకర్, చిన్న బాగా శ్రీనివాసులు, కొమ్ము బక్కయ్య,కర్నే కవిత తదితరులు పాల్గొన్నారు.

# మహిళల హక్కులకై పోరాడిన సావిత్రిబాయి పూలే



**అలంపూర్, మార్చి 10(ప్రజా జ్యోతి) :** మహిళల హక్కుల కోసం సావిత్రిబాయి పూలే పోరాటం చేశారని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి. రాజు తెలిపారు. అలంపూర్ ఎంపీడీవో కార్యాలయం ఎదుట సోమవారం సావిత్రిబాయి పూలే వర్ధంతి సభ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రాజు మాట్లాడుతూ... విద్య ద్వారానే మహిళల విముక్తి సాధ్యపడుతుందని, నమ్మిన సిద్ధాంతం కోసం భర్తతో కలిసి 1848 జనవరి 1న మొట్టమొదటి బాలికల పాఠశాలను స్థాపించారని గుర్తు చేశారు. కుల వ్యవస్థకు వ్యతిరేకంగా, శూద్రులు, అంటరాని కులాల, హక్కుల కోసం పోరాటం చేశారని అన్నారు. మహిళల ఆత్మగౌరవం, సమానత్వం, స్వేచ్ఛ స్వాతంత్రం, మహిళ సాధికారత కోసం అహర్నిశలు సావిత్రిబాయి పూలే శ్రమించారని అన్నారు. సామాజిక సమస్యల పరిష్కారం కోసం, మహిళలను చైతన్యం చేయడం కోసం 1852 లో మహిళా సేవా మండల్ అనే మహిళా సంఘాన్ని స్థాపించారని తెలిపారు. మహిళల హక్కులే మానవ హక్కులని నినదించిన గొప్ప సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే అని అన్నారు. 1897 లో మార్చి 10న ప్లేగు వ్యాధి బారిన పడి సావిత్రిబాయి పూలే కనుమూశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి ఆశన్న, కెవిపిఎస్ మండల కార్యదర్శి నాగరాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జయన్న, నరసింహ, బాలరాజు, మద్దిలేటి, గోపాల్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి టౌన్, మార్చి 10 (ప్రజా జ్యోతి):** వేసవి కాలం సమీపిస్తున్న నేపథ్యంలో అధిక ఉష్ణోగ్రతల కారణంగా వడదెబ్బ తగలకుండా ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో డీఎంహెచ్ఓ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఎన్పిసిహెచ్ - హీట్ వేవ్ టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు ఉదయం, సాయంత్రం వేళల్లో పనులు చేసుకోవాలని, అత్యవసర పనులు ఉంటే మాత్రమే మధ్యాహ్నం బయటకు వెళ్లాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు ఎండల తీవ్రతపై అప్రమత్తమై తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బయటకు వెళ్ళినప్పుడు తాగునీరు వెంట తీసుకెళ్లాలని, వీలైనప్పుడల్లా తగినంత నీరు తాగాలని సూచించారు. అదేవిధంగా, అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఓఆర్ఎస్ అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. ఆరు బయట పనిచేసే కార్మికులు ఎండల నుంచి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎండ వేళల్లో బయటికి వెళ్లే సమయంలో కాటన్ దుస్తులు ధరించి, గొడుగు గాని టోపి గానీ పెట్టుకొని వెళ్లాలని సూచించారు. ఎండ దెబ్బ తగిలిన లక్షణాలు కనిపిస్తే వెంటనే చల్లని ప్రదేశానికి వెళ్లి ద్రవపదార్థాలు తాగి వైద్య సహాయం పొందాలని విజ్ఞప్తి చేశారు. చిన్నపిల్లలు, శిశువులు, గర్భిణీ స్త్రీలు ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ ద్వారా రూపొందించిన "వడదెబ్బ నుండి రక్షించుకుందాం " అనే గోడపత్రికను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు, వివిధ జిల్లా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాకు చేరిన 10వ, తరగతి ప్రశ్న పత్రాలు

- పరీక్షా కేంద్రాల పోలీస్ స్టేషన్లకు తరలింపు



**నాగర్ కర్నూల్, (టౌన్) మార్చ్ 10 ప్రజా జ్యోతి** మార్చి 21 నుంచి జరగనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్ష ప్రశ్నాపత్రాలు నాగర్ కర్నూలు జిల్లా కేంద్రం లోని కలెక్టరేట్ స్ట్రాంగ్ రూమ్‌కు చేరాయి. సోమవారం ఉదయం సేట్-2 ప్రశ్న పత్రం స్ట్రాంగ్ రూమ్ నుంచి పోలీస్ బందోబస్తు నడుమ ప్రత్యేక వాహనాల్లో ఆయా పరీక్ష కేంద్రాలలోని పోలీస్ స్టేషన్లకు తరలించారు. సోమవారం ఉదయం సెట్ 2వ,తరగతి ప్రశ్నాపత్రాలను డి ఈ ఓ రమేష్ కుమార్ పర్యవేక్షణలో విద్యాశాఖ అధికారులు జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యలయం నుండి ప్రత్యేక వాహనాల్లో పత్రాలను జిల్లా కేంద్రంలోని 59 పరీక్ష కేంద్రాల పరిధిలో ఉన్న 18 పోలీస్ స్టేషనులకు తరలించినట్లు డిఇవో తెలిపారు. ప్రశ్నాపత్రాల తరలింపు ప్రక్రియను అత్యంత పకడ్ బందీగా నిర్వహించడం జరిగిందని,ఈనెల 12 న సెట్ 1 ప్రశ్నాపత్రాలు జిల్లా కేంద్రానికి రానున్నట్లు డివో తెలిపారు. ఈ ప్రక్రియను పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ రాజశేఖర్ రావు దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారులు శంకరర్ నాయక్, భాస్కర్, భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రఘునందన్ శర్మ, శ్రీనివాస్ రెడ్డి, సాయిచరణ్, పవన్, శ్రీకాంత్ నాయక్, కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# మద్దూర్ పోలీసుల దాడులలో 28 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ పట్టివేత



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మార్చి10:**నారాయణపేట జిల్లా మద్దూరు పోలీస్ స్టేషన్ పరిధిలో అర్ధరాత్రి అక్రమంగా దేవరకద్ర నుండి కర్ణాటక రాష్ట్రానికి బొలెరో వాహనంలో 28 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ తరలిస్తుంటే పెట్రోలింగ్ నిర్వహిస్తున్న మద్దూర్ పోలీసులు బునేడు గ్రామ శివారులో అర్ధరాత్రి బొలెరో వాహనాన్ని పట్టుకొని విచారించి పోలీస్ స్టేషన్ కు తరలించి డిటి ఆనంద్ గారి పంచనామా అనంతరం పిడిఎస్ రైస్ ఓనర్ దుబ్బ శ్రీనివాసులు మరియు డ్రైవర్ పరుశురాంపై కేసు నమోదు చేయడం జరిగిందని మద్దూర్ ఎస్ఐ విజయ్ కుమార్ తెలిపారు. మద్దూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా అక్రమంగా పిడిఎఫ్ రైస్ ని నిల్వ ఉంచిన, రవాణా చేసిన,ఇతరులకు అమ్మిన అట్టి వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# నూతన విఆర్ఎం ఎలక్ట్రికల్ వెహికల్ షోరూం ప్రారంభం




**గద్వాల మార్చి 10(ప్రజాజ్యోతి ప్రతినిధి):** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోమనసా ఎలక్ట్రికల్ వెహికల్ కంపెనీ మల్దకల్ మండలం కేంద్రంలో బండారీ ఎస్ రాజు విఆర్ఎం ఎలక్ట్రికల్ వెహికిల్ షోరూం ని ప్రారంభించిన మల్దకల్ మండలం సబ్ ఇన్స్పెక్టర్ నందికర్ మాట్లాడుతూ,ఈవి మోటార్స్ వాడటం వలన కాలుష్యాన్ని నియంత్రించొచ్చు అదే విదంగా పర్యావరణాన్ని కాపాడవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమం లో ప్రభాకర్, జయనందం, మాజీ సర్పంచ్ నరేంద్ర, నూతన గంటి రవికుమార్, యోనా ప్రకాష్, ఆశీర్వాదం, అవినాష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 15 ఫిర్యాదులు

- ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి
- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మార్చి10:**ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులకు సూచించారు. ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 15 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్లు కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో లోకల్ బాడి అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్,అదనపు కలెక్టర్ రెవిన్యూ బెంషాలం ట్రైనీ కలెక్టర్ గరిమ నరుల ఆర్. డి. ఓ.రాంచందర్ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణికి 38 ఫిర్యాదులు




**గద్వాల మార్చి 10(ప్రజా జ్యోతి ప్రతినిధి):**ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులకు సూచించారు. కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి(38)ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను పరిష్కరించాలని విన్నవిస్తూ అర్జీలను జిల్లా కలెక్టర్ కు సమర్పించారు. వచ్చిన అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ,సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ,నర్సింగ రావు,ఆర్డీఓ శ్రీనివాస రావు,వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి వినతులను త్వరగా పరిష్కరించాలి

- అదనపు కలెక్టర్ అమరేందర్




**నాగర్ కర్నూల్,(టౌన్) మార్చ్ 10 ప్రజా జ్యోతి** ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి వారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి 30 వినతులు వచ్చాయని అధికారులు తెలిపారు. ప్రజావాణి అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ అమరేదర్ అధికారులతో మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన వినతులను క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులు కృషి చేయాలని అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి




**నాగర్ కర్నూల్, మార్చ్ 10 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ నియోజకవర్గం తిమ్మాజీపేట మండలం అప్పాజీపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ ప్రారంభోత్సవం మరియు విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమంలో నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి మొక్కులు చెల్లించుకుని గ్రామప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని పాడి పంటలు పుష్కలంగా ఉండాలని వేడుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మించే సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమలో మండల కాంగ్రెస్ నాయకులు,బ్లాక్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో రైతు పొలం బాట

భీమదేవరపల్లి, మార్చ్ 10(ప్రజాజ్యోతి):
ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ హనుమకొండ రూరల్ డివిజన్ పరిధిలోని భీమదేవరపల్లి సెక్షన్ , డివిజన్ పరిధిలో గల కొత్తపల్లి గ్రామ శివారు గోపాలపూర్ క్రాస్ వద్ద కొత్తపల్లికి చెందిన రైతు పొలంలో విద్యుత్ స్తంభాలు వంగిపోయి విద్యుత్




తీగలు రైతుల పొలంలో మనుషులకు తగిలే విధంగా ఉండటంతో రైతు పొలం బాటలో భాగంగా విద్యుత్ స్తంభాలను సరిచేసి కరెంటు తీగలను సరి చేశారు. అంతేకాకుండా రాత్రిపూట ట్రాన్స్ఫారం వద్ద ఎవరైనా రైతుకు విద్యుత్ అపాయం కలుగకుండా ఉండే విధంగా ట్రాన్స్ఫార్మర్లు సరి చేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ లక్ష్మణ్ నాయక్, లైన్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్ నాయక్, లైన్మెన్లు విజయ్ కుమార్ ,బాలరాజు, ఏ ఎల్ ఎం లు మల్లేష్, శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, ప్రకాష్, అనిల్, కట్టర్ శ్రీనివాస్, రైతులు సట్ల భాస్కర్, శంకర్ ,అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

శాయంపేట మార్చి10 ప్రజా జ్యోతి :
మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన ముదిరాజ్ కులస్తుడైన కావటి రమేష్ ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందాడు, సోమవారం ముదిరాజ్ కులస్తులు



మృతుడి ఇంటి వద్దకు వెళ్లి గెల్లే పెద్దమనిషి బోయిని కుమార్ స్వామి ఆధ్వర్యంలో మృతుడి కుటుంబ సభ్యులకు 8000 రూపాయల ఆర్థిక సహాయం అందించి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సారంగపాణి, ప్రసాద్,సాంబయ్య, సదయ్య, వెంకటేష్, కిషోర్, సతీష్, కిరణ్, రాజ్ కుమార్, రఘు, తిరుపతి, రాజు తదితరులు ఉన్నారు.

## తల్లిని హత్య చేసిన కుమారుడుని అరెస్ట్..

ఎల్కతుర్తి మార్చి 10 (ప్రజా జ్యోతి)
భూతగాదాల విషయంలో తల్లిని హత్య చేసిన కుమారుడిని ఎల్కతుర్తి పోలీసులు సోమవారం రోజున అరెస్ట్ చేశారు. హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం వీర నారాయణపూర్ గ్రామంలో గత శుక్రవారం రాత్రి కన్న కొడుకే దారుణంగా గొడ్డలి తో నరికి చంపాడు. మృతురాలి చిన్న కొడుకు విజయ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు




చేసి నిందుతుండైన అజయ్ కోతులనడుమ గ్రామం వద్ద పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులకు ఎదురుపడడంతో అదుపులోకి తీసుకున్నారు.నేడు కోర్టులో హాజరు పరుస్తామని సిఐ పులి రమేష్ మీడియా సమావేశంలో తెలిపారు. ఎవరైనా భూతగాదాల విషయంలో కోర్టు ద్వారా పరిష్కరించుకోవాలని,గ్రామ పెద్దల సమక్షంలో సమస్యను పరిష్కరించుకోవాలి కానీ చట్టాన్ని అతిక్రమించి క్రిమినల్స్ గా మారవద్దని సిఐ కోరారు. ఈ కార్యక్రమంలో సిఐ పులి రమేష్,ఎస్ఐ ఏ. ప్రవీణ్ కుమార్,హెడ్ కానిస్టేబుల్ మల్లేషం,కానిస్టేబుల్స్ నిరంజన్,గణేష్, భక్కయ్య,రాజయ్య, హోమ్ గార్డ్ వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి పనులు నత్తనడక

### ఇబ్బంది పడుతున్న ప్రజలు

భీమదేవరపల్లి మార్చ్ 10 ప్రజా జ్యోతి
మండలంలోని ముల్కనూరులో జాతీయ రహదారి పనులు నత్త నడకన నడుస్తున్నాయి. గుత్తదారులు ,అధికారులు చోద్యం చూస్తున్నారు. సోమవారం బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మండల సురేందర్ ,నాయకులు మాట్లాడుతూ కాంట్రాక్టర్ నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేద నీ,. ప్రజా పాలన అని చెప్తున్నారు. కానీ ప్రజా పాలనలో ప్రజల సమస్యల పట్ల పాలకులకు పట్టింపు లేదన్నారు. గత రెండు నెలలకు మునుపు జాతీయ రహదారి పనుల నిమిత్తం రోడ్డు విస్తరణలో భాగంగా ఉన్న రోడ్డును తవ్వినారు. డ్రైనేజీల కోసం కందకాలు తీసినారు. రెండు నెలల నుండి దుమ్ము, దులిలో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. వన్ వే లో ట్రాఫిక్ ప్రయాణం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. అంతేకాకుండా మంచినీటి సౌకర్యార్థం ఉన్న పైపులైన్ల అంతరాయం వల్ల ప్రజలు తాగునీరు అందక ఇబ్బంది పడుతున్నారు. అసలే ఎండాకాలం, పైగా విపరీతమైన దుమ్ము వల్ల దుకాణాదార్లకు ప్రజలకు ఊపిరితిత్తుల సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం ఉన్నది. రోడ్డు ప్రక్కన ఉన్న చాయ్, కూరగాయలు తదితర చిన్న దుకాణాలు రెండు నెలల పాటు ఉపాధి లేక పూట గడవక ఇబ్బంది పడుతున్నారు. ఉన్న దుకాణాల ముందు డ్రైనేజీ కందుకాల వల్ల, దుమ్ము వల్ల వినియోగదారులు రాక షెటర్లు మూసుకొని కిరాయిలు కట్టలేని పరిస్థితి నెలకొన్నది.ఇట్టి విషయం పట్ల మంత్రి వెంటనే స్పందించాలి. నాణ్యత ప్రమాణాల పట్ల పర్యవేక్షణ జరిపి ప్రజలు ఇబ్బంది పడకుండా జాతీయ రహదారి పనులు త్వరితగతిన జరిపించాలని భీమదేవరపల్లి బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు.

# ఎమ్మార్పీస్ ఆధ్వర్యంలో నిరసన దీక్షలు

భీమదేవరపల్లి, మార్చ్ 10(ప్రజాజ్యోతి):
పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మండలం లోని ముల్కనూర్ అంబేద్కర్ కూడలి వద్ద ఎమ్మార్పీఎస్ , ఎంఎస్పి పార్టీ ఆధ్వర్యంలో నిరసన దీక్షలు చేపట్టారు. సోమవారం భీమదేవరపల్లి మండల ముల్కనూర్ అంబేద్కర్ కూడలి వద్ద




ఎమ్మార్పీఎస్ , ఎంఎస్పి సంఘాల ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎస్సీ వర్గీకరణ చట్టం వచ్చేంతవరకు గ్రూప్ 1 గ్రూప్ 2 గ్రూప్ 3 లతోపాటు అన్ని రకాల ఫలితాలను నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన దీక్షలు భీమదేవరపల్లి మండల అధ్యక్షులు కడారి ప్రభాస్ ఆధ్వర్యంలో నిరసన దీక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ ద్యాగల సారయ్య ,టీఆర్ఎస్ భీమదేవరపల్లి మండల అధ్యక్షులు మండల సురేందర్ ,తెలంగాణ అంబేద్కర్ సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్పాలా ప్రకాష్, ఈ నిరసన దీక్షను ప్రారంభించి వారు మాట్లాడుతూ ఆగస్టు ఒకటో తేదీన సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ రాష్ట్రాలవారీగా వర్గీకరణ చేయవచ్చని తీర్పు ఇచ్చినటువంటి సందర్భంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా నేను అన్ని రాష్ట్రాల కంటే ముందుగానే వర్గీకరణ చేస్తానని హామీ ఇచ్చిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పుడున్న సందర్భంలో వర్గీకరణ అంశం అసెంబ్లీలో తీర్మానం చేస్తున్నానని తెలంగాణ కేబినెట్ మంత్రివర్గం ఆమోదించిందని చెప్పుకుంటూ నే షెడ్యూల్ కులాల రిజర్వేషన్ అమలు కాకుండానే గ్రూపు 1 గ్రూప్ 2 గ్రూప్ 3 ల ఫలితాలను విడుదల చేస్తున్నారు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ అంబేద్కర్ కూడలి వద్ద ఎస్సీ వర్గీకరణ చట్ట%శీ% పరిధిలో వచ్చేంతవరకు వరకు గ్రూప్ వన్ గ్రూప్ టూ గ్రూప్ త్రీ లతోపాటు అన్ని రకాల ఫలితాలను నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన దీక్షలు చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి మాట్ల వెంకటస్వామి మాదిగ ,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కడారి ప్రభాస్ మాదిగ ,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు రేణిగుంట్ల బిక్షపతి మాదిగ ,ఎమ్మార్పీఎస్ మహిళ భీమదేవరపల్లి మండల అధ్యక్షురాలు వేల్పుల పాపక్క ,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఐలపాక స్వామి మాదిగ ,తాడూరి చిరంజీవి ,మట్టెడ లింగయ్య మాదిగ ,బహుజన నాయకులు తూముల స్వామి ,గడిపే అరుణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా రుణమాఫీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలి

**- తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం డిమాండ్**

మరిపెడ,మార్చి10(ప్రజాజ్యోతి)
రైతు భరోసా,రెండు లక్షల రూపాయల రుణమాఫీని పూర్తిస్థాయిలో రైతాంగానికి వర్తింపచేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా నిర్మాణ బాధ్యులు నల్లు సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మరిపెడ మండలం మూడవ మహాసభ నీలికుర్తి గ్రామములో జరగగా ముఖ్య అతిథులుగా హాజరైన రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నెల్లూరు నాగేశ్వరరావు,సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ స్వామినాథన్ సిఫారసులను అమలు చేయకుండా,కనీస మద్దతు ధర ఒక కల గానే మారిపోయి,రైతాంగం ఆత్మహత్య శరణ్యంగా మార్చి,రైతాంగాన్ని సంక్షోభంలోకి నెట్టివేసి, వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు అప్పజెప్పడానికి కేంద్ర ప్రభుత్వం కుయుక్తులు పన్నుతున్నారని దానిలో భాగంగానే నల్ల చట్టాలను అమలు చేయాలనే కుట్ర పూరిత విధానాలపై రైతాంగం సంఘటితంగా ఉద్యమించాలని కోరారు.
రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులుగా అనపర్తి సత్యం, పోలేబోయిన జనార్ధన్ లు ఐదుగురితో కూడిన కమిటీని ఏకగ్రీవంగా




ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో నాయకులు మారగాని బాలకృష్ణ,ఎండి అబ్దుల్ రషీద్,గాడిపెల్లి వెంకన్న రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు పరామర్శ నిత్యవసర సరుకులు పంపిణీ.

**ఎస్. ఆర్. ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి.**

రాయపర్తి ,మార్చి 10, ప్రజా జ్యోతి.
రాయపర్తి మండలంలోని వివిధ గ్రామాలలో ఇటీవల వివిధ అనారోగ్య కారణాలతో మృతి చెందిన కుటుంబాలకు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ అధినేత పరపాటి శ్రీనివాస్ రెడ్డి సోమవారం ఇంటింటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రతి కుటుంబానికి 50 కేజీల బియ్యం ఒక నూనె క్యాన్ ను ఫౌండేషన్ తరఫున అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ అండగా ఉంటాను అన్నారు. వారికి సేవలు చేయడమే నా అదృష్టమని అన్నారు. తాను సంపాదించిన డబ్బులు 30 శాతం పేదలకు ఖర్చు





పెడతానని తెలిపారు. ఈ పరామర్శలు ఆయా గ్రామాల బాధ్యత కుటుంబాలు బి.ఆర్.ఎస్ కార్యకర్తలు మాజీ సర్పంచులు ,ఎంపిటిసిలు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్తూరు గ్రామంలో బొమ్మినేని దేవకమ్మ ఇటీవల మరణించగా ఆమె కుటుంబ సభ్యులను గ్రామంలో మంచాల మల్లయ్య ఊగ. యాకయ్య కుటుంబాలను పరామర్శించినారు. మైలారం గ్రామంలో దుర్గమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామం ప్రజలు సుఖ సంతోషాలు అష్టైశ్వర్యాలతో అభయాలకు సంతోషంగా ఉండాలని ఆ భగవంతుని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అనిమిరెడ్డి లతా కుల రంగారెడ్డి రాష్ట్ర ఎస్టీ సెల్ నాయకులు సురేందర్ రాథోడ్ సంతోష్ గౌడ్ ఎలమంచి శ్రీనివాస్ రెడ్డి మాజీ ఎంపిటిసి రామచందర్ మాజీ పెరిక వేడు సర్పంచ్ రాజబాబు ఎక్స్ ఎంపిటిసి రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నాయకులతో మాజీ మంత్రి ఎర్రబెల్లి సమీక్ష

రాయపర్తి, మార్చి 10, ప్రజా జ్యోతి.
పర్వతగిరి మండల కేంద్రంలో తన స్వగృహం లో సోమవారం ముఖ్య నాయకులతో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాబోయే స్థానిక ఎన్నికల్లో బి.ఆర్.ఎస్



కార్యకర్తలు కష్టపడి పని చేయాలని సూచించారు. రాయపర్తి మండల కేంద్రానికి చెందిన బి.ఆర్.ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించిన రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ కార్యక్రమం లో రాయపర్తి గ్రామ ఇంచార్జి ఫౌండేషన్ చైర్మన్, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి. మరియు రాయపర్తి గ్రామ పార్టీ ముఖ్య నాయకులు, మండల పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ములుగులో సావిత్రిబాయి పూలే 128వ వర్ధంతి కార్యక్రమం

**- బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చింతనిప్పుల బిక్షపతి అధ్యక్షతన ఏర్పాటు**

ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):
ములుగు జిల్లా కేంద్రంలో బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చింతనిప్పుల బిక్షపతి అధ్యక్షతన సోమవారం సావిత్రిబాయి పూలే 128వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముందుగా సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా చింతనిప్పుల బిక్షపతి మాట్లాడుతూ.. సావిత్రి బాయి పూలే భారత దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు గా ఉండి ఎంతోమంది మహిళలను చైతన్యవంతం చేసిందని అన్నారు. ఒక సామాజిక కార్యకర్తగా ఒక సంఘ సేవకురాలుగా అనేక కార్యక్రమాలు మహిళల కొరకు నిర్వహించిన సావిత్రి బాయి పూలే పాత్ర ఎనలేనిదన్నారు. సమాజం లోని మూఢనమ్మకాల పైన అర్థం లేని ఆచారాలపైన అసమానతులపై సావిత్రి బాయి పూలే పోరాటం చేసిన దిశాలి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు జన్ను రవి,పొదాల ఓం ప్రకాష్,ఎండి అహ్మద్ పాషా, ఓరుగంటి అనిల్,గందె రాజు,గందె మధు,గాజె రాజు,మాదారపు రాజు, షర్ఫోద్దిన్,నరేష్,పైడిమల్ల భరతుడు తదితరులు పాల్గొన్నారు.



## మిలియన్ మార్చ్ సంఘటన తెలంగాణ ఏర్పాటుకు గీటురాయి

భీమదేవరపల్లి మార్చ్ 10 ప్రజా జ్యోతి.
తెలంగాణ ఉద్యమ ప్రవాహంలో చాలా సంఘటనలు జరిగాయి. సమర దీక్ష , సంసద్ యాత్ర, సాగర హారం, జైల్ బరో, రైలు రోకో, రాస్తారోకో, సహాయ నిరాకరణ ఉద్యమం లాంటి అనేక సంఘటనలు ఉన్నాయి. ప్రజాస్వామ్య బద్ధంగా తెలంగాణ ప్రజల ఆకాంక్ష బలంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ వందలాదిమంది విద్యార్థి యువకులు చేసినప్పటికీ ఆనాటి వలస పాలకులు వాళ్లకున్న పలుకుబడితో కేంద్ర పెద్దలను రాజకీయంగా బ్లాక్ మెయిల్ చేసి రాష్ట్ర ఏర్పాటుకు అడ్డుకోవడం జరిగింది.. అయినను ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి రాష్ట్రాన్ని ఏర్పాటుకు మిలిటెంట్ పోరాటాన్ని తెరమీదికి తేవడానికి రాయల్ గా



మిలియన్ మార్చ్ చేపట్టడం జరిగింది. దాన్ని గ్రహించిన ఇంటలిజెన్స్ పోలీసులు వ్యవస్థ అనుమతి నిరాకరించి ముందస్తుగా అరెస్టులు చేసిన పుట్టలోని చీమలదండు వలె కరడు కట్టిన ఉద్యమకారులు మిలిటరీ సివిల్ పోలీసుల కన్నుగప్పి వేలాదిమంది ఒకేసారిగా ట్యాంక్ బండమీదికి వచ్చి పల్సపాలగుల వీపులో వణుకు పుట్టించిన 10-3 ..2011 నాటి మిలియన్ మార్చ్ సంఘటన కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ ఇవ్వక తప్పదని నిర్ణయానికి వచ్చే విధంగా చేసింది.ఇది ఉద్యమకారులకు గర్వకారణం ఆస్ఫూర్తితో ఉద్యమ ఆకాంక్ష లు నెరవేర్చుకోవాలని ఉద్యమకారులకు సూచించనైనది. ఈ కార్యక్రమంలో జేఏసీ మండల అధ్యక్షులు డేగల సారయ్య, నాయకులు కవ్వ లక్ష్మారెడ్డి, మాజీ జెడ్పిటిసి వంగ రవీందర్, చెప్పాల ప్రకాష్, డాక్టర్ ఎదులాపురం తిరుపతి ,మండల సురేందర్ ,మాడుగుల అశోక్ ,మాట్ల వెంకటస్వామి ,బుస మల్ల రాజు, తాడూరు చిరంజీవి, కూన యాదగిరి ,అప్పని బిక్షపతి , ఐలుపాక స్వామి ,వేముల జగదీష్ ,సత్యం ,కుమారస్వామి, తాళ్ల పెల్లి ప్రభాకర్ ,దస్త రి ఉమామహేశ్వర్ ,బెరేయాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఎల్కతుర్తి లో చలివేంద్రం ప్రారంభించిన బిజెపి నాయకులు..

ఎల్కతుర్తి మార్చి 10 (ప్రజా జ్యోతి):
ఎల్కతుర్తి మండల కేంద్రంలో బస్టాండ్ కుడలి వద్ద బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జె ఎస్ ఆర్ ఏర్పాటు చేసిన జె ఎస్ ఆర్ అన్న చలి వేంద్ర




కేంద్రాన్ని బీజేపీ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ. వేసవి కాలం దృష్ట్యా జె ఎస్ ఆర్ వరుసగా 4వ సంవత్సరం ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని అన్నారు. బాటసారులు,ప్రజల దాహార్తి నీ తీర్చేందుకు జె ఎస్ ఆర్ వాటల్ ఫ్రిజ్జులు ఏర్పాటు చేసి చల్లని మినరల్ వాటర్ అందజేస్తున్న వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి మధుకర్ రావు,సీనియర్ నాయకులు కిష్టయ్య,సర్పంచ్ ల ఫోరం మాజీ మండల అధ్యక్షులు ఆరెపల్లి బూర్గుల రామారావు,తాజా మాజీ సర్పంచ్లు నిరంజన్ రెడ్డి,సురేష్ రెడ్డి,పెరుగు మధు,దేవేందర్ రెడ్డి, చిర్ర శ్రీను కృష్ణంరాజు, మాటూరి విద్యా సాగర్,లచ్చిరెడ్డి, రమేష్,అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## ధ్యానంతో సంపూర్ణ ఆరోగ్యం..

ఆత్మకూరు, మార్చి 10 (ప్రజాజ్యోతి):
ధ్యానంతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని శ్రీ రామచంద్ర మిషన్ హార్ట్ నెస్ సెంటర్ కోఆర్డినేటర్ శారద అన్నారు. మండల కేంద్రంలోని శ్రీ



వేణుగోపాలస్వామి ఆలయంలో శ్రీరామచంద్ర మిషన్ హార్ట్ ఫుల్ నెట్ సెంటర్ ఆధ్వర్యంలో ధ్యానోత్సవం సోమవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ధ్యానముకు సంబంధించిన ప్రక్రియలను వివరించారు. అన్ని వర్గాల ప్రజలు నిత్యం ధ్యానం చేయడం వల్ల మానసిక శారీరక ఆరోగ్యాలు మెరుగుపడతాయని అన్నారు. మంగళ బుధవారాలు కూడా ధ్యానం అభ్యసన కొనసాగుతుందని ప్రజలు అధిక సంఖ్యలో హాజరుకావాలని ఆమె కోరారు. కార్యక్రమంలో శ్రీ రామచంద్ర మిషన్ మేనేజర్ వెంకటస్వామి, శిక్షకురాలు మాధవి లత, ధ్యాన శిబిరం కన్వీనర్ టింగిలికారి సత్యనారాయణ, సభ్యులు శ్రీలత పద్మావతి వెంకటస్వామి ఉప్పలయ్య లక్ష్మణాచారి, సమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా కేతవత్ శంకర్ నాయక్ నామినేషన్

**- దాఖలు కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డా.రాంచంద్రునాయక్**

మరిపెడ,మార్చి10(ప్రజాజ్యోతి)
కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నల్గొండ జిల్లా డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ సోమవారం అసెంబ్లీ హాల్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డా.రాంచంద్రు నాయక్,మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్యా మురళి నాయక్,ఎమ్మెల్యే బాలు నాయక్ కలిసి నామినేషన్ దాఖలు చేశారు.



# ట్రస్మా స్పోర్ట్స్ మీట్ లో స్టేషన్ ఘనపూర్ సభ్యుల సత్తా

స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి, మార్చి 10 (ప్రజాజ్యోతి):
హనుమకొండ జిల్లా మడికొండ రామన్ హైస్కూల్లో మూడు రోజుల పాటు (ట్రస్మా) ప్రైవేట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ నిర్వహించిన స్పోర్ట్స్ మీట్ లో జనగామ జిల్లా నుంచి పాల్గొన్న స్టేషన్ ఘనపూర్ డివిజన్ కరస్పాండెంట్స్ సత్తా చాటారు. క్రికెట్, వాలీబాల్, షటిల్, చెస్, క్యారమ్స్, పాటలు,




సోలో డాన్స్, నాటికలు, మై, టగ్ ఆఫ్ వార్ మొదలైన పోటీలు నిర్వహించారు. కాగా టగ్ ఆఫ్ వార్ లో ద్వితీయ బహుమతి, చెస్ లో ప్రథమ బహుమతి, క్యారమ్స్ లో ద్వితీయ, షటిల్ లో ద్వితీయ బహుమతులు సాధించారు. ఆదివారం రాత్రి జరిగిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర కార్యదర్శి రమేష్ రావు, రాష్ట్ర సలహాదారు నారాయణరెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పి.వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆర్.విజయ్, కోశాధికారి ఉపేందర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు పి.సంజీవరెడ్డి, జాయింట్ సెక్రెటరీ ఖదీర్, ఎగ్జిక్యూటివ్ నెంబర్ కొండయ్య, డివిజన్ అధ్యక్షులు యు.మల్లేశం, కార్యదర్శి పి.రాజు, సభ్యులు ఎం. శంకర్, బి.శివతేజ తదితరులు పాల్గొన్నారు.

## గొప్ప సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే

### బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య

తుంగతుర్తి, మార్చి 10, (ప్రజా జ్యోతి)
గొప్ప సంఘసంస్కర్త అయిన సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో సమాజ మార్పు, మహిళ అభ్యున్నతికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా



మండల కేంద్రంలో ఆమె విగ్రహానికి బిఆర్ఎస్ నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీతయ్య మాట్లాడుతూ..1848 లో పూణేలో తొలి బాలికల పాఠశాలను ఏర్పాటు చేసి దేశంలోని తొలి మహిళ టీచర్ గా చదువులు చెప్పారన్నారు. కుల వివక్ష, అంటరానితనం, మూఢనమ్మకాలు, స్త్రీ విద్య కోసం ఎన్ని అవాంతరాలను ఎదుర్కొని పనిచేశారని ఆమె ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు గుండగానీ రాములు గౌడ్, నరేష్ నాయక్ ,మాన్సింగ్ నాయక్,యాకు నాయక్,గోపగాని శ్రీనివాస్,మాజీ గ్రంధాలయ చైర్మన్ గోపగాని రమేష్, నాగమల్లు, మల్లేష్, సాయి కిరణ్,వెంకటేష్, గోపగాని వెంకన్న కడారి దాసు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ స్టూడెంట్ యూనియన్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు ప్యాడ్లు పెన్నుల పంపిణీ

నడిగూడెం, మార్చి 10, ప్రజా జ్యోతి:
మండల కేంద్రంలో గల కస్తూర్బా బాలికల పాఠశాలలో టి ఎస్ యు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేశ బోయిన మురళీకృష్ణ ఆధ్వర్యంలో పదో తరగతి



విద్యార్థులకు ఎగ్జామ్ సంబంధించిన ప్యాడ్లు పెన్నులు మరియు పరీక్షా సామాగ్రి పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎంఈఓ ఉపేందర్ రావ్ మాట్లాడుతూ విద్యార్థులను పరీక్షకు సిద్ధంగా ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో టి ఎస్ యు జిల్లా అధ్యక్షుడు మేకల వీరబాబు,కాసాని గోపినాథ్ ,కాసాని వెంకటేష్ ,మేకల వీరేశం మరియు ఎమ్మెస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పందిటి నవీన్ కుమార్, విద్యార్థి నాయకులు కాసాని వెంకటేష్, మేకల వీరేశం, పుట్టపాక ఉదయ్ యాదవ్ , కొత్తపల్లి అజయ్ , సందీప్ , వాసు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలి

### సీపీఎంఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ

నడిగూడెం, మార్చి 10, ప్రజా జ్యోతి:
మండలం వేణుగోపాలపురం గ్రామంలో ప్రజా సమస్యల పై సిపిఎం పోరుబాట సర్వే కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించిన సిపిఎం మండల కార్యదర్శి



బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ.. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, రేషన్ కార్డు ఇతర సంక్షేమ పథకాలు అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పేద ప్రజలకి ఎన్నికల కంటే ముందు అనేక హామీలు ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వాటిని వెంటనే అమలు చేయాలని అన్నారు. ఈ సర్వేలో మండల కమిటీ సభ్యులు రేఖ తీరుపయ్య, శాఖ కార్యదర్శి సంపత్ పిచ్చయ్య, కందుల సంజీవరావు, సంపత్ గోపాల్, దామల్ల వెంకటమ్మ, సంపత్ వెంకయ్య, పుల్లయ్య, గోపి, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ స్టేట్ పోలీస్ వెల్ఫేర్ సొసైటీ పెట్రోల్ బంక్, చలివేంద్రం ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

నల్గొండ మార్చి 10(ప్రజాజ్యోతి ప్రతినిధి): నల్లగొండ పట్టణ కేంద్రంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ స్టేట్ పోలీస్ వెల్ఫేర్ సొసైటీ పెట్రోల్






బంక్, చలివేంద్రం ను సోమవారం జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ప్రారంభించారు. ప్రజలకు నాణ్యతతో కూడిన ఇంధనాన్ని అందించేందుకు గాను జిల్లాలో పోలీస్ వెల్ఫేర్ పెట్రోల్ బంకులను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ సందర్బంగా ఎస్పీ శరత్ చంద్ర పవర్ తెలియజేసారు. జిల్లాలో పోలీస్ శాఖలో విధులు నిర్వర్తిస్తూ మరణించిన పోలీసు మరియు హోం గార్డ్ కుటుంబాల సంక్షేమం కొరకు మరియు ఆర్థికంగా వెనుకబడిన వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగ అవకాశాలు కల్పించింది జీవనోపాధిని కల్పిస్తున్నామన్నారు. ప్రజలందరూ కూడా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నాణ్యమైన ఇంధనాన్ని వినియోగిస్తూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మనవి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, ఆర్.ఐ సంతోష్,ఆర్ .యస్.ఐ నాగరాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పరువుహత్యలకు పాల్పడటం విచారకరం

**కోర్టు తీర్పు పరువు హత్యలకు పాల్పడే వారికి గుణపాఠం కావాలి**

**ఈ తీర్పుతో చట్టం, న్యాయం అనేది ఉందని మరోసారి రుజువైంది**

**ఈ తీర్పుతో అయినా పరువు హత్యలు ఆగిపోవాలి**

**నేరం నిరూపణ లో పోలీసుల పాత్ర అభినందనీయం**

**ప్రణయ్ తండ్రి పెరుమళ్ళ బాలస్వామి**

మిర్యాలగూడ, మార్చి 10,( ప్రజాజ్యోతి ):
రెండు తెలుగు రాష్ట్రాల్లో పరువు హత్యగా సంచలనం సృష్టించిన మిర్యాలగూడ పట్టణానికి చెందిన పెరుమాళ్ళ ప్రణయ్ హత్య కేసులో సోమవారం ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ జిల్లా రెండవ అదనపు కోర్టు తీర్పు వెలువరించింది. దాదాపు ఆరు సంవత్సరాల పైగా నిరీక్షణ తర్వాత విలువడై తీర్పుపై సర్వత్ర ఉత్కంఠ రేపింది. ఈ తీర్పులు ఏ1 ముద్దాయి మారుతీ రావు 2020లో ఆత్మహత్యకు చేసుకోగా, ఎ2,గా ఉన్న సుపారి హంతకుడు బీహార్ కు చెందిన సుభాష్ శర్మకు ఉరిశిక్ష, ఎ3 అజ్గర్ అలీ, ఏ4 అబ్దుల్ బారి, ఏ 5 అబ్దుల్ కరీం, ఏ6 తిరునగరు శ్రవణ్, ఏ 7 శివ, ఏ 8 నిజాం లకు యావ జీవ కరగార శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పు వెలువడించారు. ఈ సందర్భంగా ప్రణయ్ తండ్రి పెరుమళ్ళ బాలస్వామి , తల్లి పుష్పలత, సోదరుడు అజయ్ లు ప్రణయ్ సమాధి వద్ద నివాళులర్పించారు. అనంతరం ఇంటి వద్ద విలేకరులతో మాట్లాడుతూ ఈ తీర్పు తో తాము తృప్తి చెందామని,దేశంలో ఇంకా చట్టం, న్యాయం బ్రతికే ఉ ఒదని మరోసారి రుజువైందన్నారు. కులం మతం పేరుతో పరువు హత్యలకు పాల్పడే వారికి ఈ తీర్పు గుణపాఠం కావాలన్నారు. సమస్య ఏదైనా చర్చల ద్వారా పరిష్కరించుకుంటే సరిపోతుందని, ఇలా పాశవిక హత్యలకు పాల్పడటం విచారకరమన్నారు. ప్రణయ్ హత్యతో చాలా కోల్పోయామన్నారు. ప్రేమించి పెళ్లాడిన అమృతకు భర్త లేదని, అండగా ఉ ఒటాడనుకున్న ఎదిగిన కొడుకు తమకు లేదని, తమ మనవడికి నాన్న లేదని కన్నీటి పర్యంతమయ్యారు. ప్రణయ్ హత్య తర్వాత ఇలాంటివి జరగకూడదని జస్టిస్ ఫర్ ప్రణయ్ అంటూ పోరాటం చేశామన్నారు. అయినా కానీ పరువు హత్యలు ఆగలేదని, ఈ తీర్పుతో అయినా పరువుహత్యలకు పాల్పడే వారికి కనువిప్పు కలగాలని కోరారు. శిక్ష పడిన నిందితుల కుటుంబాలు కూడా బాధపడుతుంటాయి, ఇలాంటి చర్యలకు





పాల్పడకుండా ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు. మొదటి నుంచి కేసును పూర్తిస్థాయిలో నిష్పక్షపాతంగా విచారించి 1600 పేజీల ఛార్జ్ షీట్ తో పక్కా రుజువులను కోర్టుకు సమర్పించిన అప్పటి ఎస్ పి ఎ. వి.రంగనాథ్, డిఎస్పి శ్రీనివాస్ కు, ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా న్యాయవాదిగా వ్యవహరించి, వాదనలు వినిపించిన దర్శనం నరసింహ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ తీర్పుతో సంతోషంగా ఉందా అని అందరూ అడుగుతున్నారని, నాది సంతోషం కాదు బాధని అన్నారు. ఈ బాధను ఎవరు తీర్చలేరు అన్నారు. తనకు ఎవరిమీద కోపం లేదని, చంపుకోవటం కరెక్ట్ కాదని అన్నారు. ఇలాంటి హత్యలకు ఇకనైనా పులిస్టాప్ పడితే తన కుమారుడి ఆత్మశాంతిస్తుందన్నారు.

## చేనేత కార్మికులకు రూ. లక్ష రుణ మాఫీ హర్షణీయం

### సీఎం, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డికి కృతజ్ఞతలు

### చండూరులో కార్మిక సంఘం ఆధ్వర్యంలో కృతజ్ఞతా సమావేశం

### చండూరులో పద్మశాలీయుల కమ్యూనిటీ హాల్ నిర్మాణం

### రూ. లక్ష విరాళం ప్రకటించిన డాక్టర్ కోడి శ్రీనివాసులు

చండూరు మార్చి 10( ప్రజా జ్యోతి )
చండూరులో సీఎం రేవంత్ రెడ్డి చేనేత కార్మికులకు రూ. లక్ష రుణమాఫీ ప్రకటించి జీవో విడుదల చేసిన సందర్భంగా కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ. లక్ష విరాళాలని ఈ సందర్భంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షుడు పులిపాటి ప్రసన్న, గౌరవ సలహాదారుడు కోడి గిరి బాబు,



చండూరులో కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక మార్కండేశ్వర స్వామి దేవాలయంలో కృతజ్ఞత సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా పద్మశాలి సంఘం చండూరు పట్టణ అధ్యక్షుడు గుర్రం బిక్షమయ్య మాట్లాడుతూ పార్టీలకతీతంగా పద్మశాలీలందరూ సమిష్టిగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ చేనేత కార్మికులకు, పద్మశాలీలకు తాను అన్ని విధాల అండగా ఉంటానని స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్ని విధాల కృషి చేస్తున్నారని తెలిపారు. పద్మశాలీయుల కోసం కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు జూలూరు వెంకటేశం, పట్టణ పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడు పున్న ధర్మేందర్, ఉభయ దేవాలయాల చైర్మన్ రావిరాల నగేష్, పట్టణ పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి గంజి శ్రీనివాసులు, చిట్టిప్రోలు వెంకటేశం, సంగెపు మల్లేష్, బొల్ల జనార్ధన్, సంగెపు శ్రీనివాసులు, తిరందాసు ఆంజనేయులు, సిపిఎస్ ఫౌండర్ చైర్మన్ రాపోలు ప్రభాకర్, చైర్మన్ చెరుపల్లి కృష్ణ, కర్నాటి శ్రీను, యువజన సంఘం అధ్యక్షుడు గంజి గంగాధర్, సిపిఎస్ గౌరవ సలహాదారులు ఏలే శ్రీను, సంగెపు శ్రీను, రావిరాల రాజు, అశోక్, బిక్షం, మణికుమార్ రవి భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## మల్టీ లెవెల్ మార్కెటింగ్ మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

- డిఎస్పి రాజశేఖర్ రాజు
- ఎథి రియల్ ఎంపైర్ సంస్థ నిర్వాహకుడి అరెస్ట్
- కారు, ఐఫోన్, 8 స్కూటర్లు, 7 వాషింగ్ మిషన్లు, 11టీవీలు స్వాధీనం

మిర్యాలగూడ, మార్చి 10,( ప్రజాజ్యోతి ):
ఈజీగా లక్షలు సంపాదించే అవకాశం... కొంత నగదు కట్టి మీరు చేరితే... మీ నగదుకు సరిపడా వస్తువులు ఇస్తాం.... మీరు మరికొందరిని చేర్చితే... వారు ఇంకొందరిని చేర్చితే చాలు... మీకు డబ్బే డబ్బు అంటూ ఆశ పెడుతూ... మల్టీ లెవెల్ మార్కెటింగ్ మోసాలాకు పాల్పడుతూ... నాసిరకం వస్తువులను ఎక్కువ ధరకు అంటగడుతూ లక్షలు దండుకుంటున్న కేటుగాడిని వలపన్ని పట్టుకున్నారు మిర్యాలగూడ పోలీసులు. సోమవారం మిర్యాలగూడ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిందితుడి వివరాలను మిర్యాలగూడ డి.ఎస్.పి కె. రాజశేఖర్ రాజు తెలిపారు. వరంగల్ జిల్లా హన్మకొండ పట్టణంలోని ఎక్సైజ్ కాలనీకి చెందిన మోటపోతుల వెంకటేష్



వరంగల్ లో సుమారు 8 నెలల క్రితం ఏథి రియల్ ఎంపైర్ ఎల్.ఎల్.పి అనే సంస్థను స్థాపించి మల్టీ లెవెల్ మార్కెటింగ్ పేరుతో మోసాలకు తెరలేపాడు . నాసిరకమైన మ్యాగ్నెటిక్ థెరపీ పరుపులు, దిండ్లు, వాటర్ ప్యాడ్లు, బ్రాస్ లెట్లు, వాషింగ్ మిషన్లు, ఎలక్ట్రికల్ స్కూటీలు తక్కువ ధరకు కొనుగోలు చేసి, మాయమాటలతో అధిక ధరలకు ప్రజలకు అంటగడుతున్నాడు. వీటిని విపరీతంగా మార్కెటింగ్ చేసేందుకు అమాయక ప్రజలకు అధిక కమిషన్ ఆశ చూపుతూ 9945 రూపాయలు, 16,500 రూపాయలు కట్టి స్కీం లో జాయిన్ అయ్యేవిధంగా 2 పథకాలను అమలు చేస్తూన్నాడు. పథకాల్లో చేరిన వారు మరికొందరిని కుడి ఎడమలుగా చైన్ సిస్టం లో చేర్పిస్తూ పోతే సభ్యులు పెరిగే కొలది 1200, మరో స్కీములు 2400 చొప్పున వారికి చెల్లిస్తామంటూ నమ్మబలు కుతూ ఇప్పటికే పలు జిల్లా లలో దాదాపు 600 మంది ని సభ్యులుగా చేర్చుకు న్నట్లు తెలిపారు. వారికి నాసిరకమైన వస్తువులు అంట కడుతుండటంతో దండుకుంటున్నారని తెలిపారు. ఈ మోసాలపై మిర్యాలగూడకు చెందిన బొంగరాల సంజీవ్ ఈ నెల 4న పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విచారణ చేపట్టిన పోలీసులు మోసాన్ని ఛేదించారు. కీలక సూత్రధారిని అరెస్టు చేసినట్లు తెలిపారు. అతని వద్ద ఒక కారు, ఐఫోన్, 8 స్కూటర్లు,7 వాషింగ్ మిషన్లు,11 టీవీలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కేసు విచారణలో ఉన్నందు న ఇంకా ఎవరైనా బాధితు లు ఉంటే ఫిర్యాదు చేయా లని కోరారు. కేసును చాకచక్యంగా ఛేదించిన ఇంచార్జ్ సి ఐ పి. నాగార్జు న, ఎస్సై లు ఏ. సైదిరెడ్డి, బి శ్రీనివాస్, కానిస్టేబుల్ వీరబాబులను అభినందిం చారు. మల్టీ లెవెల్ మోసాలకు పాల్పడితే చర్యలు తప్పవు :- ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని, ప్రలోభాలు పెట్టి మల్టీ లెవెల్ మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని మిర్యాలగూడ డి.ఎస్.పి కె. రాజశేఖర్ రాజు హెచ్చరించారు. ఇలాంటి మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పోలీసులకు సకాలంలో సమాచారం ఇవ్వాలని కోరారు.

## విద్యార్థినిలు బాగా చదివి ఆర్థికంగా వారి కాళ్లపై వారు నిలబడాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ మార్చి 10(ప్రజాజ్యోతి ప్రతినిధి):
విద్యార్థినిలు బాగా చదివి ఆర్థికంగా వారి కాళ్లపై వారు నిలబడాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం నల్గొండ జిల్లా









కలెక్టరేట్ ఆవరణలో ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థినులకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏర్పాటు చేసిన సైకిళ్ల వితరణ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేసిన తర్వాత జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పాఠశాలకు వెళ్లేందుకు విద్యార్థినులకు ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు. అయితే విద్యార్థినిలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పాఠశాలకు వెళ్లేందుకు ఇది మంచి సౌకర్యమని అన్నారు. అన్ని సబ్జెక్టులు బాగా చదువుకొని సమాజంలో మంచి స్థానంలో నిలవాలని, ముఖ్యంగా ఆర్థికంగా వారి కాళ్లపై వారు నిలబడి ఆర్థిక సాధికారత సాధించాలని అన్నారు. ఆర్ పి రోడ్ బాలికల ఉన్నత పాఠశాల, బోయవాడ రామగిరి గర్ల్స్ స్కూల్, మల్లెబోల్లి పాఠశాల లోని 30 మంది విద్యార్థినిలకు సైకిళ్లను పంపిణీ చేశారు. అలాగే ఆర్థిక సహాయం కోసం స్వయం ఉపాధి నిమిత్తం ప్రజావాణిలో దరఖాస్తు చేసుకున్న నకిరేకల్ కు చెందిన సరితకు పేపర్ ప్లేట్ల యూనిట్ ఏర్పాటుకు లక్ష 90 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని పీఎంఈజీపీ కింద అందించారు. ఐటిపాముల బ్యాంకు ద్వారా వెంకన్న, మణెమ్మ అనే ఇద్దరు రైతులకు 50 లక్షల రూపాయలు విలువ చేసే రెండు హార్వెస్టర్ లను అందజేశారు. ఐటిపాముల బ్యాంకు ద్వారా 8 స్వయం సహాయకు మహిళా సంఘాలకు బ్యాంకి లింకేజీ కింద కోటి 50 లక్షల రూపాయల విలువైన చెక్కులను, బి సి బాలికల ,మైనార్టీ హాస్టల్ విద్యార్థినిలకు 20 శానిటరీ నాప్కిన్ ఇన్సినేటర్లను అందజేశారు. దీంతోపాటు, అడవిదేవులపల్లి, షేర్ బౌ లి అంగన్వాడి కేంద్రాలను, అలాగే మహాలక్ష్మి వృద్ధాశ్రమాల ఆధునికీకరణ, మిర్యాలగూడ,ఐటిపాముల ఎస్టి గర్ల్స్ పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణానికి సి ఎస్ ఆర్ నిధుల ద్వారా చేపట్టేందుకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ముందుకు వచ్చింది. ఈ కార్యక్రమానికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డీజీఎం వినోద్ కుమార్ సిన్హా, రీజినల్ మేనేజర్ అలీముద్దీన్, చీఫ్ మేనేజర్ ఆంజనేయులు, జిల్లా ఎల్డీఎం శ్రామిక్, ఏపీ డి శారద, ఎంఈఓ అరుంధతి తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

చింతలపాలెం మార్చి 10 (ప్రజా జ్యోతి) :
చింతలపాలెం మండలం శోభనాద్రిగూడెం గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణానికి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పల్లెలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం హయాం లోనే సాధ్యమని అన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో ఎన్ఆర్ఈజీఎస్ 5 లక్షల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ



మండల అధ్యక్షులు నరాల కొండారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ దేశినేని హైమావతి రామారావు, మేడిశెట్టి నరసింహారావు, శ్రీనివాసరెడ్డి, అమర వెంకటేశ్వర్లు, తోట అంజయ్య, శంకరాచారి, ప్రభాకర్ రెడ్డి, బండి నాగేశ్వరరావు, షేక్ మహబూబ్ జానీ, సూరంశెట్టి హనుమంతరావు, కన్నా హనుమంతరావు, దేశినేని అప్పారావు, పి శ్రీను, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే
# 128 వర్ధంతి నిర్వహించిన అబ్బగోని అశోక్ గౌడ్



**ఆర్మూర్ నియోజకవర్గం, నిజామాబాద్ జిల్లా (ప్రజా జ్యోతి)** మొట్ట మొదటి భారతీయ మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రి బాయ్ పులే గారి వర్ధంతి సందర్భంగా నిజాంబాద్ జిల్లా ఆర్మూర్ కేంద్రంలో తన కార్యాలయంలో నిర్వహించడం జరిగిందని తెలంగాణ బీసీ గ్రాడ్యుయేట్స్ చైర్మన్ అబ్బగోని అశోక్ గౌడ్ తెలియజేశారు. స్త్రీల విద్యాభివృద్ధి కోసం, హక్కుల కోసం కృషి చేసిన తొలి తరం మహిళ , ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే అని తెలియజేశారు. సావిత్రిబాయి ఆశయ సాధన కోసం నిరంతరం ఉద్యమిస్తామని, బీసీల పక్షాన ఏ సమస్య వచ్చిన పరిష్కరించి వారి వెన్నంటే ఉంటామని అబ్బగోని అశోక్ గౌడ్ తెలియజేశారు. సావిత్రిబాయి మహిళల కోసం అనేక పేద విద్యార్థుల కోసం చదువు కోవాలని వారికి అనేక ఆశ్రమాలను నిర్మించి వారి సాధన కోసం పనిచేయడం జరిగిందని తెలంగాణ బీసీ గ్రాడ్యుయేట్స్ ఫోరం చైర్మన్ అబ్బగోని అశోక్ గౌడ్ తెలియజేశారు. సావిత్రిబాయి స్ఫూర్తితో మహిళల అభ్యున్నతి కోసం తమ వంతు కృషి చేస్తామని అబ్బగోని అశోక్ గౌడ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిజాంబాద్ జిల్లా నాయకులు కొయ్యడ నరసింహులు గౌడ్, సూరి నీడ దశరథ్, ఊర్మిళ శ్రీరాం గౌడ్, జీవన్ గౌడ్ తదితరులు బిసి నాయకులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ సంఘం కళ్యాణ మండపం భూమి పూజ



**రాజంపేట మార్చి 10 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల పరిధిలోని తలమడ్ల గ్రామంలో ముదిరాజ్ సంఘం కళ్యాణ మండపం భూమి పూజ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, భూమి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే కొబ్బరికాయ కొట్టి మండప నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ, "సమాజ అభివృద్ధికి అంకితభావంతో పనిచేసే సంఘాలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తాము. గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ కళ్యాణ మండపం నిర్మాణానికి మద్దతుగా ఉంటాం" అని తెలిపారు. కళ్యాణ మండపం నిర్మాణం పూర్తయిన తర్వాత, వివాహాలు మరియు ఇతర సామాజిక కార్యక్రమాలకు ఇది ఉపయోగపడుతుందని గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ సభ్యులు, పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ప్రభుత్వ సహాయంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.

# శివాయిపల్లిలో ఉచిత వైద్య శిబిరం



**రాజంపేట మార్చి 10 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండలంలోని శివాయిపల్లి గ్రామంలో నారాయణ మల్లారెడ్డి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తాజా మాజీ సర్పంచ్ విట్టల్ రెడ్డి తెలిపారు. గ్రామంలోని పలువురికి వివిధ రోగాలకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ తాజా మాజీ సర్పంచ్ విట్టల్ రెడ్డి మాట్లాడుతూ, "గ్రామంలోని నిరుపేదలకు ఇలాంటి ఉచిత సేవలు అందించడం హర్షణీయమైన విషయం. బీపీ, షుగర్, గుండె, చెవి, ముక్కు, కంటి తదితర వ్యాధులకు చికిత్సతో పాటు మందులు, అవసరమైన ఆపరేషన్లు కూడా చేయడానికి నారాయణ మల్లారెడ్డి హాస్పిటల్ సిబ్బంది ముందుకు వచ్చి సహాయం చేయడం అభినందనీయం" అని అన్నారు. గ్రామం తరపున ఆసుపత్రి సిబ్బందికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివాయిపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎం. అరుణ్ కుమార్, జనరల్ మెడిసిన్ డాక్టర్ కందాల మేఘన, డాక్టర్ కానేటి సుప్రియ, క్యాంప్ ఆర్గనైజింగ్ ఆఫీసర్ వెంకట్, నర్సింగ్ సిబ్బంది సునీత, శైనిత, దేవదాస్, ఆసుపత్రి సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# అక్రమనియామకాలు రద్దు చేయాలి



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 10.** తెలంగాణ యూనివర్సిటీలో సౌత్ క్యాంపస్ మెయిన్ క్యాంపస్లలో వివిధ సబ్జెక్టు విభాగాలలో గెస్ట్ ఫ్యాకల్టీ నియామకాలు అక్రమ పద్ధతులు జరిగినాయనీ వెంటనే ఆ నియమకాన్ని రద్దుచేసి మరల నోటిఫికేషన్ విడుదల చేసి నియమ నిబంధనలు పరంగా నియామకం చేపట్టాల్సిందిగా పి డి ఎస్ యు విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు సురేష్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పి డి ఎస్ యు జిల్ల కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 24 తేదీ నా తెలుగు,ఇంగ్లీష్, ఫార్మా సిటికల్, సోషల్ వర్క్ డిపార్ట్మెంట్లో గెస్ట్ ఫ్యాకల్టీ కొరకు నోటిఫికేషన్ యూనివర్సిటీ రిజిస్టర్ ద్వారా విడుదల చేశారన్నారు. ఇట్టి నోటిఫికేషన్ వారి డిపార్ట్మెంట్ నోటీసు బోర్డు మీద తప్ప పత్రిక ప్రకటన ఇవ్వకుండా గోప్యంగా ఉంచడం దుర్మార్గమన్నారు. పాఠశాల స్థాయిలో కూడా ఎటువంటి చిన్న నియామకం జరిగిన పత్రిక ప్రకటన ఇవ్వడం జరుగుతుందన్నారు. విశ్వవిద్యాలయంలో ఫ్యాకల్టీ రిక్రూమెంట్ జరుగుతున్న విషయం ఎవరికీ తెలియకుండా తమకు కావలసిన వారికి మాత్రమే ఇచ్చే విధంగా దొంగ చాటున నియామకం చేపట్టడం సిగ్గుచేటన్నారు. వెంటనే ఇట్టి నియమకం రద్దుచేసి మరల నోటిఫికేషన్ విడుదల చేసి పత్రిక ప్రకటన ద్వారా తెలియజేసి నియమ నిబంధనలు పాటిస్తూ అర్హులైన నిరుద్యోగులకు ఉద్యోగాలు అందే విధంగా భర్తీ చేయాల్సిందిగా డిమాండ్ చేస్తున్నామన్నారు. లేనిపక్షంలో జరగబోయే పరిణామాలకు తెలంగాణ యూనివర్సిటీ వీసీ,రిజిస్ట్రర్లు బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు దినేష్, జిల్లా సహాయ కార్యదర్శి కృష్ణ, జిల్లా నాయకులు శ్రీరామ్, వేణు ,రాకేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను
# పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలి

– జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 10.** సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. భూముల సమస్యలు, రెండుపడక గదుల ఇళ్లు మంజూరు, రైతు భరోసా, మున్సిపల్ వార్డుల్లో పారిశుధ్య కార్యక్రమాలు, మున్సిపల్ రోడ్లు ఆక్రమణ, తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి. ఈ రోజు ప్రజావాణి లో (101) ఫిర్యాదులు అందాయి.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి లో వచ్చిన అర్జీలను పరిశీలించి సత్వర చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా పెండింగులో ఉన్న అర్జీలపై చర్యలు చేపట్టి దరఖాస్తు దారునికి సమాచారం అందించాలని తెలిపారు. ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, జడ్పీ సీఈవో చందర్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# అఖండ హరినామసప్తహ!




**(ప్రజా జ్యోతి) మార్చ్ 10 బీర్కూర్.** కామారెడ్డి జిల్లా బీర్కూరు మండలములోని బైరా పూర్ గ్రామంలో రుక్మిణి విఠలేశ్వర మందిరంలో అఖండ హరినామ సప్తహ ప్రారంభమై 36 సంవత్సరాలుగా నిరంతరం కొనసాగుతూ ఈ రోజు 37వ సంవత్సరం సప్తహ ఆలయ కమిటీ అధ్యక్షుడు ద్రోణవల్లి సతీష్ చేతులమీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమము వారం రోజులు కొనసాగుతుందని ద్రోణవల్లి సతీష్ తెలిపారు. రోజుకు ఒకరు చొప్పున టిఫిన్ ఒక పూట భోజనం చేస్తూ భక్తిశ్రద్ధలతో వార్కారిలు ,భజన కీర్తనలు చేస్తూ ప్రవచనాలు బోధిస్తున్నారు, ఉమ్మడి బీర్కూరు మండలంలో బైరాపూర్ గ్రామానికి ఒక ప్రత్యేకత ఉంది వార్కారిల ప్రవచనాలు కీర్తనలు చేస్తూ గ్రామస్తుల సహకారంతో, మాజీ జెడ్పీటిసి ద్రోణవల్లి సతీష్ ముందుకు వచ్చి తెలంగాణ పండరిపూర్ విఠలేశ్వర ఆలయం నిర్మాణం చేపట్టారు. గ్రామంలో 80% మద్యపానీయాలకు దూరంగా ఉంటూ మంచి మార్గంలో నడుచుకుంటూ ముందుకు వెళ్లడం అభినందనీయమని ప్రజలలో మార్పు రావడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు.సప్త 17వ తారీకు ముగింపు రోజున ద్రోణవల్లి సతీష్ మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు భక్తులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులు కావాలని కోరారు.

# ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

– జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 10.** ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం వార్షిక పరీక్షలలో భాగంగా ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఇంగ్లీష్ పరీక్ష ప్రశాంతంగా జరిగాయని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. సోమవారం రోజున ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఇంగ్లీష్ పరీక్ష నిర్వహించడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని 38 కేంద్రాలలో 8072 మంది విద్యార్థులకు గాను 7921 మంది విద్యార్థులు హాజరు కాగా, 151 మంది గైర్ హాజరయ్యారని తెలిపారు. ఇందులో 6792 మంది విద్యార్థులు జనరల్ అభ్యర్థులకు గాను 6683 మంది హాజరు అయ్యారని, 109 మంది గైర్ హాజరు అయ్యారని, వొకేషనల్ కోర్సులో 1280 మందికి గాను 1238 మంది హాజరు కాగా 42 మంది విద్యార్థులు గైర్ హాజరయ్యారని తెలిపారు.

# కామారెడ్డి జిల్లా పంచాయతీ అధికారిగా మురళీ



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 10.** కామారెడ్డి జిల్లా పంచాయతీ అధికారిగా సోమవారం కే మురళి పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ జిల్లా పంచాయతీ అధికారిగా రెండు సంవత్సరాల పది నెలలకు పైగా పనిచేసిన దోమకొండ శ్రీనివాస్ నిజాంబాద్ జిల్లాకు బదిలీ కాగా ఆయన స్థానంలో నల్లగొండ నుండి మురళి సోమవారం శ్రీనివాస్ రెడ్డి పదవి బాధ్యతలను స్వీకరించారు.

# సావిత్రి బాయి పూలేకి ఘన నివాళులు



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 10.** బీసీ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని మున్సిపల్ ముందు ఉన్న సావిత్రిబాయి వర్ధంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించరు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అలుపెరగని పోరాటం చేసి,మహిళా విద్యాభివృద్ధికి నిరంతరం ఎనలేని కృషి చేసిన తొలి మహిళా ఉపాధ్యాయురాలు అని అన్నారు. ఆరోజుల్లో ఆడవాళ్లకు చదువు అవసరం లేదు అనే నిరంకుశ ధోరణిలో ఉన్న సమాజానికి చదువు అవసరం అని చాటి చెప్పు,ఎన్నో అవమానాలు ఎదుర్కొని వాటిని అధిగమించి తన భర్త జ్యోతిబాపూలే సాయంతో మహిళల కోసం పాఠశాలను ఏర్పాటు చేసి చదువు ని పరిచయం చేసిన సామాజిక ఉద్యమకారిని అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు నీల నాగరాజు, బి సి సంక్షేమ సంఘం అధ్యక్షులు సాప శివరాములు, ఏఐఎఫ్ డిఎస్ రాష్ట్ర కార్యదర్శి,గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు వినోద్ నాయక్,ధర్మసమాజ్ పార్టీ జిల్లా నాయకులు అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ పోలీస్‌స్టేషను సందర్శించిన నూతన ఎస్పీ



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చ్ 10.** కామారెడ్డి జిల్లా పోలీస్ అధికారిగా భాధ్యతలు తీసుకున్న జిల్లా రాజేష్ చంద్ర, ఐపీఎస్, పట్టణ పోలీస్ స్టేషన్ ను సోమవారం సందర్శించరు. ఈ సందర్భంగా ఎస్పీ పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న సిబ్బంది యొక్క వివరాలు, నేరాలు జరుగుతున్న తీరు, ఫిర్యాదుదారులతో ప్రవర్తించే విధానం, పోలీస్ స్టేషన్ ఆవరణను, కమాండ్ కంట్రోల్ రూం నీ, సమస్యాత్మక, ముఖ్యమైన ప్రాంతాల గురించి అడిగి తెలుసుకోవడమే కాకుండా, పోలీసుల పనితీరును మెరుగుపరుచుటకొరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియచేసినారు.. పట్టణంలోని ముఖమైన ప్రాంతాలను ఏఎస్పీ చైతన్య రెడ్డి ఐపీఎస్ తో కలిసి పరిశీలించారు..

## బిబిపేట మండల కేంద్రంలో
# శివాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్ర ప్రారంభం



**కామారెడ్డి ప్రజాజ్యోతి (బిబిపేట్) ప్రతినిధి మార్చి 10** బిబిపేట మండల కేంద్రంలో బస్టాండ్ వద్ద ప్రజల సౌకర్యార్థం శివాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించినట్లు కాంగ్రెస్ పార్టీ బిబిపేట మండల్ అధ్యక్షుడు సుతరి రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రానికి చుట్టుపక్కల విధివిధ గ్రామాల నుండి వివిధ పనుల నిమిత్తం ప్రజలు రాకపోకలు సాగిస్తారని వేసవిలో వారికి దాహార్తి నీ తీర్చేందుకు శివాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ చలివేంద్రం ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, తాసిల్దార్ సత్యనారాయణ, ఎస్సై ప్రభాకర్, బీబీపేట గ్రామపంచాయతీ కార్యదర్శి రమేష్, నాయకులు భూమగౌడ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పేద మహిళకు కుట్టు మిషన్ అందజేసిన శైలేష్ గుప్తా

– ఆర్థిక స్వావలంబనతోనే మహిళల అభివృద్ధి సాధ్యం



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 10.** కామారెడ్డి జిల్లా చెందిన మహిళకు కుట్టు మిషన్ అవసరమని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు ఆర్యవైశ్య నాయకులు వందనపు శైలేష్ గుప్తా ను సంప్రదించడంతో వెంటనే స్పందించి మనుగుల కుమారి కి కుట్టుమిషన్ ను హైదరాబాద్ లో అందజేయడం జరిగింది. ఈ సందర్భగా డాక్టర్ బాలు మాట్లాడుతూ మహిళల అభివృద్ధి ఆర్థిక స్వాలంబనతోనే సాధ్యమవుతుందని,వృత్తి నైపుణ్యాలు పెంపొందించుకుని ఉపాధి మార్గాలతో ఆర్థికంగా ఎదగాల్సిన అవసరం ఉందని అన్నారు.గతంలో కూడా మహిళల అభ్యున్నతి కోసం వారికి కుట్టుమిషన్లను అందజేసిన వందనపు శైలేష్ గుప్తా ను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆర్యవైశ్య మహిళా నాయకురాలు ఉప్పల శారద మాట్లాడుతూ పేద మహిళ కోసం కుట్టు మిషన్ అందజేయడం శైలేష్ గుప్తా కు ఉన్న సామాజిక బాధ్యతకు నిదర్శనమని ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడానికి ముందుకు రావాలని అన్నారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఉప్పల శారద కు ప్రత్యేక కృతజ్ఞతలను శైలేష్ గుప్తా తెలియజేశారు.

# అక్రమనియామకాలు రద్దు చేయాలి: పిడిఎస్‌యు డిమాండ్



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 10.** తెలంగాణ యూనివర్సిటీలో సౌత్ క్యాంపస్ మరియు మెయిన్ క్యాంపస్లలో వివిధ సబ్జెక్టు విభాగాలలో గెస్ట్ ఫ్యాకల్టీ నియామకాలు అక్రమ పద్ధతులు జరిగినాయి వెంటనే ఆ నియమకాన్ని రద్దుచేసి మరల నోటిఫికేషన్ విడుదల చేసి నియమ నిబంధనలు పరంగా నియామకం చేపట్టాల్సిందిగా పి డి ఎస్ యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పత్రిక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు జి. సురేష్ మాట్లాడుతూ,ఫిబ్రవరి 24 తేదీ నాడు తెలుగు,ఇంగ్లీష్, ఫార్మా సిటికల్, సోషల్ వర్క్ డిపార్ట్మెంట్లో గెస్ట్ ఫ్యాకల్టీ కొరకు నోటిఫికేషన్ యూనివర్సిటీ రిజిస్టర్ ద్వారా విడుదల చేశారన్నారు. కానీ ఇట్టి నోటిఫికేషన్ వారి డిపార్ట్మెంట్ నోటీసు బోర్డు మీద తప్ప పత్రిక ప్రకటన ఇవ్వకుండా గోప్యంగా ఉంచడం దుర్మార్గమన్నారు. పాఠశాల స్థాయిలో కూడా ఎటువంటి చిన్న నియామకం జరిగిన పత్రిక ప్రకటన ఇవ్వడం జరుగుతుందన్నారు. విశ్వవిద్యాలయంలో ఫ్యాకల్టీ రిక్రూమెంట్ జరుగుతున్న విషయం ఎవరికీ తెలియకుండా తమకు కావలసిన వారికి మాత్రమే ఇచ్చే విధంగా దొంగ చాటున నియామకం చేపట్టడం సిగ్గుచేటన్నారు. వెంటనే ఇట్టి నియమకం రద్దుచేసి మరల నోటిఫికేషన్ విడుదల చేసి పత్రిక ప్రకటన ద్వారా తెలియజేసి నియమ నిబంధనలు పాటిస్తూ అర్హులైన నిరుద్యోగులకు ఉద్యోగాలు అందే విధంగా భర్తీ చేయాల్సిందిగా డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జరగబోయే పరిణామాలకు తెలంగాణ యూనివర్సిటీ వీసీ,రిజిస్ట్రర్లు బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు.లేనిపక్షంలో జరగబోయే పరిణామాలకు తెలంగాణ యూనివర్సిటీ వీసీ,రిజిస్ట్రర్లు బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు దినేష్, జిల్లా సహాయ కార్యదర్శి కృష్ణ, జిల్లా నాయకులు శ్రీరామ్, వేణు ,రాకేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజులను బి.సి "డి" నుండి బీ.సీ "ఏ" మార్పు ఏమైంది ?

చిన్నకోడూర్, మార్చి 10 (ప్రజా జ్యోతి):
తరాలు మారిన ముదిరాజ్ ల తల రాతలు మారడం లేదని అనేక ప్రభుత్వాలు అయినా ఏ ఒక్క ప్రభుత్వం కూడా ముదిరాజ్ ల కు లాభం చేయలేదని. ఈ సందర్భంగా ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజ్ ల పట్ల రేవంత్ రెడ్డి సవతి తల్లి ప్రేమ చూపి ముదిరాజ్ లను బిసి డి నుండి బిసి ఏలోకి మారుస్తానని పీసీసీ అధ్యక్షునిగా మేనిఫెస్టోలో మా అంశాన్ని పొందుపరిచి ముఖ్యమంత్రి గా బాధ్యతలు



చేపట్టాక పూర్తిగా విస్మరించాడని ఇచ్చిన హామీని తుంగలో తొక్కడమే కాకుండా రాజకీయ పదవులలో కూడా ముదిరాజులకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని. నాలుగు ఎమ్మెల్సీ స్థానాలలో ఒక్కటి కూడా ముదిరాజులకు కేటాయించకపోవడం బాధాకరమని ముదిరాజ్ లను ఓటు బ్యాంకుగా వాడుకొని నిర్లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ముంచుతున్నాడని కనీసం చెరువులలో చేప పిల్లలు కూడా పోయలేదని. ఇప్పటికైనా ముదిరాజ్ లను బీసీ డీ నుండి బీసీ ఏలోకి మార్చకుంటే రాజకీయ పదవులలో స్థానం కల్పించకుంటే యుద్ధం ప్రకటిస్తామని అన్నారు.

## టెక్నో స్కూల్ పాఠశాలకు చెందిన స్కూల్ బస్సు బోల్తా

చిన్నకోడూర్ ,మార్చి 10 (ప్రజా జ్యోతి):
స్కూల్ బస్సు బోల్తా పడిన నలుగురు విద్యార్థులకు స్వల్పంగా గాయాలైన సంఘటన మండల పరిధి కొండంగల గుట్ట గ్రామ చివరలో సోమవారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... సిద్దిపేటకు చెందిన రావు టెక్నో స్కూల్



బస్సు సిద్దిపేట నుంచి స్కూల్ పిల్లలను గ్రామాల వారిగా దింపుకుంటూ పోతుందన్నారు. సలేంద్రి గ్రామం దాటుకొని కుండగలగుట్ట గ్రామ చివరలోకి బస్సు రాగానే అదుపుతప్పి రోడ్డు కిందికి పడిపోయిందఅన్నారు. అప్పటికే బస్సులో నలుగురు విద్యార్థులు మాత్రమే ఉన్నారు. వారికి స్వల్పంగా గాయాలైనాయి చికిత్సకు నిమిత్తం వారిని సిద్దిపేటకు తరలించినట్లు స్థానికులు తెలిపారు. స్థానికులు అక్కడికి వచ్చిన డ్రైవర్ ను ఎలా జరిగిందని ప్రశ్నించగా మద్యం మత్తులో ఏం మాట్లాడుతున్నాడో తెలియలేదన్నారు. అక్కనుండి డ్రైవర్ పారిపోయినట్లు స్థానికులు తెలిపారు. మద్యం సేవించి స్కూల్ బస్సు నడిపే డ్రైవర్ల పై అధికారులు కఠినంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరారు.

## ఆలయ ఈవో,అధికారుల నిర్లక్ష్యం వల్లే తప్పిదాలు

కొమురవెల్లి, మార్చి10 (ప్రజాజ్యోతి)
కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయ తాత్కాలిక సిబ్బంది ఫోన్ ఫే ద్వారా డబ్బులు వసూలు చేసి 500/- స్పెషల్ దర్శనం గుండా అక్రమంగా పంపుతున్నారు అని కొమురవెల్లి గ్రామ యువత ఆరోపించారు. గతంలో ఇలాంటి విషయాల్లో ఈవో జోక్యం చేసుకొని తగు చర్యలు తీసుకున్నారు అని గుర్తు చేశారు. వివిఐపి పాసులు కూడా ఇష్టారాజ్యంగా ఇస్తున్నారు అని, దీని వల్ల ఆలయ ఆదాయానికి గండి పడుతోందని తెలిపారు. చేతివాటం ప్రదర్శించిన తాత్కాలిక సిబ్బందిని వెంటనే విధుల నుంచి తొలగించి చర్యలు తీసుకోవాలని



డిమాండ్ చేశారు. కొమురవెల్లి ఆలయ ప్రాంగణంలోని డ్రైనేజీ ద్వారా మురుగునీరు వల్ల భక్తులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే మురుగునీరు నుంచి శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఆలయ అధికారులు నిర్లక్ష్యంతో కాకుండా విధులను బాధ్యతాయుతం నిర్వహించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కొమురవెల్లి గ్రామ యువత ఏర్పుల మహేష్, సనాధి కరుణాకర్, ఉప్పల వంశీ, దొడ్ల ప్రవీణ్, గజ్జె వెంకటేష్, మ్యాకల నిఖిల్, పాశం భరత్ తదితరులు పాల్గొన్నారు.

## తొలిగించిన జీపీ కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

కంగ్టి, మార్చి10(ప్రజాజ్యోతి)
కంగ్టి మండలంలోని పలుగ్రామలో విధులు నిర్వహిస్తున్న జీపీ కార్మికుల పేర్లను ఆన్లైన్ నుండి తొలిగించి పనికి వద్దన్నా పంచచాయతి కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని సీఐటీయు డివిజన్ నాయకులు కిందిదొడ్డి సతీష్ అన్నారు. సోమవారం ఆయన కార్మికులతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని పలుగ్రామాల్లో జీపీ కార్మికుల పేర్లు తొలిగించి ఇబ్బంది పెడుతున్న పంచాయతీ కార్యదర్సులు తమ ఇష్టరాజ్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. కార్మికులను తమ ఇష్టప్రకారం పనిలోనుంచి తియొద్దని తెలంగాణ ప్రభుత్వం సర్క్యూలర్ జరిచేసినప్పటికి కొంత మంది కార్యదర్సులు చట్ట వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నారని మండి పడ్డారు. కార్యదర్సులు తీసివేసిన వారి పేర్లను తిరిగి ఆన్లైన్ లో నమోదు చేసుకుని పనిలోకి తీసుకోవాలని, జిల్లా అధికారులు స్పందించి కార్మికులను న్యాయం చేయాలనీ అన్నారు. లేని యెడల మండల వ్యాప్తంగా కార్మికులను ఏకం చేసి సమ్మెచేస్తామని




హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు శివరాజ్, కార్మికులు పాల్గొన్నారు.

# కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారంగా శ్రీ రేణుక ఎల్లమ్మ ప్రసిద్ధి

## మంత్రి పొన్నం ప్రభాకర్ సొంత ఖర్చులతో పోచమ్మ ఆలయ నిర్మాణం

## దేవాలయ ఈవో కిషన్ రావు వెల్లడి

హుస్నాబాద్, మార్చి 10 (ప్రజా జ్యోతి): హుస్నాబాద్ పట్టణంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ





దేవాలయ సమీపంలో మంత్రి పొన్నం ప్రభాకర్ తన సొంత ఖర్చులతో సుమారు10 లక్షల వ్యయంతో నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో కిషన్ రావు తెలిపారు. శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ అభివృద్ధిలో భాగంగానే పోచమ్మ దేవాలయ నిర్మాణంకు సోమవారం భూమి పూజ నిర్వహించినట్లు సిద్దిపేట జిల్లా గ్రంధాలయ చైర్మన్ కేడం లింగమూర్తి తెలిపారు. మహాగణపతి పూజ, పుణ్య హవాచనం, వాస్తు పూజ, వాస్తు బలిహరణ, గణపతి హెూమం, వాస్తు హెూమం, దిశా హెూమం నిర్వహించి శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ రేణుక ఎల్లమ్మ, పోచమ్మ తల్లి దేవాలయాలు అతి పురాతనమైనవని వెల్లడించారు. ప్రతి ఏటా వైశాఖ పౌర్ణమి న శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర ప్రారంభమై నెల రోజులపాటు కొనసాగి జ్యేష్ట పౌర్ణమి రోజు ముగుస్తుందన్నారు. ఈనెల మార్చి 12వ తేదీన శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర ప్రారంభమవుతుందని, కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా అమ్మవారు ప్రసిద్ధి చెందిందన్నారు. ఈ జాతరకు తెలంగాణ రాష్ట్రం నుండే కాక మహారాష్ట్ర, కర్ణాటక ఇతర రాష్ట్రాల నుండి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి అమ్మవారిని దర్శించుకొని, మొక్కలు చెల్లించుకుంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ గౌడ్ , సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ బంక చందు, మాజీ కౌన్సిలర్లు చిత్తారి పద్మ రవీందర్, పున్న లావణ్య సది, వల్లపు రాజు, సరోజన, మాజీ చైర్మన్ లు లక్ష్మీనారాయణ గౌడ్, పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్, గీత పారిశ్రామిక సహకార సంఘం సొసైటీ అధ్యక్షులు పూదరి వరప్రసాద్ గౌడ్, డైరెక్టర్ పెరమండ్ల నర్సాగౌడ్, గౌడ సంఘం నాయకులు పూదరి శ్రీనివాస్ గౌడ్, పచ్చిమట్ల శ్రీకాంత్ గౌడ్, మాటూరి గోపి గౌడ్ , పచ్చిమట్ల నరేష్ గౌడ్ , బొమ్మగాని సది గౌడ్ , వివిధ పార్టీ నాయకులు ఆకుల వెంకట్, హసన్, బూరుగు కృష్ణస్వామి, బొంగోని శ్రీనివాస్ గౌడ్, పిల్లి తిరుపతి, కేశవేణి రమేష్ , పెరుమాండ్ల మల్లా గౌడ్, మార్క అనిల్ గౌడ్, గట్టు రాములు, కుమార్, రమేష్, నాయిని రజిత, కొత్తపల్లి అశోక్, దొడ్డి శ్రీనివాస్, కవ్వ వేణుగోపాల్ రెడ్డి, ఆలయ సిబ్బంది అర్చకులు పరమేశ్వర్, కుమార్, రమేష్, హనుమంతు, శంకరయ్య, రాజు, పురప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో ఖజానా ఖాళీ..!

- పెరుగుతున్న అప్పులు
- భారమవుతున్న నిర్వహణ
- నెత్తి పట్టుకుంటున్న కార్యదర్శులు
- మౌళిక వసతుల నిర్వహణకు కటకట
- చుట్టపు చూపుగా ప్రత్యేకాధికారులు
- దిక్కుతోచని స్థితిలో పంచాయతీల తీరు

జహీరాబాద్, మార్చ్ 10( ప్రజా జ్యోతి న్యూస్ )
ఝరాసంగం మండల్ నియోజక వర్గంలోని గ్రామ పంచాయతీలలో నిధులు లేక" ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టు మిట్టాడుతున్నాయి. ఇప్పటికే చేపట్టిన పనులకు బిల్లులు రాక కోట్ల రూపాయలు పెండింగ్లో ఉన్నాయి. కనీసం పారిశుధ్య సిబ్బందికి జీతాలు ఇవ్వడా నికి కూడ పంచాయతీల్లో చిల్లిగవ్వలేదు.సర్పంచుల పదవీ కాలం ముగిసి ప్రత్యేకాధికా రుల పాలనలోకి వెళ్లిన పంచాయతీలకు ఇప్పుడు ఈ ఆర్థిక భారం పెను సవాల్ గా మారింది. పాలకీవర్గాలు లేని




పంచాయి తీల్లో బాధ్యతల భారం కార్యదర్శులకు తలనొప్పిగా మారింది. ప్రస్తుతం పంచాయతీ పాలనలో తామే కీలకం కావడంతో కార్యదర్శులు అడక త్తెరలో పోకచెక్కలా నలిగిపోతున్నారు. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు. పంచాయతీల్లో పనులకు అవసరమైన నిధులు లేక సొంతంగా ఇంకెంతకాలం ఖర్చులు భరించాలో తెలియక తల పట్టుకుంటున్నారు. ప్రత్యేక ఏర్పాట్లకు నిధులు తప్పనిసరి. ఈ పరిస్థితి మూలిగే నక్కపై తాటి పండు పడ్డట్టు మారడంతో కార్యదర్శులు ఆవేదం వ్యక్తం చేస్తున్నారు.




పంచాయతీలో ప్రతి పని అర్థికప రమైన అంశమే, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి సకాలంలో నిధులు అందక ఆర్థిక ఇబ్బందులతో గ్రామపంచాయతీ కార్య దర్శులు నలిగిపోతున్నారు. పంచాయ తీలలో నిధులు లేక కార్యదర్శులే 2 సంత్సరాల నుండి ఆర్థిక భారాన్ని మోస్తున్నారు. దీంతో తప్పనిసరి పీరి స్థితుల్లో అప్పులు చేసి పంచాయితీ బాధ్యత నిర్వహిస్తూ ఉ న్నారు. పంచాయతీల స్థాయిని బట్టి నెలకు రూ. 50 వేల నుండి లక్ష రూపాయల నిధులు అవసరం పడుతున్నాయి. గత కొంత కాలంగా ఈ భారం అంతా పంచాయతీ కార్యదర్శులు నెట్టు కొస్తున్నారు. పంచాయతీ కార్మికులకు కొన్ని నెలల నుంచి జీతాలు రాకపోవడం తో వారిని సముదాయించి పనిచేయించ దానికి కార్యదర్శులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత సంవత్సరం జనవరి నెలాఖరులో పంచాయతీ పాలకవర్గం పదవీకాలం ముగియగా ప్రభుత్వం ప్రత్యేకఅ ధికారులను నియమించిన సంగతి తెలిసిందే. ఇతర శాఖలో కీలకంగా ఉన్న గెజిటెడ్ అధికా రులకు అదనపు బాధ్యతలు అప్పగించడంతో వారు తీరిక దొరికినప్పుడే గ్రామాలకు వెళ్లి వస్తున్నారు. కార్యదర్శులకు సలహాలు సూచనలు ఇవ్వడానికి పరిమితం అవుతు న్నారు. ట్రాక్టర్లకు అవసరమైన డీజిల్ తోపాటు పల్లె ప్రకృతి, పనులు పారిశుద్ధ్య నిర్వహణ, చెత్త డంపింగ్ యార్డులు, స్మశాన వాటిక, నిర్వహణ వాటర్ ట్యాంకుల క్లోరినే షన్, బాధ్యత లను పంచాయతీ కార్యదర్శులు నిర్వ హిస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయమై దృష్టిలో పెట్టుకొని పంచాయితీ నిధులను వెంటనే విడుదల చేయాలని కార్యదర్శులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## కేంద్రీయ విద్యాలయంలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

జహీరాబాద్, మార్చ్ 10( ప్రజా జ్యోతి న్యూస్ )




ఝరసంగం లోని కేంద్రీయ విద్యాలయంలో ఒకటవ తరగతిలో ప్రవేశం కోసం దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపల్ బేబీ సింగ్ ఆదివారం తెలిపారు. కేంద్రీయ విద్యాలయాల సంఘటన్ (కేవీఎస్) 2025 -26 సంవత్సరానికి సంబంధించి అడ్మిషన్ నోటిఫికేషన్ విడుదల చేసింది. బాల్వాటిక -1, 2, 3(ప్రీ ప్రైమరీ)తో పాటు, ఒకటో తరగతి నుంచి ఇంటర్ మొదటి సంవత్సరం వరకు అడ్మిషన్లు నిర్వ హించనున్నారు. బాల్వా టికా క్యాటగిరీ తప్ప మిగిలిన తరగతుల సీట్లను అందుబాటులో ఉన్న ఖాళీల ఆధారంగా భర్తీ చేస్తారు. భద్రతా దళాలు, కేంద్ర ప్రభుత్వం, ప్రభుత్వరంగ సంస్థలు, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు అలాగే ఏక సంతానంగా ఆడపిల్లలు ఉన్నవారికి ప్రాధాన్యం ఇస్తారు. దరఖాస్తుల దాఖలకు ఈ నెల 21న చివరి తేదీ. ఆ తరువాత నాలుగైదు రోజుల్లో ఎంపికైన వి ద్యార్థుల జాబితాను ప్రకటిస్తారు. కేంద్రీయ విద్యాలయ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకో వచ్చు. పూర్తి వివరాల కోసం https://kvsangathan.nic.in/en/ వెబ్సైట్ చూడవచ్చు.

## ప్రజావాణి అర్జీలకు...

- గుణాత్మక పరిష్కారం చూపాలి
- టైం బౌండ్ లో ఫిర్యాదులు , వినతులు పరిష్కరించాలి.
- 60 దరఖాస్తులు స్వీకరణ
- లిజిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ (ప్రజాజ్యోతి), 10 మార్చి-2025,
ప్రజావాణి అర్జీలకు...గుణాత్మక పరిష్కారం ( క్వాలిటీ అఫ్ డిస్పొసల్) చూపాలనీ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రభుత్వ జిల్లా అధికారులకు సూచించారు. టైం బౌండ్ లో ప్రజా ఫిర్యాదులు , వినతులు పరిష్కరించాలన్నారు. మెదక్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం



కాన్ఫరెన్స్ హాల్లో ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ భుజంగరావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్ డిఓ పిడి శ్రీనివాసరావు లతో కలిసి ప్రజల నుంచి కలెక్టర్ ఫిర్యాదులు, వినతులు స్వీకరించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల ను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, పరిష్కరించాలని సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆదేశి%శీ%చారు. ప్రజావాణికి (60) దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ వెల్లడించారు. దరఖాస్తులు పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలన చేస్తూ పరిష్క రించాలని అధికా రులకు సూచించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ నియోజక వర్గంలో...

- 200 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు
- అంతర్జాతీయ స్థాయి విద్యా ప్రమాణాలతో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్
- భవన నిర్మాణం కోసం 20-25 ఎకరాల భూ సేకరణకు జిల్లా కలెక్టర్ కు ఆదేశాలు
- మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్

మెదక్ (ప్రజాజ్యోతి)
మెదక్ నియోజక వర్గంలో 200 కోట్ల రూపాయల నిధులతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు అయినట్లు మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మెదక్ జిల్లా అభివృద్ధిలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో ప్రత్యేకంగా మాట్లాడి నియోజక వర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు కోసం దాదాపు 200 కోట్ల రూపాయల నిధులను విడుదల చేయించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ భవన నిర్మాణంను 20-25 ఎకరాల స్థలంలో నిర్మించనున్నట్లు పేర్కొన్నారు. 20-25 ఎకరాల స్థలం కోసం జిల్లా కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అదే విధంగా విద్యార్థులకు చదువుతో పాటు స్కిల్స్ డెవలప్ మెంట్స్ ఎంతగానో ఉపయోగకరం అని ఆయన అన్నారు. స్కిల్ డెవలప్ మెంట్స్ వల్ల ఎంతో మేలు జరుగుతుందని ఆయన తెలిపారు. ఇలాంటి స్కూల్స్ దేశంలో ఎక్కడా లేవన్నారు. 20-25 ఎకరాల్లో అన్ని వసతులతో స్కూళ్లను నిర్మిస్తామని, టీచింగ్ స్టాఫ్ కూడా అక్కడే ఉండేలా ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు.



అంతర్జాతీయ స్థాయి విద్యా ప్రమాణాలతో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఉ ండబోనున్నాయన్నారు. ఇంటిగ్రేటెడ్ స్కూళ్లలో డిజిటల్ పాఠాలు ఉ ంటాయని పేర్కొన్నారు. ప్రైవేట్ స్కూళ్లలో చదవలేని పిల్లలకు..కార్పొరేట్ స్థాయి వసతులతో విద్య అందిస్తామని పేర్కొన్నారు. రాష్ట్ర విద్యారంగంలో ఇది విప్లవాత్మక నిర్ణయమని చెప్పారు. ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులున్నా.. ప్రజల జీవన స్థితిగతులు మార్చడం కోసమే ఈ నిర్ణయం ప్రభుత్వం తీసకుందని ఆయన పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పశువుల పాకల్లో పాఠశాలలు ఏర్పాటు చేసిందని ఆయన విమర్శించారు. పేద బడుగు బలహీన వర్గాలకు మేలు చేసే దిశగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు.

## అణగారిన వర్గాల అక్షర దీపం సావిత్రీ బాయి పూలే

### -వర్ధంతి సందర్భంగా బిఆర్ఎస్ శ్రేణుల ఘన నివాళులు

అందోలు, మార్చ్10 (ప్రజాజ్యోతి):
కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి, ఆధునిక విద్య ద్వారానే అనగారిన వర్గాల విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన అక్షర దీపం సావిత్రీ బాయి పూలే అంటూ సావిత్రిబాయి వర్ధంతి సందర్భంగా బిఆర్ఎస్ శ్రేణులు జోగిపేటలో వారికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎఎంసీ మాజి చైర్మన్ డి బి నాగభూషణం, నాయకులు కరుణాకర్ మాట్లాడుతూ భారత దేశ తొలి మహిళా ఉ పాధ్యాయురాలైన సావిత్రీ బాయి మహిళా సాధికారిత గురించి, మహిళలు విద్యావంతులు కావాలని, మహిళలందరూ విద్యను నేర్చుకొనవలసిన ఆవశ్యకత గురించి ప్రజల్లో చైతన్యాన్ని నింపుతూ విస్తృత సేవ చేసిన గొప్ప మానవతా మూర్తి సావిత్రి బాయి. తన భర్త మహాత్మా జ్యోతి రావు పూలే గారితో కలిసి బాలికల పాఠశాలలను ఏర్పాటు చేసింది. అణగారిన వర్గాల మహిళల హక్కుల కోసం




పోరాడింది. వారిని విద్యావంతులను చేయడంలో విశేష కృషి చేసింది. స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలి తరం ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే అంటూ ఆ మహనీయురాలి సేవలను కొనియాడారు. నేటి యువతరం సావిత్రిబాయి పూలే ఆశయాలను కొనసాగించాలని ఆ మహనీయుల సేవలను స్మరించుకొంటూ సమాజంలోని అసమానత్వాలను రూపుమాపే దిశగా అందరూ ప్రయత్నించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు చాపల వెంకటేశం, అరే సురేష్ శ్రీధర్ రెడ్డి, దాసరి దుర్గేశ్, పరిపూర్ణం, లక్ష్మణ్, నర్సింహా రెడ్డి, సంజీవయ్య, వెంకటేష్, బాజి, రత్నం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లయోలా మోడల్ స్కూల్ 35వ వార్షికోత్సవ వేడుకలు



**అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి10 (ప్రజా జ్యోతి) :** పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ కుంట్లూరు పరిధిలోని లయోలా మోడల్ స్కూల్ 35వ వార్షికోత్సవ వేడుకలు కుంట్లూరులో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్, రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షుడు సామ రంగారెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ సుపరిశీలితమైన విద్య విద్యార్థులకు ఉన్నత భవిష్యత్కు బలమైన పునాది వేస్తుందని అన్నారు. విద్యార్థుల ప్రతిభను వెలికితీయడానికి వారిలో నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి లయోలా మోడల్ స్కూల్ చేస్తున్న కృషిని ప్రశంసించారు. స్కూల్ కరస్పాండెట్ కొత్త రవీందర్ గౌడ్ మాట్లాడుతూ లయోలా హైస్కూల్ గత 35 సంవత్సరాల వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని మా స్కూల్లో చదివిన ఎంతోమంది విద్యార్థులు డాక్టర్లు, టీచర్లు,పోలీస్ ఆఫీసర్లు కావడం చాలా అభినందనీయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలోహయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి. నాగరాజు గౌడ్,హయత్ నగర్ మనసురాబాద్ డివిజన్ల కార్పొరేటర్లు కళ్లెం నవజీవన్ రెడ్డి కొప్పుల నర్సింహారెడ్డి,పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ వైస్ చైర్ పర్సన్ మాజీ చామ సంపూర్ణ విజయ శేఖర్ రెడ్డి,టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఈదమ్మల బలరాం,మాజీ కౌన్సిలర్ జోర్కా శ్రీరాములు,జోర్క రాము, స్కూల్ కరస్పాండెంట్ కొత్త రవీందర్ గౌడ్, చైర్మన్ కొత్త అభినందన్ గౌడ్, తారుమతిపేట్ పేట బ్రాంచ్ ప్రిన్సిపాల్ ప్రహర్ష గౌడ్, హెడ్మాస్టర్ శైలజ ఈ కార్యక్రమంలో పాల్గొని, వార్షిక ప్రగతిని తెలియజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అంతేకాకుండా విద్యార్థులకు వివిధ విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి పురస్కారాలు అందజేశారు. పాఠశాల అభివృద్ధిలో తోడ్పడుతున్న తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ వేడుకలు విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రముఖులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో సాదు శ్రీనివాస్, జోర్కా జగన్ ముదిరాజ్, నక్క రాజేష్ గౌడ్ పూర్వ విద్యార్థులు, స్థానిక కౌన్సిలర్లు నాయకులు, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు బృందం, స్కూలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణికి 57 దరఖాస్తులు




**సంగారెడ్డి, మార్చ్ 10, ప్రజాజ్యోతి న్యూస్ ప్రతినిధి :** జిల్లాలో ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సూచించారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దరఖాస్తు దారులు 57 దరఖాస్తులను తమ సమస్యల పరిష్కారం కోసం సమర్పించారు. రెవెన్యూ శాఖ 25 ,సర్వే ల్యాండ్ 07, పౌర సరఫరాల శాఖ 02, మార్క్ ఫెడ్ 01, పంచాయతీ %ఇ% పి టి విభాగం 04, పంచాయతీరాజ్ 02, మున్సిపల్ 04, వెల్ఫేర్ డిపార్ట్మెంట్ 09, విద్యాశాఖ 02, వ్యవసాయ శాఖ 01, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి మాట్లాడుతూ ప్రతి అర్జీపై తక్షణ చర్యలు తీసుకుని సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉండాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే, ప్రజల ప్రధాన సమస్యలపై పూర్తి దృష్టి పెట్టి, పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి, డీ.ఆర్.ఓ పద్మజ రాణి, వివిద శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రత్యేక అవసరాల పిల్లలకు అన్ని రకాల సౌకర్యాలు కల్పనకు కృషి

- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు
- ప్రత్యేక అవసరాల పిల్లలకు విద్య ఫిజియోథెరపీ ఇంటి వద్దనే విద్యా సహాయ ఉపకరణాలు
- ప్రత్యేక అవసరాల పిల్లలకు ఉపకార వేతనాల మంజూరు
- 102 మంది ప్రత్యేక అవసరాలు పిల్లలకు ఉపకారణాలు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్

**సంగారెడ్డి, మార్చ్ 10, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :** ప్రత్యేక అవసరాల పిల్లలు సాధారణ పిల్లలతో పాటు విద్యను అభ్యసించేలా అనేక రకాల కార్యక్రమాలు జిల్లాలో చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. సోమవారం సంగారెడ్డి పట్టణం, సంజీవ్ నగర్ కాలనీ లోని భవిత సెంటర్ లో జిల్లా విద్యాశాఖ సమగ్ర శిక్ష పథకం, అలిమ్కో సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాల పిల్లలకు ఉచిత సహాయ ఉపకరణాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. జిల్లాలోని అన్ని పాఠశాలల్లో చదువుతున్న ప్రత్యేక అవసరాలు గల పిల్లలకి అన్ని రకాల సౌకర్యాలు ప్రత్యేక విద్య ఫిజియోథెరపీ ఇంటి వద్దనే విద్య సహాయ ఉపకారణాలు ప్రత్యేక ఉపకార వేతనాలు అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు జిల్లాలోని అన్ని మండలాలలో దివ్యాంగ విద్యార్థులకు అన్ని రకాల సేవలు సమగ్ర శిక్ష పతకం విద్యాశాఖ ఆధ్వర్యంలో అందిస్తున్నట్లు తెలిపారు. మండల కేంద్రాలలోని మండల వనరుల కేంద్రంలో ప్రత్యేక అవసరాల పిల్లల కోసం ప్రతి వారం ఫిజియోథెరపీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రత్యేక అవసరాల పిల్లలు సాధారణ పిల్లల వలె చదువుకునేలా అన్ని రకాల చర్యలు చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలో వివిధ మండలాలకు చెందిన గుర్తించిన 102 మంది ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు వివిధ రకాలకు చెందిన 214 సహాయ ఉపకారణాలను కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ప్రత్యేక అవసరాల పిల్లలకు సహా అందించిన సహాయ ఉపకరణాలలో వీల్ చైర్లు, ట్రై సైకిల్లు, చెవిటి మిషన్, రోలాటర్, టిఎల్ఎం కిట్లు మొదలైనవి ఉన్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భవిత కేంద్రాల ద్వారా విద్యార్థులకు స్కిల్ డెవలప్మెంట్, కనీస స్థాయి సామర్థ్యాలు పెంపొందించడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష జిల్లా కోఆర్డినేటర్ వెంకటేశం, మండల విద్యాధికారి విద్యాసాగర్, వివిధ మండలాల సమగ్ర శిక్ష ప్రత్యేక ఉపాధ్యాయులు, ఉపకరణాలు పొందిన విద్యార్థులు విద్యార్థులు, తల్లిదండ్రులు అర్హత పొందిన ప్రత్యేక అవసరాలు గల పిల్లలు పాల్గొన్నారు.



## ప్రతాప్ రెడ్డి లేఅవుట్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్కి కాలనీ సమస్యలపై వినతి పత్రం



**కుత్బుల్లాపూర్ మార్చి 10 (ప్రజా జ్యోతి) :** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, పెద్ద అంబర్ పేట మున్సిపాలిటీ 5 వార్డు పరిధిలోని ప్రతాపరెడ్డి లేఔట్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డిని కలిసి తమ కాలనీలో ఉన్న సమస్యలపై ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి సంతకం చేసిన వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం కాలనీ ప్రెసిడెంట్ మాట్లాడుతూ తమ కాలనీ లో మంచినీరు మురుగునీటి (అండర్ డ్రైనేజ్) మరియు వీధిలైట్లు, సిసి రోడ్ల సమస్య తీవ్రంగా ఉన్నదని, చాలా రోజులుగా తమ కాలనీ వాసులు మౌలిక వసతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని త్వరగా తమ సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి (సంతకం) ఆమో దించిన వినతి పత్రాన్ని కమిషనర్కు అందజేశామని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ కూడా తమ కాలనీ సమస్యలు పరిష్కరించడానికి సానుకూలంగా స్పం దించారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ యాస శోభ రెడ్డి జనరల్ సెక్రటరీ ప్రహ్లాద్ ట్రెజరర్ రమేష్ ఈసీ మెంబర్ తరుణ్, యానాలలింగారెడ్డి నరసింహ, రవీందర్ రెడ్డి, కాలనీ వాసులు, తదితరులుపాల్గొన్నారు.

## కల్మషం లేనిది అమ్మ ప్రేమ

- మందకృష్ణ మాదిగ
- ప్రజా ఉద్యమ కారునికి జన్మనిచ్చిన లలితమ్మ : జాజుల శ్రీనివాస్ గౌడ్
- వెలకట్టలేనిది అమ్మ ప్రేమ : కొలాన్ హనుమంత రెడ్డి
- గొప్ప ఉద్యమకారునికి ఊపిరి లూధినది లలితమ్మ : మాజీ మేయర్ బొంతు రామ్మోహన్
- పాల్గొన్న జర్నలిస్టు నేతలు మారుతి సాగర్ విద్యా వెంకట్ ఇస్మాయిల్




**కుత్బుల్లాపూర్ మార్చ్ 10(ప్రజా జ్యోతి) :** ప్రజావాగ్గేయకారుడు ఉద్యమ నేత దరువు అంజన్న మాతృమూర్తి కీర్తిశేషులు లలితమ్మ దశదిన కార్యక్రమం గాజులరామారం డివిజన్ ద్వారక నగర్ లో జరిగింది. ఈ సందర్భంగా పలువురు నేతలు కీర్తిశేషులు కమ్మరి లలితమ్మకు పాటల నివాళి సభలో పాల్గొని లలితమ్మ చేసిన సేవలను కొనియాడారు అమ్మ గొప్పదనాన్ని వర్ణించారు. ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ కల్మషం లేనిది అమ్మ ప్రేమని నిజాయితీకి మారుపేరు తల్లేనని, తన నిజ జీవితంలో తన తల్లితో జరిగిన కొన్ని సన్నివేశాలని సభకు తెలియజేశారు, దరువు అంజన్న వాస్తవానికి బీసీ సమాజానికి సంబంధించిన కమ్మరి కులంలో పుట్టిన బిడ్డని దరువు అనే ఉద్యమ సంస్థనే తన ఇంటిపేరుగా మార్చుకొని కుల నిర్మూలనకు నాంది పలికారని దరువు అంజన్న గొప్పతనాన్ని కొనియాడారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గొప్ప వాగ్గేయ కారుడు, ప్రజా ఉద్యమకారుడు అంజన్నను మన సమాజానికి అందించిన ఖ్యాతి కీర్తిశేషులు లలితమ్మకి దక్కుతుందని ఆయన కొనియాడారు, అమ్మ ఆరుగురు బిడ్డలకు ఒక కొడుకుకు జన్మనిచ్చి ఎంతో కష్టపడి యోగ్యులను చేసిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. గ్రేటర్ హైదరాబాద్ నగర మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ మాట్లాడుతూ దరువు అంజన్న నా సహ ఉద్యమకారుడని తెలంగాణ ఉద్యమ కాలంలో ఎన్నో త్యాగాలను చేశాడని, ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా ఓయూ జాక్ చైర్మన్గా తెలంగాణ తీసుక రావడంలో క్రియాశీలక పాత్ర అంజన్నది అని ఇంత గొప్ప ఉద్యమకారునికి జన్మనిచ్చిన లలితమ్మ కు ఆయన అశ్రునివాళి అర్పించారు. కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలాన్ హనుమంత రెడ్డి మాట్లాడుతూ వెలకట్టలేనిది అమ్మ ప్రేమని అమ్మ ఎంత కష్టపడైనా బిడ్డల యోగక్షేమాలను చూస్తుందని వారు బాధపడితే తట్టుకోలేదని అమ్మ గొప్పతనాన్ని తెలియజేశారు, కీర్తిశేషులు కమ్మరి లలితమ్మకు పాటల నివాళి సాంస్కృతిక స్మృతి సమ్మేళనం పేరున సంతాప సభ జరిగింది ఈ సందర్భంగా రాష్ట్రం నలుమూలల నుండి విచ్చేసిన పేరొందిన గొప్ప గొప్ప కళాకారులు తమ పాటలచే అమ్మ గొప్పతనాన్ని వివరించి చెబుతూ అందరిని శోకతప్త సముద్రంలో ముంచారు, ఈ స్మృతి సమ్మేళనంలో కళాకారులు గంగపుత్ర నర్సింగ్, కోదారి శ్రీనివాస్,జడల రమేష్, గజ్వేల్ వేణు,నల్గొండ నరసన్న, అల రవి, మానుకోట ప్రసాద్, మోహన్ బైరాగి, నేర్నాల కిషోర్, చక్రాల రఘు, ఆజాద్, షేక్ బాబా, అనువోజు వెంకటేశం, నకరికంటి కిరణ్, పాలమూరు గోపాల్, శైలజ,అంజలి, పేరాల యాదగిరి, జనగామ ప్రతాప్, మాపల్లె శంకర్, వెంకటాచారి, యాకన్న, రమేష్, రాజు, హనుమంతు, బాలు, ప్రవీణ్, డోలక్ చిన్న శివ, ఫ్యాడ్ సంపత్, కీబోర్డ్ నారాయణ, బుల్లెట్ వెంకన్న, కొంద్ర కుమార్, గజ్జల శ్రీనివాస్,సాయిద్, అనిల్ తదితర పాల్గొన్నారు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవింద్ నరేష్, శ్రావణ్, టి యు డబ్ల్యూ జే రాష్ట్ర నాయకులు మారుతి సాగర్, సూర్య దినపత్రిక బ్యూరో ఇంచార్జ్ విద్యా వెంకట్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంటి రెడ్డి పున్నారెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు చిరుమర్తి రాజు, బొట్టు సంజీవరెడ్డి, నర్సింగారావు, రూబెన్, తెలంగాణ ఉద్యమకారుడు తెలంగాణ విఠల్, టెమ్జు రాష్ట్ర అధ్యక్షులు ఇస్మాయిల్ భాయ్, సాయి అలేఖ్య సోషల్ ఆర్గనైజేషన్ చైర్మన్ అరుణ, వేల్పూరి కామేశ్వరరావు,సత్యం రెడ్డి మల్లారెడ్డి కాలనీ శ్రీరామ్ నగర్ కాలనీ యండమూరి ఎంక్లేవ్ జాస్మిన్ గార్డెన్ తదితర కాలనీవాసులు పాల్గొన్నారు, అఖిల భారతీయ విశ్వకర్మ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ అన్న,వేణు,సామాజిక బీసీ ఉద్యమకారులు బత్తుల సిద్దేశ్వర్, నరహరి, జంగిరి ఇందిరా సుధాకర్, తిరుపతన్న, అన్న టీయూడబ్ల్యూజే మేడ్చల్ జిల్లా నాయకులు సుగ్రీవు, భూమి శ్రీనివాస్, వి6 లక్ష్మణ్, దిశా భూమన్న, సూర్య నాగరాజ్, ప్రభాకర్, దామోదర్ రెడ్డి, టీయూడబ్ల్యూజేఎఫ్ నాయకులు బాల్రాజ్, సాయిరాజ్,కుమార్, కూరాకుల నరసింహ, నర్సింగ్ యాదవ్, గుట్ట నర్సింగ్, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 31 లోగా ఎల్ఆర్ఎస్ డబ్బులు చెల్లించిన వారికి 25 శాతం రాయితీ

- రాయితీపై ప్రతి ఒక్క దరఖాస్తుదారుకు సమాచారం ఇవ్వాలి
- అధికారులు బృందాలుగా ఏర్పడి క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి ఎల్ఆర్ఎస్కు ఆమోదించాలి
- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు




**సంగారెడ్డి , మార్చ్ 10, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :** మార్చు 31వ తేదీలోగా ఎల్ఆర్ఎస్ డబ్బులు చెల్లించిన వారికి 25 శాతం రాయితీ వర్తిస్తుందని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. సోమవారం కలెక్టరేట్లోని ఆడిటోరియంలో జిల్లాలోని ఆర్డీవోలు,ఎంపీడీవోలు ,తహసిల్దారులు, మున్సిపల్ కమిషనర్లు, పంచాయతీ కార్యదర్శులు, ఇరిగేషన్ అధికారులు, పంచాయతీరాజ్ అధికారులు, లేఅవుట్ డెవలపర్ లతో ఎల్ఆర్ఎస్ విధానంపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. గతంలో ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు ఈనెల 31వ తేదీ లోపల ఎల్ఆర్ఎస్ డబ్బులు చెల్లిస్తే 25% వర్తిస్తుందని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. ఇప్పటివరకు ఎల్లారస్ కోసం వచ్చిన దరఖాస్తులను అధికారులు పరిశీలన జరిపి వార్డుల వారీగా, గ్రామాల వారీగా విభజించాలన్నారు. వచ్చిన దరఖాస్తులు వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని దరఖాస్తుదారులకు ఫోన్ చేసి ఈ నెల 31 తేదీలోగా దరఖాస్తు చేసుకుంటే వచ్చే రాయితీ వివరించాలన్నారు. జీవో నెంబర్ 131 మున్సిపల్ చట్టం ప్రకారం మున్సిపల్ పరిధిలో అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన ప్లాట్లు ,లేఔట్ల లలో ఉన్న దరఖాస్తుదారులకు నూతన ఎల్లారస్ విధానంపై అవగాహన కల్పించి 31 లోగా డబ్బులు చెల్లించలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఇరిగేషన్ అధికారులు మున్సిపల్ అధికారులు పంచాయతీరాజ్ అధికారులు బృందాలుగా ఏర్పడి ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను క్షేత్ర స్థాయిలోకి వెళ్లి పరిశీలన చేయాలన్నారు. దరఖాస్తుదారుడు సమర్పించిన అన్ని వివరాలు సరిగా ఉంటే వెంటనే సంబంధిత దరఖాస్తుదారకు సమాచారం అందించి ఎల్లారీస్ డబ్బులు కట్టించేలా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. దరఖాసుదారుడు తన డాక్యుమెంట్లో %ఉష్టఐ% కోసం ఎంత దరఖాస్తు చేసుకున్నాడు, క్షేత్రస్థాయిలో ఎంత అందుబాటులో ఉంది అన్న వివరాలు అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన జరిపి నిర్ధారించుకోవాలన్నారు .క్షేత్ర స్థాయిలో ఉన్న స్థలం డాక్యుమెంట్ లో ఉన్న స్థలం సరిపోలిస్తే వెంటనే ఎల్ఆర్ఎస్ డబ్బులు చెల్లించడానికి అనుమతి ఇవ్వాలని డబ్బులు చెల్లించి తమ స్థలాలను క్రమబద్ధీకరించుకునేలా లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. మున్సిపాలిటీలలో వార్డు అధికారులు, ఇరిగేషన్ అధికారులు ,రెవెన్యూ సిబ్బంది, కంప్యూటర్ ఆపరేటర్లుతో ఒక బృందంగా ఏర్పడి పరిశీలన జరపాలని అన్నారు. మార్చి 31 లోగా ఎల్ ఆర్ఎస్ డబ్బులు పూర్తిగా చెల్లించిన వారికి రాయితీ వర్తిస్తుందన్నారు. ఈరాయితీని సద్వినియోగం చేసుకొని ఇలా దరఖాస్తుదారులందరూ ప్రయోజనం పొందేలా అధికారులు వారికి దరఖాస్దారులకు అవగాహన కార్యక్రమాలు కల్పించాలని ,ఫోన్ ద్వారా సమాచారం అందించాలని కలెక్టర్ సూచించారు. ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులన్నీ క్షేత్ర స్థాయి పరిశీలన జరిపి ఎల్ఆర్ఎస్ డబ్బులు చెల్లించిన వారు ఎంతమంది అన్న వివరాలు ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలని అధికారులకు సూచించారు. అధికారుల క్షేత్రస్థాయి పర్యటనలు ఏవైనా సమస్యలు తలెత్తితే ఉన్నతాధికారులకు సలహాలు సూచనలు పాటించి పరిష్కరించాలని అధికారులు సూచించారు. ఎల్ఆర్ఎస్ ధరఖాస్తుదారులకు హెల్ప్ డేస్క్యియాపర్పాటు చేయాలన్నరు. మున్సిపల్ కమిషనర్లు తాసిల్దార్ లు ఆర్డీవోలు , ఎంపీడీవోను ఎంపీడీవోలు ఎప్పటికప్పుడు గ్రామాలలో మున్సిపాలిటీలలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన కార్యక్రమంలో తనిఖీ చేసి అరులందరికీ ఎల్లారీస్ వర్తించేలా చర్యలు తీసుకోవాలన్నారు. లేఅవుట్ డెవలపర్లు అనుమతులేని వెంచర్లలో ప్లాట్లు కొన్నవారికి ఎల్లారస్ చెల్లించేలా చూడాలన్నారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని అనుమతి లేని ప్లాట్లు లేఔట్లలో స్థలాలు కొన్నవారు వినియోగించుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి, ట్రైనీ కలెక్టర్ మనోజ్, జెడ్ పి సి ఇ ఒ జానకి రెడ్డి, జిల్లా రిజిష్టర్ సుబ్బలక్ష్మి, డిపిఒ సాయి బాబా, ఆర్ డి ఓలు, మున్సిపల్ కమిషనర్లు, తాసిల్దార్లు, ఎంపీడీవోలు, లేఅవుట్ డెవలపర్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



**పరిగి, మార్చి 10 (ప్రజాజ్యోతి) :** పరిగి పట్టణంలో శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం 38వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం రెండవ రోజు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి ఉత్సవాలలో భాగంగా హోమాలు, లక్షతులసి అర్చనలు, శ్రీ చండీ హోమం, సాముహిక కుంకుమర్చన, పూజ కార్యక్రమాలలో డిసిసి ఉపాధ్యక్షులు లాల్ కృష్ణ, ప్రసాద్ చిన్న నరసింహులు, కురుమల వెంకటేష్, ఆనం ఆంజనేయులు దంపతులు పాల్గొన్నారు. పూజ కార్యక్రమాల అనంతరం వారు మాట్లాడుతూ పరిగి పట్టణ ప్రజలతో పాటు నియోజకవర్గంలో ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో వుండాలని లక్ష్మీ వేంకటేశ్వర స్వామిని కోరుకున్నట్లు తెలిపారు.

## కొంపల్లి ఈద్గా పునరుద్ధరణను సత్వరంగా పరిష్కరిస్తానన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ మార్చ్ 10 (ప్రజా జ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని కొంపల్లి మున్సిపాలిటీలో ముస్లిం సోదరుల విన్నపం మేరకు జమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ రంజాన్ పండుగ లోపు కొంపల్లి ఈద్గాను పునరుద్ధరించాలని సంబంధిత మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. అనంతరం ముస్లిం సోదరులతో కలిసి ఈద్గాను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. పవిత్ర రంజాన్ నెల సందర్భంగా కొంపల్లి మున్సిపాలిటీ ముస్లిం సోదర, సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ పండుగ లోపు ఈద్గా పనులు పూర్తయి... మీరు అందరూ ఇక్కడే రంజాన్ పండుగ రోజు ప్రార్థనలు చేసేలా కృషి చేస్తానన్నారు. మున్సిపల్ అధికారులు త్వరలోనే పని పూర్తి చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్, గోపాల్ రెడ్డి, మోహన్ రెడ్డి, షైక్ ఇబ్రహీం, చాంద్ పాషా, ఖదీర్, మహమూద్, మధర్ మియా, పాషా, జబ్బార్, యాసిన్, అక్బర్ పాటు తదితరులు పాల్గొన్నారు.

## జగద్గిరిగుట్ట పరిధిలోని మైసమ్మ నగర్ బి-బ్లాక్ నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు



**కుత్బుల్లాపూర్ మార్చ్ 10 (ప్రజా జ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 126 డివిజన్ జగద్గిరిగుట్ట పరిధిలోని మైసమ్మ నగర్ బి-బ్లాక్ కమిటీ సభ్యులుగా అధ్యక్షులు బస్వప్ప, జనరల్ సెక్రటరీ రవీందర్ రెడ్డి, కోశాధి కారి శ్రీకాంత్ యాదవ్, వెంకటేష్, సంతోష్, రాములు, సాయి, ప్రేమ్ నూతనంగా ఎన్నికైన సందర్బంగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకి శాల్వాతో సత్కరించారు. ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ కాలనీ అభివృద్ధికి ఎల్లప్పుడు అండగా ఉంటానని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వేణు గౌడ్, బుచ్చి రెడ్డి పాల్గొన్నారు.


## విటి రాయల్ గ్రూప్స్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభోత్సవం



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి :** విటి రాయల్ గ్రూప్స ఆధ్వర్యంలో చలివేంద్రం ఘనంగా ప్రారంభించినారు బిజెపి జిల్లా రంగారెడ్డి అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ వి టి రాయల్ గ్రూప్ వారు చలివేంద్రం ఏర్పాటు చేసినందుకు వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు చలివేంద్రం ఏర్పాటు పెరుగుతున్న ఉష్ణోగ్రత నేపథ్యంలో ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని జిల్లెలుగూడ న్యూ గాయత్రీ నగర్ ప్రధాన కూడలిలో పాదాచారులకు వాహనదారులకు ప్రజల దాహార్తి తీర్చేలా చలివేంద్రాలు ఏర్పాటు చేయడమైనది అని అన్నారు వి టి రాయల్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె వెంకట్ రెడ్డి బిజెపి సీనియర్ లీడర్ కిషోర్ రెడ్డి శ్రీను తదితరులు పాల్గొన్నారు

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

- శ్రీ సాయి తేజస్వి ఎండి జక్కి వీరస్వామి గౌడ్



**అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి 10 (ప్రజా జ్యోతి) :** నిరుపేద ప్రజలకు తమ వంతుగా వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంతో శ్రీ సాయి తేజస్వి పాలీ క్లినిక్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని హయత్నగర్ పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని శ్రీ సాయి తేజస్వి పాలి క్లినిక్ మేనేజింగ్ డైరెక్టర్ జక్కి వీరస్వామి గౌడ్ పిలుపునిచ్చారు. హయత్ నగర్ డివిజన్ పరిధిలోని సూర్య నగర్ కాలనీ కుంట్లూర్ రోడ్ నెంబర్ 4 లో శ్రీ సాయి తేజస్వి పాలి క్లినిక్ డయాగ్నోస్టిక్ సెంటర్ అండ్ ఫార్మసీ లో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ఉచిత వైద్య శిబిరానికి పరిసర ప్రాంతాల కాలనీల ప్రజలు భారీ సంఖ్యలో విచ్చేసి ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కన్సల్టెంట్ సీనియర్ ఫిజీషియన్ దయాబెటాలజిస్ట్ యశోద హాస్పటల్, డాక్టర్ గుత్తా శశిధర్ రెడ్డి ఉచిత వైద్య శిబిరానికి విచ్చేసిన రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన రోగులకు 50% రాయితీతో వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీపీ, థైరాయిడ్, షుగర్, అంటూ వ్యాధులు, జ్వరం, సాధారణ సమస్యలు, దగ్గు, జలుబు, డయేరియా, కామెర్లు, అజీర్ణ సమస్యలు, మూత్రంలో మంట, తలనొప్పి, రక్తహీనత మొదలైన అన్ని రకాల దీర్ఘకాలిక వ్యాధులకు, వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించి అనుభవజ్ఞులైన వైద్యుల పర్యవేక్షణ లో మెరుగైన చికిత్స అందించడం జరుగుతుందని, రక్త పరీక్షలపై 50 శాతం రాయితీ వెసులుబాటు కలదని, ఈ అవకాశాన్ని హయత్ నగర్ పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ కళ్యాణి,జి.ఎన్.ఎం స్వప్న,సిబ్బంది పాల్గొన్నారు.

## టిజేఏసి, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో... నేడు రౌండ్ టేబుల్ సమావేశం



**పరిగి, మార్చి 10 (ప్రజాజ్యోతి) :** పరిపాలనా సౌలభ్యం కోసం పరిగి నియోజకవర్గాన్ని నూతన రెవిన్యూ డివిజన్గా అలాగే నూతన మండలాలు, నూతన గ్రామపంచాయతీల ఏర్పాటు గురించి టిజేఏసి, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పరిగి పట్టణములోని ఏబిఎస్ ప్లాజా లో నేడు ఉదయం 10 గంటలకు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు వికారాబాద్ జిల్లా టిజేఏసి చైర్మన్ ముకుంద నాగేశ్వర్ పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పరిగి నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

# అక్రమ లేఔట్‌లను ఎల్ఆర్ఎస్ లేకుండా రిజిస్ట్రేషన్ చేయవద్దు: జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

## మార్చి 31 వరకు ఎల్ఆర్ఎస్ ఫీజు, ఓపెన్ స్పెస్ ఫీజు చెల్లిస్తే 25% రాయితీ

## సబ్ రిజిస్టర్ ల వద్ద ఎల్ఆర్ఎస్ కింద నూతన లేఔట్ దరఖాస్తు చేసుకోవాలి

## ఎల్ఆర్ఎస్‌పై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మార్చి 10:
ఎల్.ఆర్.ఎస్ కాకుండా అక్రమ లేఅవుట్ లలోని





ప్లాట్ రిజిస్ట్రేషన్ చేయవద్దని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని ఎల్ఆర్ఎస్ పై అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, లే ఔట్ క్రమబద్ధీకరణ 2020 పథకం కోసం దరఖాస్తు చేసుకున్నవారు పూర్తి ఫీజు తో పాటు ఓపెన్ స్పెస్ చార్జి లను మార్చి 31 లోపు చెల్లిస్తే 25 శాతం రాయితీ లభిస్తుందని అన్నారు. ఆగస్టు 26, 2020 వరకు 10% ప్లాట్లు విక్రయించిన లే ఔట్ లను క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని, సబ్ రిజిస్టర్ ద్వారా 10% ప్లాట్లు విక్రయించిన లే ఔట్ లు ఎల్ఆర్ఎస్ కోసం నూతన దరఖాస్తు సమర్పించవచ్చని అన్నారు. క్రమబద్ధీకరించని భూములలో ఎటువంటి రిజిస్ట్రేషన్లకు, నిర్మాణాలకు అనుమతించడం ఉండదని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా క్రమ బద్ధీకరణ చేసుకోవాలని, మార్చి 31 వరకు ప్రభుత్వం అందించిన అవకాశాన్ని వినియోగించుకొని 25% రాయితీ పొందాలని తెలిపారు. క్రమబద్ధీకరణ చేయని అక్రమ లే ఔట్ లలోని ప్లాట్ లను ఎట్టి పరిస్థితులలో రిజిస్ట్రేషన్ చేయడానికి వీలు లేదని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. నిషేధిత జాబితాలో లేని, బఫర్, ఎఫ్.టి.ఎల్, చెరువులు కుంటలు తదితర ప్రాంతాలలో లేని ప్లాట్ల కు ఆటోమేటిక్ గా ఎల్ఆర్ఎస్ కు అనుమతి లభిస్తుందని చెప్పారు. చెరువులు నీటి వనరులు తదితర ప్రాంతాలకు 200 మీటర్ల దూరంలో ఉన్న స్థలాలకు మాత్రం రెవెన్యూ నీటిపారుదల శాఖ అనుమతులు తప్పనిసరిగా చేయాలని అన్నారు. ఎల్ఆర్ఎస్ అర్హత లేని స్థలాలపై చెల్లించిన ఫీజులు 90% రిఫండ్ అవుతుందని, 10 శాతం ప్రాసెసింగ్ కోసం తీసుకుంటామని అన్నారు . స్థలాల క్రమబద్ధీకరణ పారదర్శకంగా చేపట్టేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని, ఎల్ఆర్ఎస్ ఫీజులు చెల్లించిన వారికి అర్హత ఉంటే స్థల క్రమబద్ధీకరణ చేసి సంబంధిత ప్రొసీడింగ్స్ జారీ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు గంగయ్య, సురేష్, మున్సిపల్ కమిషనర్లు వెంకటేష్, మనోహర్, తహసిల్దార్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీలకు అట్రాసిటీ కేసులలో పరిహారం పంపిణీ

### 46 మందికి 36 లక్షల 87వేల 500 లు బ్యాంక్ ఖాతాల్లో జమ కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

ఎల్లారెడ్డిపేట, ప్రజాజ్యోతి, మార్చి10 :



జిల్లాలో ఎస్సీ, ఎస్టీలకు అట్రాసిటీ కేసుల కింద నష్ట పరిహారం పంపిణీ చేసినట్లు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఒక ప్రకటనలో వెల్లడించారు. జిల్లాలోని ఆయా మండలాల్లో నమోదైన ఎస్సీ, ఎస్టీలకు అట్రాసిటీ కేసుల ఆధారంగా మొత్తం 46 మందికి రూ.36,87,500 పరిహారం వారి వారి బ్యాంక్ ఖాతాల్లో జమ చేసినట్లు కలెక్టర్ తెలిపారు.ఎస్సీ, ఎస్టీలకు అట్రాసిటీ చట్టం ప్రకారం ముస్తాబాద్ మండలంలో 3, కోనరావుపేట మండలంలో 6, వేములవాడ అర్బన్, రూరల్ మండలంలో 12, సిరిసిల్ల మండలంలో 5, చందుర్తి మండలంలో 3, బోయినపల్లి మండలంలో 4, తంగళ్లపల్లి మండలంలో 5, గంభీరావుపేట మండలంలో 2, ఎల్లారెడ్డిపేట మండలంలో 2, ఇల్లంతకుంట మండలంలో 3, జగిత్యాల జిల్లాలో ఒకరికి పరిహారం పంపిణీ చేసినట్లు కలెక్టర్ ఈ ప్రకటనలో వివరించారు.

## జిల్లా పంచాయతీ అధికారిగా షర్ఫుద్దీన్



ఎల్లారెడ్డిపేట, ప్రజాజ్యోతి, మార్చి -10
రాజన్న సిరిసిల్ల జిల్లా పంచాయతీ అధికారి(డీపీఓ) గా షర్ఫుద్దీన్ ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పలువురు జిల్లా పంచాయతీ అధికారులను బదిలీ, అలాగే డివిజనల్ పంచాయతీ అధికారులకు జిల్లా పంచాయతీ అధికారిగా (రీడిప్లయోడ్) తిరిగి నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలో హన్మకొండ జిల్లా పరకాల డివిజనల్ పంచాయతీ అధికారిగా విధులు నిర్వర్తిస్తున్న షర్ఫుద్దీన్ రాజన్న సిరిసిల్ల జిల్లా పంచాయతీ అధికారిగా (రీడిప్లయోడ్) తిరిగి నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసారు. ఈ మేరకు ఆయన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ను శుక్రవారంనాడు కలిసి విధుల్లో చేరారు.

## రుణ రాయితీ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు దరఖాస్తు చేసుకోండి

### మార్చి 12 నుంచి పిఎంఎఫ్ఎంఈ క్రింద దరఖాస్తుల స్వీకరణ జిల్లా పరిశ్రమల అధికారి కీర్తి కాంత్ వెల్లడి

పెద్దపల్లి ప్రతినిధి, మార్చి 10(ప్రజాజ్యోతి):
రుణ రాయితీతో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు దరఖాస్తుల ఆహ్వానిస్తున్నామని జిల్లా పరిశ్రమల అధికారి ఎ.కీర్తి కాంత్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆహార శుద్ధి సంస్థ ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లాలో ప్రధాన మంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ ప్రైజెస్ స్కీం లో భాగంగా 35% రుణ రాయితీ తో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు రుణాల మంజూరు కొరకు మార్చి 12 నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలిపారు. జిల్లాలోని రైతులు, మహిళలు, నిరుద్యోగ యువతి, స్వయం సహాయక సంఘాలు , రైతు ఉత్పత్తిదారుల సంఘాలు, ప్రైవేట్ ఆహార పరిశ్రమలు, స్వచ్ఛంద సంస్థలు, గ్రామీణ యువత , ఎవరైనా ఆసక్తి కలిగిన వారు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని తెలిపారు. అదే విధంగా రైస్ మిల్లులు, వాటికి సంబందించిన సార్ట్ టెక్స్, ఎఫ్ ఆర్ కె మెషీనరికి సంబందించి సబ్సిడీ రుణ సదుపాయం సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఆసక్తి గలవారు తమ దరఖాస్తును పూర్తి వివరాలతో ఆధార్ కార్డు, పాన్ కార్డు, బ్యాంక్ పాస్ పుస్తకం, కరెంట్ బిల్లు, యూనిట్ యొక్క సంబందించిన వివరాలతో జిల్లా డి.ఆర్.పి. మియాపురం రామకృష్ణని సంప్రదించవలసిందిగా లేదా 6305345388 నెంబర్ కు సంప్రదించాలన్నారు, తమ దరఖాస్తును జిల్లా పరిశ్రమల కేంద్రం, రూమ్ నెం. 231, సమీకృత జిల్లా అధికారుల సముదాయంలో సమర్పించ వలసిందిగా జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఆంగ్లం రెండవ సంవత్సర పరీక్ష ప్రశాంతం

### 98.1% మంది విద్యార్థులు హాజరు ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన

పెద్దపల్లి ప్రతినిధి, మార్చి 10(ప్రజాజ్యోతి):
జిల్లాలో ఇంటర్ రెండవ సంవత్సరం ఆంగ్ల పరీక్ష సోమవారం ప్రశాంతంగా జరిగిందని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ రెండవ



సంవత్సరం ఆంగ్ల పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని, ఈ పరీక్షకు (4801) మంది హాజరు కావాల్సి ఉండగా, (4710)మంది హాజరు కాగా,(91) మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని, 98.10 శాతం హాజరు నమోదు కావడం జరిగిందని, పరీక్ష ప్రశాంతంగా జరిగిందని ఇంటర్మీడియేట్ జిల్లా అధికారి కల్పన ఆ ప్రకటనలో తెలిపారు.

## ప్రజావాణితో ప్రజా సమస్యలు పరిష్కారం

### కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మొత్తం 153 దరఖాస్తుల స్వీకరణ

ఎల్లారెడ్డిపేట (రాజన్న సిరిసిల్ల,) ప్రజాజ్యోతి, మార్చి,10
ప్రజావాణిలో వచ్చే సమస్యలు పరిష్కరిస్తున్నామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి కలెక్టర్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. ప్రజావాణిలో వచ్చే అర్జీలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. పెండింగ్లో పెట్టవద్దని స్పష్టం చేశారు.



మొత్తం 153 దరఖాస్తులు వచ్చాయి. రెవెన్యూ 62, సిరిసిల్ల మున్సిపల్ 22, సెస్ 3, ఉపాధి కల్పన శాఖకు 11, మైన్స్ 5, జిల్లా వైద్యాధికారి 3, వ్యవసాయ శాఖకు 2, ఎల్ డీ ఎం 1, ఈఓ వేములవాడ 1, జిల్లా పౌర సరఫరాల అధికారి 2, జిల్లా సంక్షేమ అధికారి కి 8, డీపీఆర్ఈ 2, ఎస్డీసీ 3, విద్యా శాఖకు 5, ఎంపీడీవో గంభీ రావు పేటకు 3, ఎల్లారెడ్డిపేట, కోనరావుపేట, చందుర్తికి 2,, ఎస్ సీ కార్పొరేషన్ కు 3, మున్సిపల్ కమిషనర్ వేములవాడ 2, ఎంపీడీవో వేములవాడ రూరల్, బోయినపల్లి, తంగల్ల పల్లి, ముస్తాబాద్ కు 1, ఎస్పీ ఆఫీస్, సీ పీ ఓ, హాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్, నీటి పారుదల శాఖకు ఒకటి చొప్పున దరఖాస్తులు వచ్చాయి. ప్రజావాణిలో సిరిసిల్ల ఇన్చార్జి ఆర్డీవో రాధా భాయ్, డీఆర్డీ ఓ శేషాద్రి, వివిధ శాఖల జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మార్చి 10:
ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు.



సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. సుల్తానాబాద్ మండలం చిన్న బొంకూర్ గ్రామానికి చెందిన బి.సతీష్ ఎంపీడీవో కార్యాలయం నందు ఒక రూము కేటాయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఎంపిడిఓ కు రాస్తూ అవకాశం మేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రామగుండం మండలం వీర్లపల్లి గ్రామానికి చెందిన బి.సరిత తమ గ్రామం ఆర్.ఎఫ్.సి.ఎల్ ముప్పు గ్రామమని, సింగరేణి ఆర్జి 2 ఓపెన్ కాస్ట్ మైనింగ్ పక్కనే ఉంటుందని, తాను డిగ్రీ బిఎస్సి, పిజిడిసిఏ చేశానని, తనకు ఔట్ సోర్సింగ్ లో ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా ఉపాధి అధికారిక రాస్తూ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి పట్టణం టీచర్స్ కాలనీకి చెందిన బొంకూరి ప్రవీణ్ తమ కాలనీలో మురుగు నీరు నిలిచిపోయి దుర్వాసన వస్తుందని, మురుగునీరు రాకుండా చేసి ఈగల నుండి దోమల నుండి దుర్గంధం నుండి విముక్తి కలిగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ కు రాస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సాయి మానసిక దివ్యాంగ పాఠశాల విద్యార్థులకు ప్రత్యేక ప్రభుత్వ వైద్య శిబిరం

### ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన తప్పనిసరి

### డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ చందు

జమ్మికుంట,మార్చి10( ప్రజాజ్యోతి ):
జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని సాయి మానసిక దివ్యాంగ విద్యార్థుల ప్రత్యేక పాఠశాలలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు ఆధ్వర్యంలో వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది



ఆరోగ్య శిబిరం నిర్వహించారు.. పాఠశాలలోని 40 మంది విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్న విద్యార్థులకు మందులు పంపిణీ చేశారు..ఈ సందర్భంగా డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల అవగాహన తప్పనిసరిగా ఉండాలని వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, సీజనల్ డిసీజెస్ వేసవికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు డ్రైడే మీద టిబి నిక్షయ్ శివిర్ 100 రోజుల ప్రణాళికలో టిబి మీద అవగాహన కల్పించడం జరిగింది, దివ్యాంగులమని ఎవరు అధైర్య పడవద్దని మనోధైర్యంతో అధికమించాలని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని విద్యార్థులకు మనోధైర్యాన్ని డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు కల్పించారు..ఈ వైద్య శిబిరంలో ఎం ఎల్ హెచ్ పి డాక్టర్ మహోన్నత పటేల్, శ్యాం నాయక్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, సూపర్వైజర్ అరుణ, పాఠశాల ప్రిన్సిపాల్ రాజు ఆరోగ్యశాఖ సిబ్బంది సరళ,రజిత, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్‌కు అన్ని ఏర్పాట్లు చేయండి

### రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

గోదావరిఖని , మార్చి 10 (ప్రజా జ్యోతి):
రంజాన్ పర్వదినం కోసం అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాలు జారీ చేశారు. ఈనెల చివరి వారంలో జరగనున్న పవిత్ర రంజాన్ పర్వదినం సందర్భంగా ఈద్గాలలో సకల సదుపాయాలు కల్పించాలని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ మేరకు సోమవారం గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలోని ఈద్గా, ఫోరింక్లైన్ వద్ద ఉన్న ఈద్గా లను సింగరేణి, కార్పొరేషన్ అధికారులతో కలిసి ఎమ్మెల్యే పర్యవేక్షించారు.ముస్లిం సోదరులు ప్రత్యేక నమాదులు చేసుకునేందుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలని సూచించారు.నెల రోజుల పాటు ఉపవాస దీక్షల అనంతరం ముస్లింలకు అత్యంత పవిత్రమైన రంజాన్ ను సంతోషాలతో జరుపుకునే వీలు కల్పిస్తామన్నారు.



## పేదోళ్ల సొంతింటి కల నెరవేర్చిన కాంగ్రెస్

- పదేండ్ల అధికారంలో బీఆర్ఎస్ చేసింది శూన్యం
- బిజెపి పార్టీకి రైతుల గురించి మాట్లాడే అర్హత లేదు
- ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు

కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి మార్చి 10
కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి పేదల కల ఇల్లు నిర్మాణం సహకారం చేసిందని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని అంకంపల్లి గ్రామంలో



సోమవారం రోజున ఇందిరమ్మ ఇండ్లు మొగ్గలు పోశారు అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాలు అధికారంలో ఉండి ఇండ్లు మంజూరు చేస్తామని మోసం చేసిందని అన్నారు కనీసం రేషన్ కార్డులు ఇవ్వలేదని అన్నారు బిజెపి పార్టీ రైతులు తమ సమస్యలను పరిష్కరించమంటే ముండ్లకాంచలు అడ్డువేసి పోలీసులతో రైతులను లాఠీచార్జి చేయించిందని అలాంటి పార్టీకి కాంగ్రెస్ పార్టీ ఊసేస్తే అర్హత లేదని విమర్శించారు కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న పాతకాలం ఓర్వలేక కలిబోలి మాటలు మాట్లాడుతున్నారని అన్నారు అలాంటి మాటలను ప్రజలు నమ్మవద్దని హేతువు పలికారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ మాజీ జెడ్పిటిసి లంక సదయ్య ఎంపీడీవో పూర్ణచందర్రావు ఎంపీ ఓ బి కిరణ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గా జన వేన సదయ్య వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి వైస్ చైర్మన్ సబ్బనిరాజమల్లు మాజీ సర్పంచులు శంకరయ్య గౌడ్ మాదాసి సతీష్ కలిముద్దీన్ కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు సోన్నాయి టెంకం శివరామకృష్ణ మాజీ ఎంపీటీసీలు మొగిలి సదానందం కొత్తూరి మొండయ్య పోచల సదానందం రావి కంటి సదానందం వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై వెంకటేష్ ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా 2డీ ఎకో సేవలు

### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### - నూతన క్లినికల్ కార్డియాలజిస్ట్ గా డాక్టర్ ప్రియాంక నియామకం

పెద్దపల్లి ప్రతినిధి, మార్చి 10(ప్రజాజ్యోతి):
జిల్లాలోని ప్రభుత్వ మాతా శిశు ఆసుపత్రిలో పేషెంట్స్ కు ఉచితంగా 2డీ ఎకో సేవలు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను పెద్దపల్లి మాతా శిశు ఆసుపత్రిలో క్లినికల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ ప్రియాంక మర్యాదపూర్వకంగా కలిశారు. పెద్దపల్లిలోని మాతా శశి ఆసుపత్రిలో డాక్టర్ ప్రియాంక ఎంబిబిఎస్, డిప్ కార్డ్ క్లినికల్ కార్డియాలజిస్ట్ ను రిక్రూట్ చేసుకున్నారు. ఆసుపత్రిలోని అన్ని రకాల పేషంట్ల కు ఉచితంగా 2 డీ ఎకో సేవలు అందించ బడుతాయని తెలిపారు. గర్భిణీ స్త్రీలకు, ఆర్థో పేషెంట్లకు, జనరల్ సర్జరీ పేషెంట్లకు, ఏ ఇతర పేషంట్లకైనా ఇక నుంచి 2 డీ ఎకో సేవలు నిర్వహించబడతాయని, 2 డీ ఎక్కువ వల్ల ఆపరేషన్ చేసినప్పుడు పేషంట్లకు సేఫ్టీ ప్రమాణాలు పెరుగుతాయని, అవసరమైన రోగులు ఈ సేవలను వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, తదితరులు పాల్గొన్నారు.

## త్వరలోనే హనుమాన్ భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాం

### రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

గోదావరిఖని , మార్చి 10 (ప్రజా జ్యోతి)
రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ ఆయన సతీమణి మనాలి ఠాకూర్ రామగుండం బి పవర్ హౌజ్ గడ్డ రాజీవ్ రహదారి సమీపంలో ఉన్న భారీ హనుమాన్ విగ్రహ నిర్మాణ పనులను పరిశీలించారు.నిర్మాణం



జరుగుతున్న తీరును సదరు కాంట్రాక్టర్ ను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గంలో హనుమంతుని ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు.గుట్టపై బయటపడిన చిన్నపాటి విగ్రహం ప్రదేశంలోనే భారీ విగ్రహం ఏర్పాటు కు రూపకల్పన చేసినట్లు ఆయన పేర్కొన్నారు.ఈ ప్రాంతానికి అభయాంజనేయస్వామి దీవెనలు ఎల్ల కాలం ఉండాలని, ప్రాంతం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.వీలైనంత త్వరలో విగ్రహ నిర్మాణం పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.ప్రజలు ఆధ్యాత్మిక చింతనలో ఉండాలని సూచించారు.

## ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలకు త్రాగునీటి ప్యూరిఫైయర్, కూలర్ వితరణ

జమ్మికుంట,మార్చి10(ప్రజాజ్యోతి ):
జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలకు విద్యార్థుల త్రాగునీటి సౌకర్యార్థం కోసం కళాశాల పూర్వ విద్యార్థి ముక్కశివకుమార్ 50 వేల రూపాయల విలువగల త్రాగునీటి ప్యూరిఫైయర్ తో పాటు కూలర్ వితరణ చేశారు. ముక్క శివకుమార్ తనయుడు డాక్టర్ ముక్క శరత్ చేతుల మీదుగా




ప్రారంభించారు.. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి రమేష్ పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు ప్రొఫెసర్ రామస్వామి, కళాశాల అధ్యాపకులు ముక్క శరత్ అభినందించి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ముక్క శివకుమార్ కళాశాల పూర్వ విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని కళాశాల అభివృద్ధికి సహాయం చేయాలని కోరారు. విద్యార్థులు కళాశాల సిబ్బంది ముక్కా శివకుమార్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా డా.శరత్ మాట్లాడుతూ తాగునీటి వసతిని సద్వినియోగం చేసుకోవాలని కొరారు. తమ కార్తికేయ హాస్పిటల్ లో జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ , పీజీ కళాశాల విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా వైద్య సేవలు అందించగలనని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ క్యూఎస్సీ సమన్వయకర్త డాక్టర్ ఎస్ ఓదేలు కుమా ర్ , అకాడమిక్ కోఆర్డినేటర్ మరియు కళాశాల పూర్వ విద్యార్థుల కన్వీనర్ డాక్టర్ కే రాజేంద్రం, సి పి డి సి సభ్యులు అన్వర్, ఈసీ మెంబర్ రంగారెడ్డి, అధ్యాపకులు డాక్టర్ కే గణేష్, రాజ్ కుమార్, రవి ప్రకాష్, డాక్టర్ రవి,కిరణ్ కుమార్, ఉమా కిరణ్, మాధవి, సాయి, రమేష్, కళాశాల పూర్వ విద్యార్థులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భవనాల నిర్మాణానికి స్థల పరిశీలన చేసిన అధికారులు

ఇల్లందు, మార్చి 10, ప్రజాజ్యోతి :
ఇల్లందులో నూతనంగా నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, వంద పడకల ప్రభుత్వ వైద్యశాల, ఐటిఐ కళాశాల నూతన భవనాల నిర్మాణం కోసం సోమవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఎమ్మెల్యే కోరం కనకయ్య తో కలిసి స్థలాలను పరిశీలించారు. ఈ



సందర్భంగా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ కోసం రూ. 200 కోట్లు, 100 పడకల వైద్యశాలకు రూ. 37.50 కోట్లు, ఐటిఐ కళాశాల కోసం రూ. 11. 52 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసినట్లు తెలిపారు. అనంతరం సింగరేణి జిఎం విసం కృష్ణయ్య, తహసీల్దార్ కోట రవికుమార్ లతో కలెక్టర్, ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాయల్ పికిల్స్ ఇంటర్నేషనల్ బ్రాండ్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న భూక్యా సురేష్ నాయక్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:
ఖమ్మం నగరం, స్థానిక బైపాస్ రోడ్ లో గల బ్యాంక్ కాలని నందు రాయల.కృష్ణవేణి రాయల్ పికిల్స్ ఇంటర్నేషనల్ బ్రాండ్ నూతన షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని



శుభాకాంక్షలు తెలిపిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్.ఈ సందర్భంగా అన్ని రకాల క్వాలిటీ పచ్చళ్ళు దేశ,విదేశాలకు సప్లై అందించే విధంగా ఉ ంద‌న్నారు.త్వరలో మరి కొన్ని బ్రాంచ్ లు ప్రారంభించేందుకు రాయల్ పికిల్స్ వారు సిద్ధంగా ఉన్నారు అని రాయల కృష్ణవేణి తెలిపారు.ఈ యొక్క వ్యాపారం దిన దిన అభివృద్ధి చెంది దేశ విదేశాల్లో మంచి పేరు రావాలని ఆక్షేపించారు.నాణ్యమైన,రుచికరమైన వేజ్,నాన్ – వేజ్ పచ్చళ్ళు తక్కువ ధరలకు అందుబాటులో ఉన్నాయని భూక్యా సురేష్ నాయక్ అన్నారు.

## రైల్వే బోర్డు చైర్మన్ తో ఎంపీ వద్దిరాజు భేటీ

### ఖమ్మం రైల్వే సమస్యలపై వినతి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:



ఖమ్మం జిల్లాకు సంబంధించిన పలు పెండింగ్ రైల్వే ప్రాజెక్టులు, ఇతర సమస్యలపై రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర సోమవారం రైల్వే బోర్డు చైర్మన్ సతీష్ కుమార్ తో భేటీ అయ్యారు. ఢిల్లీలోని రైల్ నిలయంలో జరిగిన ఈ భేటీలో ఎంపీ రవిచంద్ర రైల్వే సమస్యలను ప్రస్తావించారు. పలు స్టేషన్లను ఆధునీకరించడంతో పాటు.. కొత్త ప్లాట్ ఫాం లను విస్తరించడం, కోవిడ్ కు ముందు రద్దు చేసిన రైళ్ల పునరుద్ధరణ, అదనపు హాల్టింగ్ లు, కొత్త రైళ్ల మంజూరు వంటి ప్రధాన సమస్యలపై బోర్డు చైర్మన్ తో చర్చించారు. ఎంపీ రవిచంద్ర ప్రస్తావించిన సమస్యలను ప్రాధాన్య క్రమంలో పరిష్కరిస్తామని బోర్డు చైర్మన్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లాకు సంబంధించిన పలు అంశాలపై ఆయన బోర్డు చైర్మన్ కు విజ్ఞాపన అందజేశారు.

## అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి





లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి, పరిశీలించి పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అన్నారు. సత్తుపల్లి మండలం కాకర్లపల్లి గ్రామానికి చెందిన బేతిని అప్పారావు చీపురికుంట చెరువు (సర్వే నెంబర్ 280 లో 6 ఎకరాల 1 గుంట)కు నిధులు కేటాయించి పునరుద్ధరణ, ఆక్రమణల తొలగింపు, రక్షణ కల్పించుటకు చర్యలు తీసుకోవాలని కోరగా మండల తహసిల్దార్, నీటి పారుదల శాఖ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రఘునాథ పాలెం మండలం మంచుకొండ గ్రామానికి చెందిన టి. శ్రీనివాస్ రావు తన సంతకం ఫోర్జరీ చేసి సర్వే నెంబర్ 284 లో 38 గుంటల తప్పుడు డాక్యుమెంట్ తయారు చేసి పాస్ బుక్ పొందటంపై విచారణ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ రఘునాథపాలెం మండలంకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సింగరేణి మండలానికి చెందిన సయ్యద్ చాంద్ పాషా సర్వే నెంబర్ 161 నందు ఉన్న పట్టా భూమిలో 1981 సంవత్సరంలో ఇల్లు కట్టుకొని ఉంటున్నానని, ఈ ఇంటి స్థలం నిషేధిత జాబితా నుంచి తొలగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఇట్టి ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, డిఆర్డీవో సన్యాసయ్య, కలెక్టరేట్ ఏ.ఓ. అరుణ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతాం : ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య

ఇల్లందు, మార్చి 10, ప్రజాజ్యోతి :
గత ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చుతుందని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య స్పష్టం చేశారు. సోమవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్య, వైద్యానికి అత్యధిక ప్రాముఖ్యత ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ కు రూ. 200 కోట్లను ప్రభుత్వం కేటాయించడం సంతోషకరమని, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు. గత ప్రభుత్వం గురుకులాల పేరుతో పక్కా భవనాలు నిర్మించకుండా చేయడం వల్ల, ఇల్లందుకు వచ్చిన బీసీ గురుకులం కారేపల్లి తరలిపోవడం జరిగిందన్నారు. అంతేకాకుండా గత ప్రభుత్వ హయాంలో గురుకుల పక్కా భవనాలతో పాటు మరుగుదొడ్లు, డైనింగ్ హాల్ వంటి సౌకర్యాలు లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు పడ్డారని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యార్థులు ఇబ్బందులకు గురి కావద్దనే లక్ష్యంతో పక్కా భవనాలను నిర్మించడం జరుగుతుందని తెలిపారు. ఇల్లందు ప్రభుత్వ వైద్యశాల 100 పడకలుగా మార్చి ఎందుకు నూతన భవన నిర్మాణం కోసం ప్రభుత్వం రూ. 37 కోట్లు, ఐటిఐ భవన నిర్మాణం కోసం రూ. 11.50 కోట్లను కేటాయించడం జరిగిందని



తెలిపారు. గత ప్రభుత్వంలో మోసపు మాటలు తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదని ఆరోపించారు. ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలు చేరవేయడమే ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలకు ఉపయోగపడే ఒక్క రైతుబంధు మినహా, ఎలాంటి పథకము ప్రజల దరి చేరలేదని పేర్కొన్నారు. అదేవిధంగా టేకులపల్లి, ముత్యాలంపాడు గ్రామాలలో 10 సబ్ స్టేషన్ల కోసం రూ. 3 కోట్లు మంజూరు అయ్యాయని తెలిపారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ లో 6 నుంచి డిగ్రీ వరకు 2500 విద్యార్థులు చదువుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. నూతన ఐటిఐ కళాశాలలో పలు రకాల కోర్సులలో సుమారుగా 200 సీట్లను కేటాయించడం జరిగిందన్నారు. కార్పొరేట్ విద్యకు ధీటుగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ లో విద్యను అందించడం జరుగుతుందని స్పష్టం చేశారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా నియోజకవర్గంలోని ప్రతి ఎకరానికి నీరు అందిస్తామని తెలిపారు. గత ప్రభుత్వం రూ. 7.18 లక్షల కోట్ల అప్పులు చేయడం జరిగిందని, ప్రస్తుత ప్రభుత్వం వాటికి వడ్డీలు చెల్లిస్తూ ప్రజా సంక్షేమ, అభివృద్ధి పథకాలను కొనసాగించడం జరుగుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రజా పాలనను అందిస్తున్న ప్రభుత్వంపై కావాలనే అసత్య ఆరోపణలు చేయడం ఏమిటని ప్రశ్నించారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, హరిహర క్షేత్ర ఆలయ కమిటీ చైర్మన్ గందె సదానందం, నాయకులు దమ్మలపాటి వెంకటేశ్వరరావు, దొడ్డ డానియల్, పులి సైదులు, మండల రాము, మడుగు సాంబమూర్తి, భోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, జె. వెంకటేశ్వర్లు, పడిదల నవీన్ కుమార్, పింగళి నరేష్, జాఫర్, సుదర్శన్ కోరి, పెద్దినేని హరినాథ్ బాబు, ఉల్లింగ సతీష్, పత్తి స్వప్న, కల్తి పద్మ, చీమల నాగరత్నమ్మ, పాయం స్వాతి, ఎల్లయ్య, ప్రొద్దుటూరి నాగేశ్వరరావు, ఎట్టి హరికృష్ణ, గిన్నారపు రవి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి అంటేనే కాంగ్రెస్ ప్రభుత్వం

### పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కోరం

ఇల్లందు, మార్చి 10, ప్రజాజ్యోతి :
అభివృద్ధి అంటేనే కాంగ్రెస్ ప్రభుత్వం అని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. సోమవారం మండలంలోని పలు పంచాయతీలలో రూ.



1.25 కోట్ల నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బొజ్జయిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని మోదులగూడెంలో అంతర్గత సీసీ రహదారుల నిర్మాణానికి రూ. 15 లక్షలు, రాగబోయిన గూడెం పంచాయతీ పరిధిలో అంతర్గత సీసీ రహదారుల నిర్మాణం కోసం రూ. 20 లక్షలు, ఇందిరా నగర్ పంచాయతీ పరిధిలో అంతర్గత సీసీ రోడ్లు, డ్రైన్ హిందూ స్మశాన వాటిక నుంచి సత్యనారాయణపురం వరకు మెటల్ రోడ్డుకు రూ. 38 లక్షలతో శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా మామిడి గుండాల గ్రామపంచాయతీ పరిధిలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం కోసం రూ. 19 లక్షలు, చల్ల సముద్రం పంచాయతీ పరిధిలో అంతర్గత సిసి రహదారుల నిర్మాణం కోసం రూ. 10 లక్షలు, ఒడ్డుగూడెం గ్రామపంచాయతీ పరిధిలో అంతర్గత సిసి రోడ్ల నిర్మాణం కోసం రూ. 25 లక్షలతో శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, మాజీ ఎంపీపీ చీమల నాగరత్నమ్మ, ఎంపీడీఓ ధన్ సింగ్, ఎంపీఓ చిరంజీవి, మాజీ వైస్ ఎంపీపీ మండల రాము, పిఏసిఎస్ చైర్మన్ మెట్ల కృష్ణ, మాజీ ఎంపీటీసీలు పూనెం సురేందర్, పాయం కృష్ణ ప్రసాద్, నాయకులు తాటి బిక్షం, మూతి కృష్ణ, తాటి రాంబాబు, మాజీ సర్పంచులు పాయం స్వాతి, కల్తీ పద్మ, పాయం లలిత, కుంసోత్ రాము, తాటి చుక్కమ్మ, చాట్ల భాగ్యమ్మ, మండల అధ్యక్షుడు పులి సైదులు, యువజన నాయకులు ఆరెం కిరణ్, కాకాటి భార్గవ్, బండి ఆనంద్, ఆముదాల ప్రసాద్, శివ, సప్పిడి ప్రవీణ్, ఆఫ్రిత్, ఎట్టి హరికృష్ణ, మంచాల సురేష్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముత్తారపుకట్ట పాఠశాలకు టివి బహుకరణ


ఇల్లందు, మార్చి 10, ప్రజాజ్యోతి :
మండలంలోని ముత్తారపుకట్ట ఎంపిపిఎస్ పాఠశాలకు సోమవారం ముత్తారపుకట్ట గ్రామానికి చెందిన సూర్నబాక సుజాత టీవీని వితరణ అందజేశారు. తన భర్త ప్రభుత్వ ఉపాధ్యాయుడు సూర్నబాక భాస్కర్ జ్ఞాపకార్థంగా టివి వితరణగా ఇవ్వడం జరిగిందని భార్య సూర్నబాక సుజాత తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు కిన్నెర నర్సయ్య, పాఠశాల పూర్వ విద్యార్థి, పాఠశాల దాత ఊకె కృష్ణ, విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ ఈ మధ్య జెబిఎస్ ప్రభుత్వ పాఠశాల ఇల్లందు కాంప్లెక్స్ పరిధిలో జరిగిన బాలమేళా ఎఫ్ఎల్ఎన్ పోటీ పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించి ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులను, ముత్తారపుకట్ట పాఠశాలను ఉత్తమ పాఠశాలగా కాంప్లెక్స్ స్థాయిలో నిలబెట్టిన ఉపాధ్యాయులు కబ్బాకుల రవి, ఆరెం రవి కుమార్ లను అభినందించారు. విద్యార్థులు బాగా చదివి పాఠశాల, గ్రామానికి, ఉ పాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. పాఠశాలను ఇంకా ఉన్నత స్థానంలో నిలపాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీఎస్ ముత్తారపుకట్ట పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కబ్బాకుల రవి, ఉపాధ్యాయుడు అరెం రవికుమార్, గ్రామ పెద్దలు కల్తీ బుచ్చిరాములు, అంగన్వాడి ఉపాధ్యాయురాలు పొడుగు అంజమ్మ, తల్లిదండ్రులు కిన్నెర యశోద, ఇర్పా రోజా, చింత అలివేణి, కిన్నెర స్వప్న,



కుంజా రాంబాబు, కల్తీ మహేందర్, బొర్రా రవి, బొర్రా యశోద తదితరులు పాల్గొన్నారు.

## పాగి వెంకన్నను వరించిన భారత విభూషణ్ అవార్డు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
విజన్ నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ జి సి ఎస్ వల్లూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 2025 వివిధ రంగాలలో రాణిస్తున్న గాయకులను గుర్తించి భారత విభూషణ్ అవార్డు తెలంగాణ ఉద్యమ జానపద గాన గాంధర్వుడు




హైదరాబాద్ రవీంద్ర భారతిలో 25 ఏళ్ల పల్లె పాటల పాగి వెంకన్న ప్రస్థానాన్ని గుర్తించి, భాగీ వెంకన్నకు ఈ అవార్డు ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ ఈ అవార్డు రావడం నాకు ఎంతో సంతోషం గా ఉన్నది నా పాటలను గుర్తించి ఈ అవార్డు ఎంపిక చేసిన సంస్థ కి ప్రత్యేక కృతజ్ఞతలు భారత విభూషణ్ అవార్డు వచ్చిన సందర్భంగా మా అమ్మ నాన్నల ఆశీస్సులు, తెలంగాణ మలిదశ ఉద్యమ సమయంలో నన్ను గుర్తించిన వివిధ రాజకీయ నాయకులు ప్రభుత్వ అధికారులు ఇప్పటికీ నాపై అభిమానం చూపిస్తున్న ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలందరికీ నా తరఫున నా కుటుంబం తరఫున హృదయపూర్వకంగ అవార్డు వచ్చినా సందర్భంగా ప్రత్యేక కిచెన్ నేషనల్ ఫౌండేషన్ బుక్ ఆఫ్ కూడా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.అన్నారు.

## విద్యార్థుల నైపుణ్యం వెలికి తీసేందుకె సైన్స్ ఎగ్జిబిషన్

### ప్రతిభా విద్యాసంస్థల డైరెక్టర్ లక్కినేని ప్రసాద్

కల్లూరు మార్చి10(ప్రజా జ్యోతి): విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకే సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ప్రతిభా విద్యాసంస్థల డైరెక్టర్ లక్కినేని ప్రసాద్ అన్నారు. సోమవారం స్థానిక ప్రతిభ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో ప్రిన్సిపల్ ఉస్మాన్ అధ్యక్షతన నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమానికి ముఖ్యఅధితిగా ప్రతిభ విద్యాసంస్థల డైరెక్టర్ లక్కినేని ప్రసాద్ పాల్గొని రెబ్బెన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూకేజీ నుండి తొమ్మిదవ తరగతి వరకు గల విద్యార్థులకు సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు. గత వారం రోజులుగా దీనిపై విద్యార్థులు ఈ కార్యక్రమం మీద అవగాహన పెంచుకొని ఈరోజు ప్రదర్శించడం



జరిగిందని తెలిపారు.విజ్ఞాన శాస్త్ర సిద్ధాంతాలను విద్యార్థులు అర్థం చేసుకొని వాటిని సరాళంగా విశదీకరించి చక్కటి ప్రయోగాలతో ప్రదర్శన నిర్వహించడం అభినందనీయమన్నారు.ప్రాజెక్టులను సెలెక్ట్ చేసుకుని వారే స్వయంగా ప్రయోగ పరికరాలను మన ఇండ్లలో,స్కూల్లో దొరికే వస్తువులను ఉపయోగించి తయారు చేయటం గొప్ప విషయం అన్నారు. దీనిని బట్టి విద్యార్థుల మేధోశక్తి ఏ విధంగా డెవలప్ అవుతుందో అర్థం చేసుకోవచ్చని అన్నారు. ప్రతి విషయంపై అవగాహన కలిగి, నేర్చుకోవడం జరుగుతుందని అన్నారు.ఈ సైన్స్ ఎగ్జిబిషన్ ద్వారా విద్యార్థులకు విజ్ఞాన శాస్త్రం పై ఆసక్తి పెరిగి వాటి లోతుల్లోకి వెళ్లి అర్థం చేసుకుంటున్నారని తెలిపారు. శాస్త్ర సిద్ధాంతాలపై చక్కని అవగాహన చేసుకోవడమే కాకుండా, వాటిని సామాన్య పరికరాలతో అందరికీ అర్థం అయ్యేలా విశదీకరించే స్థాయికి ఎదిగారని అన్నారు.విద్యార్థులలో వైజ్ఞానిక స్ఫూర్తి పెంచడానికి ప్రతి ఏడాది ఈ విధంగా సైన్స్ ప్రదర్శన చేసి అందరు విద్యార్థులను పాల్గొనేలా చేయాలనే సంకల్పంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.ఈ సైన్స్ ఎక్స్పోలో విద్యార్థులు 78 రకాల ప్రాజెక్టులు ప్రదర్శించారు.విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ ఎక్స్పో ను తల్లిదండ్రులు స్వయంగా పరిశీలించి తమ పిల్లల మేధో శక్తిని చూసి సంతోషించారు.సైన్స్ ఎక్స్పోలో పొల్యూషన్ పై ఎక్కువ మంది విద్యార్థులు ఫోకస్ పెట్టడం ఆశ్చర్యానికి గురిచేసిందని,నైట్రిక్ యాసిడ్ విశ్వవాయువులు ఏవిధంగా కంట్రోల్ చేయాలి, వాటిపై పూర్తి అవగాహన కలిగి ఉండటం అనేది గొప్ప విషయం అన్నారు.పొల్యూషన్ వల్ల చారిత్రాత్మక కట్టడాలు,జీవ జంతువులకు, మానవ మనుగడ కు ప్రమాదం పొంచి ఉందనే విషయాన్ని వారు తెలియజేయడం గొప్ప విషయం అన్నారు.ఫ్యాక్టరీల ద్వారా వాతావరణంలో కలిసే విషవాయువులు ఏ విధంగా తగ్గించాలి,వాటిని ఎలా నియంత్రంచోచ్చు అన్న విషయంపై వారు అవగాహన కలిగి ఉ ండడం చూస్తే ఆశ్చర్యాన్ని గురిచేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది.

**సైన్స్ ఎగ్జిబిషన్ లో విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలు**

సైన్స్ ఎగ్జిబిషన్లో పాల్గొన్న విద్యార్థులు హైడ్రాలిక్ బ్రిడ్జి,ఆమ్ల వర్షాలు,మ్యాగ్నెట్ స్పీడ్ బ్రేకర్స్, పొల్యూషన్,అస్థిపంజరం,3డి ఇమేజ్,జియో సైన్స్,యాంప్లి ప్లేయర్ బోర్డ్,ల్యాండ్ పొల్యూషన్, ఎయిర్ పొల్యూషన్,వాటర్ పొల్యూషన్,నీటి చక్రం,వేస్ట్ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్,ఎకో,ఫ్రెండ్లీ ఎనర్జి సోర్సెస్,రక్త పరీక్షలు,వాటర్ సైక్లింగ్,రవాణా వ్యవస్థలో రకాలు,కేబుల్ కార్, ఇండియన్ కరెన్సీ,డ్రిప్ ఇరిగేషన్ వంటి పలు రకాల ప్రాజెక్టులపై చక్కటి ప్రదర్శన చేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు,ఉపాధ్యాయులు నాగేశ్వరావు, రామకృష్ణ,యాకూబ్, నాగభూషణం, ప్రియాంక, శ్రీలక్ష్మి, కృష్ణకుమారి ,అప్పారావు, నాగరాజు,శ్వేత,చైతన్య వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీను పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ గా ఏరియా ఆసుపత్రిని అప్ గ్రేడ్ చేయాలి

### -మాజీ పార్లమెంట్ సభ్యులు మీడియం బాబురావు - ఏరియా ఆసుపత్రిని సందర్శించిన సిపిఐఎం

భద్రాచలం టౌన్, మర్చి 10, ప్రజాజ్యోతి :
నాలుగు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతమైన భద్రాచలం లో ఉన్న ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేయాలని మాజీ పార్లమెంట్ సభ్యులు మీడియం బాబురావు కోరారు. సోమవారం మీడియం బాబురావు నేతృత్వంలో సిపిఐఎం బృందం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని సందర్శించి రోగులకు అందుతున్న వైద్య సదుపాయం పై ఆరా తీశారు.
అనంతరం ఆసుపత్రి సమస్యలపై ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ ముదిగొండ రామకృష్ణాతో మాట్లాడి ఆస్పత్రిలో కావలసిన ఎక్విప్మెంట్స్ , సిబ్బంది కొరత తదితరు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ భద్రాచలం ఆసుపత్రి నాలుగు రాష్ట్రాల అంతరాష్ట్ర ఆసుపత్రిగా ఉన్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా, ఛత్తీస్గఢ్ ,తెలంగాణ, రాష్ట్రాల నలుమూలల నుండి ముఖ్యంగా గిరిజన ప్రాంతమైనందున ఎక్కువ మంది గిరిజనులు పేదలు బలహీన వర్గాలకు సంబంధించిన వారు ఈ ఆసుపత్రికి వచ్చి వైద్య సేవలు పొందుతున్నారని అన్నారు. గతంలో ఈ హాస్పటల్ కేవలం 30 పడకలతో నిర్మించి ఉండగా ఆనాడు ఎమ్మెల్యేగా పనిచేసినటువంటి కుంజా బుజ్జి దానిని వంద పడకల ఆసుపత్రిగా రూపొందించారని ఆ తరువాత తాను ఎంపీగా పనిచేసిన కాలంలో తన నిధులతో ఐసీయూ బ్లాక్ నీ ఏర్పాటు చేయటం జరిగినదని 2014 తర్వాత ఎమ్మెల్యేగా గెలుపొందినటువంటి సున్నం రాజయ్య పట్టుబట్టి 200 పడకల ఆసుపత్రిగా అప్గ్రేడ్



చేయించడం జరిగినదని గుర్తు చేశారు. భద్రాచలం ఏరియా హాస్పిటల్ అంటే రాష్ట్రంలోనే పేరు ప్రతిష్టలు గలదని అనేక అవార్డులు రివార్డులు తెచ్చుకుని మంచి పేరు ప్రతిష్టలు పొందిన ఈ హాస్పటల్లో నేడు ఉన్న పరిస్థితులు చూస్తే దయనీయంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఆసుపత్రిలో ఉండవలసిన డాక్టర్లు 37 మందికి గాను కేవలం ఆరుగురు మాత్రమే ఉన్నారని సివిల్ సర్జన్లు అలాగే సర్జన్స్ 9 మంది గాను ముగ్గురే ఉన్నారని అలాగే ఇతర సిబ్బంది కూడా పూర్తిస్థాయిలో లేదని స్టాప్ నర్సులతోపాటు భాగాల్లో పనిచేసే స్టాప్ లేకపోవటం వల్ల అనేకమైనటువంటి పరికరాలు నిరుపయోగంగా పడి ఉన్నాయని అన్నారు. ఈ హాస్పిటల్ కి ప్రతిరోజు 500 మంది తగ్గకుండా ఓపి రోగులు వస్తుంటారని అలాగే నెలకు 1500 నుంచి 1600 మంది ఇన్ పేషెంట్లుగా ఉంటున్నారని పదిమంది ఐసీయూలో ఉండే అవకాశం ,ఎన్ఆర్సి సెంటర్, ఇతర ఎక్రే ల్యాబ్లు, అనేకమైనటువంటి సదుపాయాలు ఉన్నప్పటికీ తగిన శానిటరీ సిబ్బంది గాని పేషెంట్ కేర్ సిబ్బంది గానీ ఇతర విభాగాల్లో పనిచేసే స్పెషలిస్టు డాక్టర్ గాని లేకపోవడం వలన కేవలం ఓపి కి మాత్రమే పరిమితం అవుతున్నదని తెలిపారు. సరైన వైద్య సౌకర్యాలు లేకపోవడం వల్ల అనేకమంది ఇతర ప్రాంతాల ఆసుపత్రికి , ప్రైవేట్ హాస్పిటల్ కి వెళ్ళటం జరుగుతున్నదని కావున ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే తెల్ల%శీ% వెంకటరావు, ఎంపీ బలరాం నాయక్ ఈ ఆసుపత్రి పై దృష్టి పెట్టి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేయాలని కోరారు. హాస్పిటల్ లో ఉన్న సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి, తెలంగాణ వైద్య విధాన పరిషత్ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ దృష్టికి లేఖలు రాసి అనంతరం వారిని స్వయంగా కలిసి ఈ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని మీడియం బాబురావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు బందారు శరత్ బాబు, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు, వైవి రామారావు, పి సంతోష్ ,పట్టణ కమిటీ సభ్యులు, ధనకొండ రాఘవయ్య, భూ పేందర్, రవి తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లా నూతన ఎస్పీ గా భాద్యతలు స్వీకరించిన పరితోష్ పంకజ్

సంగారెడ్డి , మార్చ్ 10 , ప్రజా జ్యోతి

సంగారెడ్డి జిల్లా నూతన ఎస్పీ గా పరితోష్ పంకజ్ సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు . ఈ సందర్భంగా నూతన ఎస్పీ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈయన 2020 బ్యాచ్ కు చెందిన ఐపియస్. స్వస్థలం ఆరా పట్టణం, బోజ్పూర్ జిల్లా, బీహార్ రాష్ట్రం. గతంలో భద్రాచలం అదనపు.ఎస్పీ గా, భద్రాద్రి కొత్తగూడెం ఓ.యస్.డి గా భాద్యతలు నిర్వర్తించారు. నూతన ఎస్పీగా బాధ్యలను స్వీకరించిన అనంతరం జిల్లా పోలీసు అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో








జిల్లా ఎస్పీ గారు అధికారులు, సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ.. డ్యూటి పరంగా లేదా పర్సనల్ గా ఎలాంటి సమస్యలున్నా నేరుగా నా దృష్టికి తీసుకురాలని, సిబ్బంది సంక్షేమానికి కట్టుబడి ఉంటానని అన్నారు. తమకు కేటాయించిన విధులను సక్రమంగా, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సూచించారు. స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదిదారులతో మర్యాదగా మాట్లాడాలని, వారి సమస్యను ఓపిగ్గా విని సత్వర న్యాయం జరిగేలా చూడాలని అన్నారు. సివిల్ తగాదాలలో తల దూర్చకూడదని, చట్టానికి అనుగూణంగా నడుచుకోవాలని అధికారులకు సూచించారు.

అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. శాంతి భద్రతల రక్షణలో 24ൻ7 జిల్లా ప్రజలకు అందుబాటులో ఉండటం జరుగుతుందని, ముఖ్యంగా మహిళలు, చిన్నారుల భద్రత విషయమై కఠినంగా వ్యవహరించడం జరుగుతుందన్నారు. జిల్లాలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే అల్లరి మూకలపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో క్రిమినల్, యం.ఓ నేరస్తుల కదలికల పై ప్రత్యేక నిఘా ఉంచి, కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎ. సంజీవ రావ్, ఎ.ఓ ఇ. కళ్యాణి, డియస్పీ లు రవీందర్ రెడ్డి, సత్యయ్య గౌడ్, రామ్ మోహన్ రెడ్డి, వెంకట రెడ్డి, సురేందర్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, ఎఆర్ డియస్పీ నరేందర్, జిల్లా ఇన్స్పెక్టర్స్, సబ్-ఇన్స్పెక్టర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు విద్యను అందించిన మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే

### – రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ సభ్యుడు శుభప్రద పటేల్

వికారాబాద్ ప్రతినిధి మార్చ్ 10(ప్రజాజ్యోతి): వివక్షకు గురవుతున్న సమాజంలో దేశంలోనే మొట్టమొదటి మహిళా పాఠశాలను నెలకొల్పి మహిళలకు విద్యను అందజేసిన మొదటి మహిళా ఉపాధ్యాయురాలు స్వర్గీయ సావిత్రిబాయి పూలే అని



రాష్ట్ర బిసి కమీషన్ మాజీ సభ్యు లు ఎన్.శుభప్రద్ పటేల్ అన్నారు. సోమవారం నాడు వికారాబాద్ డిస్ట్రిక్ట్ డెవలప్ మెంట్ ఫోరం ( వి డి డి ఎఫ్) ఆధ్వర్యంలో వికాస్ జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సావిత్రి బాయి పూలే వర్ధంతి కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పూలే దంపతులు సమాజంలో అంటరానితనం, అస్పృశ్యత, సతీసహగమనం లాంటి సామాజిక రుగ్మతలను రూపు మాపడానికి కృషి చేశారని పేర్కొన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఫోరం జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాస్ మాట్లాడుతూ నేడు మహిళలకు ఆకాశంలో సగం, అవకాశాలలో సగం అని అడిగే చైతన్యం వచ్చిందంటే ఆనాడు సావిత్రి బాయి పూలే చేసిన వీరోచిత పోరాటం, కృషి ఫలితమే అన్నారు. పూలే దంపతులు బడుగు బలహీన వర్గాలకు చేసిన సేవలు మరవ లేనివని పేర్కొన్నారు. వారిని సమాజం మొత్తం ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలో పూలే దంపతుల విగ్రహాలను పెట్టాలని, వారి జన్మ దినం, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఫోరం ప్రతినిధులు కే.మారుతి, ఎన్.దేవదాస్, మానిఖ్ రెడ్డి, ఎమ్.దేవదాస్, తిరుపతి రెడ్డి, దత్తు, సుజిత్ మఠంల, సురేష్ ,సిద్ధికి,అఖిల్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ముందుగా సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఫోరం ప్రతినిధులు నివాళులు అర్పించారు.

## డీలిమిటేషన్‌పై డీఎంకే నిరసన

మొదటిపేజీ తరువాయి..

డీలిమిటేషన్ ప్రక్రియకు బదులుగా ప్రత్యామ్నాయాన్ని చేపట్టాలని కేంద్రాన్ని అభ్యర్థించారు. డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలపై తీవ్ర ప్రభావం పడుతుందని మండిపడ్డారు.రాజ్యాంగం ప్రకారం.. జనాభా ఆధారంగా డీలిమిటేషన్ కసరత్తు 2026లో జరగనుందని అన్నారు. 42వ సవరణ మరియు 84వ సవరణల ప్రకారం.. జనాభా నియంత్రణ పురోగతిని పరిగణించాల్సి వున్నందున 25 సంవత్సరాల తర్వాత చేపట్టాలని నిర్ణయించారని అన్నారు. ఆ ప్రాతిపదికన డీలిమిటేషన్ జరిగితే.. తమిళనాడు సహా అన్ని దక్షిణాది రాష్ట్రాలు ప్రతికూలంగా ప్రభావితమవుతాయని పునరుద్ఘాటించారు. దీంతో కేంద్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గాన్ని రూపొందించాలని అభ్యర్థిస్తున్నామని అన్నారు. జనాభా ఆధారంగా డీలిమిటేషన్ చేపడితే తమిళనాడు సహా పలు రాష్ట్రాలు చాలా సీట్లను కోల్పోవలసి వుంటుందని అన్నారు.

# ప్రజా సమస్యలపై మార్చి 20 వరకు సర్వేలు

- 20 నుండి 30 వరకు మండల, మున్సిపల్ కేంద్రాల్లో ఆందోళనలు
- ఆరు గ్యారంటీల అమలుకు బడ్జెట్‌లో నిధులు కేటాయించాలి
- భూ సమస్యలు పరిష్కరించాలి
- వారబందీ రద్దు చేసి నిరంతరం నీటి సరఫరా చేయాలి
- వెంటనే స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలి
- మీడియా సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ప్రజా సమస్యలపై ఈ నెల 10 నుండి 20 వరకు ఇంటింటి సర్వేనిర్వహించనున్నామని, మార్చి 20 నుండి 30 వరకు ఆయా మండల, ము న్సిపల్ కేంద్రాల్లో ఆందోళనలు చేస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఖమ్మంలోని సిపిఎం కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర కావస్తున్నా ఇంతవరకూ ఇచ్చిన హామీలను అమలు చేయ్యలేదన్నారు. గ్యాస్ సబ్సిడీ, 200 యూనిట్ల ఉచిత కరెంట్ పథకాలు రేషన్ కార్డు లేకపోవడంతో చాలా కుటుంబాలకు అమలు కావడం లేదన్నారు. రుణమాఫీ నాలుగు దఫాలుగా చేసినా ఇంకా పూర్తి కాలేదన్నారు. రైతుభరోసాది అదేపరిస్థితి అన్నారు. భూమిలేని నిరుపేద వ్యవసాయ కార్మికులకు ఏడాదికి 12




వేలరూపాయలు ఇచ్చే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేయడానికి ఉపాధి హామీ పనులకు లింక్ పెట్టడం వల్ల చాలా మంది నష్టపోనున్నారన్నారు.18 ఏళ్లు నిండిన మహిళలకు 2500 రూపాయల పథకం ఇంకా ప్రారంభంకాలేదన్నారు. కౌలు రైతులకూ భరోసా ఇస్తామని చెప్పారే తప్ప అమలుకుపూనుకోలేదన్నారు. సన్న రకాల బోనస్ ఇంకా పెండింగ్‌లో చాలా ఉ ఒదన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు చేస్తున్నామని చెబుతున్నారే తప్ప ఎక్కడా ఇళ్ల నిర్మాణాలు ప్రారంభం కాలేదన్నారు. ఆరుగ్యారంటీల అమలు కోసం రానున్న బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. హామీల అమలు కోసం, ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి ఇంటింటికి వెళ్లి సిపిఎం కార్యకర్తలు సర్వే చేయనున్నారని తెలిపారు. సోమవారం నుండి 20వ తేదీ వరకు సర్వే జరుగుతుందని, అనంతరం 20 నుండి 30 వరకు మండల, మున్సిపల్ కేంద్రాల్లో ఆందోళనలు జరుగతాయన్నారు. భూభారతి బిల్లును అమలు చేసి భూ సమస్యలు పరిష్కరించాలన్నారు. రఘునాధపాలెం మండలం శివాయిగూడెం కాలనీలోని పేదలకు కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. 2012లో 3 వేల మందికి అక్కడ పట్టాలు ఇచ్చారని, గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో వాటి పట్టాలను రద్దు చేయాలని చూడగా ఆందోళనలు చేశామన్నారు. ఇల్లు కట్టని వారి పట్టాలు రద్దు చేస్తామని అధికారులు చెబుతున్నారని, ఇంకా 900 మంది ఇల్లు కట్టుకోలేదని అన్నారు. వీరికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.- వారబంధిని రద్దు చేయాలి.నీటి సరఫరా లేక సాగర్ ఆయకట్టు ఎండిపోతోందని, వెంటనే వారబందీ పద్ధతిని రద్దు చేయాలని నున్నా నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. గోదావరి జలాలు ఎన్ఎస్‌పికి రావడంతో వైరా నుండి సత్తుపల్లి ప్రాంతానికి ఇబ్బంది లేదని, బిబిసి కెనాల్ కింద పంటలు ఎండిపోతున్నాయని అన్నారు. వెంటనే వారబందీ పద్ధతిని రద్దు చేసి నిరంతరం నీటి సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. పల్లెల్లో పాలన అస్తవ్యస్థంగా ఉందని, వెంటనే స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సిపిఎ%శీ% రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై. విక్రమ్ మాదినేని రమేష్, యర్రా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# విధులను నిజాయితీగా నిర్వర్తిస్తూ పారదర్శకంగా సేవలు అందించాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్.. రెవెన్యూ శాఖపై అత్యధిక దృష్టి ఉంటుంది**

**భూ చట్టాలపై పూర్తిగా అవగాహన ఉండాలి.. ప్రజలకు సేవా దృక్పథంతో మన విధులు నిర్వహించాలి**

**టిటిడిసిలో రెవిన్యూ శాఖ జూనియర్ అసిస్టెంట్ లకు నిర్వహించిన రెండు రోజుల శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి

విధులను నిజాయితీగా నిర్వర్తిస్తూ పారదర్శకంగా సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్, స్థానిక టి.టి.డి.సి. లో రెవెన్యూ శాఖ జూనియర్ అసిస్టెంట్లకు సర్వీస్ అంశాలపై నిర్వహించిన రెండు రోజుల శిక్షణా కార్యక్రమంలో





పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మనం ప్రతిరోజు చేయాల్సిన విధులు, బాధ్యతలను పక్కాగా నిర్వహించేందుకు శిక్షణా కార్యక్రమాలు ఉపయోగపడతాయని, రెవెన్యూ శాఖలో నిష్ణాతులైన ట్రైయినర్లు అందించే రెండు రోజుల పాటు శిక్షణను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని తెలిపారు. ప్రజలకు సేవలు అందించే సమయంలో మనం చేయాల్సిన ప్రతి పనికి ఖచ్చితమైన రూల్ పొజిషన్ ఫాలో కావాలని అన్నారు. ప్రభుత్వం అమలు చేసే కార్యక్రమాలు, వివిధ పనుల కోసం జారీ చేసే మార్గదర్శకాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. మన విధి నిర్వహణతో ప్రజలకు ఏ విధంగా సహాయం అందిస్తామనే ధోరణిలో మన ఆలోచనలు ఉ ఒడాలని, ప్రజలతో మమేకం అవుతూ పనిచేసే రెవెన్యూ శాఖ చాలా కీలకమైందని, 250 సంవత్సరాల చరిత్ర మన శాఖకు ఉందని, అందరికంటే అధికంగా ఫోకస్ మనపై ఉంటుందని అన్నారు. రెవెన్యూ చట్టాలు, రెవెన్యూ వ్యవస్థ పట్ల పూర్తిగా అవగాహన ఉండాలని అన్నారు. క్షేత్రస్థాయి పరిధిలో ఎప్పటికప్పుడు గమనిస్తూ నూతన పద్ధతులను త్వరగా అర్థం చేసుకోవాలని, సమస్యాత్మక పరిస్థితులలో వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. భూ చట్టాలపై పూర్తి అవగాహన ఉండాలని, మనకు వచ్చే ప్రతి దరఖాస్తును చట్టం ప్రకారం పరిశీలించి పరిష్కరించాలని, భూ లావాదేవీల పరిష్కారంలో ఎటువంటి అవకతవకలకు పాల్పడవద్దని, నియమ నిబంధనలకు అనుగుణంగా విధులను నిజయితీగా చేయాలని అన్నారు. మనం చేసే మంచి పని ప్రజలందరికీ ఉపయోగపడాలని, మన పేరు గుర్తు లేకపోయినా, మన పని శాశ్వతంగా గుర్తుంటుందని అన్నారు. నిజాయితిగా పని చేయాలని, ఒకసారి దారి తప్పితే అస్థిత్వం కొల్పోతామని, కాగితాల మీద మాత్రమే ఆధారపడకుండా క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ వాస్తవాలను తెలుసుకుంటూ విధులు నిర్వహించాలని అన్నారు. ప్రజల కోసం మాత్రమే మనం ఉన్నామని గుర్తుంచు కోవాలని అన్నారు. విధి నిర్వహణలో ఎప్పుడు ఒత్తిడికి గురి కావద్దని, ప్రణాళిక ప్రకారం పని చేయాలని కలెక్టర్ తెలిపారు. హెల్త్, ఫ్యామిలీ, వర్క్, వర్షిప్ లను సమాంతరంగా బ్యాలెన్స్ చేయాలని అన్నారు. అనంతరం పని ప్రదేశాల్లో ఉద్యోగులకు ఉన్న సౌకర్యాలు, సమస్యల గురించి కలెక్టర్ తెలుసుకున్నారు. జూనియర్ అసిస్టెంట్ మెరుగ్గా పని చేసేందుకు వీలుగా కార్యాలయాల్లో సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షకులు, విశ్రాంత ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ సురేశ్ పొద్దర్, కలెక్టరేట్ పర్యవేశకులు టి. కరుణాకర్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రూ.1.95లక్షల కోట్ల పన్ను ఎగవేత

మొదటిపేజీ తరువాయి..

మొత్తం విలువ రూ.1,94,938 కోట్లుగా ఉందని మంత్రి తెలిపారు. అదే సమయంలో, పన్ను ఎగవేత కేసులలో రూ.21,520 కోట్ల వాలంటరీ డిపాజిట్ అయ్యిందని తెలిపారు. 2024 - 25 ఆర్థిక సంవత్సరంలో మొత్తం ఐటీసీ మోసాల కేసులు 13,018 కాగా.. వీటి మొత్తం విలువ రూ.46,472 కోట్లుగా ఉ ఒదని తెలుస్తోంది. వీటిలో రూ.2,211 కోట్ల వాలంటరీ డిపాజిట్ జరిగిందని తెలిపారు మంత్రి పంకజ్ చౌదరి. జీఎస్టీ ఇన్వెస్టిగేషన్ వింగ్ డేటా ప్రకారం, 2023-24 ఆర్థిక సంవత్సరంలో, 20,582 ఎగవేత కేసులు నమోదు కాగా.. వీటి మొత్తం విలువ రూ.2.30 లక్షల కోట్లు అని తెలుస్తోంది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో జీఎస్టీ ఎగవేత విలువ రూ. 1.32 లక్షల కోట్లు కాగా.. 2021-22లో రూ. 73,238 కోట్లు, 2020-21లో రూ. 49,384 కోట్లు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో జీఎస్టీ పన్ను ఎగవేతలు నివారించడానికి కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి పంకజ్ చౌదరి అన్నారు.

## ఓటర్ల జాబితాల్లో అవతకవకలపై చర్చకు పట్టు

మొదటిపేజీ తరువాయి..

కొత్త చీఫ్ ఎలెక్షన్ కమిషనర్‌ను కలుసుకుని ఓటరు జాబితాల్లోని తప్పులను చూపించినట్టు చెప్పారు. ఓటర్ల జాబితాలు ఎప్పటికప్పుడు క్షుణ్ణంగా పరిశీలించవలసి ఉందన్నారు. ముఖ్యంగా పశ్చిమబెంగాల్, అస్సోం అసెంబ్లీల ఎన్నికలు వచ్చే సంవత్సరం జరగనున్నం దున ఆయా రాష్ట్రాల ఓటర్ల జాబితాలను సమగ్రంగా పరిశీలించాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మహారాష్ట్ర, హర్యానా రాష్ట్రాల్లో ఓటర్ల జాబితాల్లో ఎన్నో అవకతవలు వెల్లువలా చోటు చేసుకున్నాయని, ఇప్పుడు అవే తప్పులు పశ్చిమబెంగాల్, అస్సాం రాష్ట్రాల్లో జరగడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఈ విధంగా పొరపాట్లు ఎందుకు జరుగుతున్నాయో ఎలెక్షన్ కమిషన్ సమాధానం చెప్పాల్సి ఉందన్నారు. తృణమూల్ కాంగ్రెస్ మరో ఎంపీ కల్యాణ్ బెనర్జీ ఎన్నికల కమిషన్‌కు వ్యతిరేకంగా చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా నిజాయితీగా, పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించడంలో ఎన్నికల కమిషన్ విఫలమైందని ఆరోపించారు. డూప్లికేట్ ఓటరు కార్డుల విషయమై అనేకసార్లు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వెలుగు లోకి తెచ్చారని, దీనికి ఎన్నికల కమిషన్ ఎన్నికలు నిజాయితీగా, పారదర్శకంగా నిర్వహిస్తున్నామని ఎప్పుడూ ఒకేలా సమాధానం చెబుతోందని ఆక్షేపించారు. కమిషన్ ఇచ్చిన సమాధానం ఎన్నికల నిర్వహణ నిబంధనలను ఉల్లంఘిస్తోందని ధ్వజమెత్తారు. తప్పుల



ఓటరు జాబితాలన్నవి తీవ్ర ఆందోళనకరమైన సమస్య అని, ఎన్నికల నిర్వహణ నిబంధనల్లో రూల్ 20 ని ఉల్లంఘించడమే అవుతుందని పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ సరిగ్గా వ్యవహరించడం లేదని, అందువల్ల కమిషన్‌పై సరైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రాజ్యసభలో సోమవారం జీరో అవర్‌లో ఓటర్ల జాబితాల్లోని తప్పులపై విపక్ష నాయకుడు , కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చర్చను లేవదీయడానికి ప్రయత్నించగా దానికి అనుమతి లభించలేదు. రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ ఈ సందర్భంగా చర్చకు అనుమతించక పోవడంపై వివరిస్తూ రూల్ 267 కింద డజను నోటీసులు వచ్చాయని, ఈరోజు జరగాల్సిన చర్చను పక్కన పెట్టి అత్యవసర అంశాలపై చర్చించాలని డిమాండ్ చేశాయని, కానీ అవన్నీ తిరస్కరించడమైందని పేర్కొన్నారు. దాంతో విపక్షాలు వాకౌట్ చేశాయి. ' ఓటర్ల జాబితాల నుంచి అకస్మాత్తుగా, అనవసరంగా ఓటర్లను తొలగించడం, డూప్లికేట్ ఓటరు కార్డులు, తదితర కీలకమైన అవకతవకలు మన ఎన్నికల వ్యవస్థ సమగ్రతను దెబ్బ తీస్తుంది. దీనిపై తక్షణం అప్రమత్తం కావడంతోపాటు పార్లమెంట్‌లో సమగ్రంగా చర్చ జరగాల్సిన అవసరం ఉందని ఖర్గే తన ఎక్స్ పోస్టులో డిమాండ్ చేశారు. స్వేచ్ఛగా, పారదర్శకంగా జరగాల్సిన ఎన్నికలకు ఈ భారీ ఎత్తున అక్రమాలు ప్రమాదకరంగా ఉంటున్నాయని హెచ్చరించారు. అందువల్ల పార్లమెంట్‌లో సమూలంగా చర్చ జరిగేలా చొరవ తీసుకోవడం మోడీ ప్రభుత్వానికి తప్పనిసరి అని సూచించారు. ప్రజాస్వామ్యం పైన, రాజ్యాంగం పైన ప్రజలకు ఉన్న విశ్వాసాన్ని పరిరక్షించడం పార్లమెంట్ కర్తవ్యంగా ఆయన పేర్కొన్నారు. అన్ని రాష్ట్రాల్లో భారీ సంఖ్యలో డూప్లికేట్ ఓటరు కార్డులు ఉ ఒటున్నాయని, ఇది ఓటరు గుర్తింపును, ఎన్నికల ప్రక్రియను తీవ్రంగా అణగదొక్కడమేనని విమర్శించారు. మహారాష్ట్రలో అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల మధ్య కేవలం ఆరు నెలల్లోనే అకస్మాత్తుగా కొన్ని లక్షల ఓటర్లు జబాతాల్లో చేరడాన్ని ప్రస్తావించారు. ఈ అవకతవకలను తమ పార్టీ లేవదీసిందని పేర్కొన్నారు. ఓటింగ్‌కు వినియోగించేలా ఓటరు ఫోటోలతో కూడిన జాబితాలను ఎక్సెల్ ఫార్మేట్‌లో ఉంచాలన్న తమ డిమాండ్‌కు ఎన్నికల కమిషన్ ఇంకా స్పందించలేదన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో మహిళలకు అధిక ప్రాధాన్యత

### -ఎక్కడైతే మహిళలు గౌరవించబడుతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారు

### -తాండూర్ ఎమ్మెల్యే బీఎంర్

తాండూర్ మార్చ్ 10 ప్రజా జ్యోతి :

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని తాండూరు పట్టణంలోని ఎస్విఆర్ గార్డెన్స్ లో ఘనంగా మహిళ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాండూర్







ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలలో విధులు నిర్వహిస్తున్న మహిళా ఉ ద్యోగులను ఘనంగా సన్మానించి అభినందించారు. అనంతరం నియోజకవర్గ పరిధిలో గల మహిళ ప్రజాప్రతినిధులు, ఐసీడీఎస్, ఐకేపీ, పోలిస్, ఫారెస్ట్, ఆర్టీసీ,విద్య, వైద్యం, రెవెన్యూ, పంచాయతీ రాజ్, మున్సిపల్ విభాగాలతో పాటు వివిధ రంగాలలో విధులు నిర్వహిస్తున్న మహిళ ఉద్యోగస్థులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు గతంలో వంటింటికే పరిమితం అనే నానుడి మాటలను చెరిపి వేస్తూ , నేడు అవకాశాలు రావాలి కానీ, భూమ్మీదే కాదుఆకాశ మార్గం,సముద్రంలో కూడా సత్తా చాటేందుకు నేటి మహిళలు సిద్ధమవుతున్నారని ధీమా వ్యక్తం చేశారు.ఎక్కడైతే మహిళలు గౌరవించబడుతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారని పేర్కొన్నారు. నింగి, నేల అనే తేడా లేకుండా అన్ని రంగాల్లో పురుషుల కంటే ఎక్కువ సంఖ్యలో మహిళాలే రాణిస్తున్నారని చెప్పారు. ఈ దేశం సాధించే ప్రగతికి భాగస్వామ్యం వహిస్తూనే అనేక విజయాలలో కూడ తమ వంతు పాత్ర పోషించడంలో మహిళలు ముందున్నారని చెప్పారు. మహిళలకు అవకాశం కల్పిస్తే అద్భుతాలు సృష్టితారనే నమ్మకంతోనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట వేయడం జరుగుతుందని చెప్పారు. ప్రభుత్వం ఏర్పాటు అయిన సంవత్సరంలోనే మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా పాఠశాలల నిర్వహణ బాధ్యతలు అప్పగించడం జరిగిందన్నారు.ఇందిరా మహిళా శక్తి" ద్వారా స్వయం సహాయక సంఘాలకు తొలి విడతగా 150 బస్సులకు ఓనర్లు చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి కే దక్కుతుందన్నారు. ఆర్టీసీ సంస్థకు మహిళా సంఘాలకు కేటాయించిన బస్సులను అద్దెకు ఇచ్చే వినూత్న కార్యక్రమాన్ని ప్రపంచ మహిళా దినోత్సవం రోజున సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు.అన్ని రంగాల్లో మహిళలు రాణించడం కోసం రాష్ట్ర ప్రతిష్టను దశదిశలా వ్యాప్తిచేయాలనే ఉద్దేశంతో ప్రజా ప్రభుత్వంలో మహిళలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా ఉద్యోగులు, పాఠశాలలో కళాశాలలకు చెందిన విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967